ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

సింధు జలాల ఒప్పందం సవరిద్దాం పాక్‌కు భారత్ నోటీసు 9లో
మహారాష్ట్ర గవర్నర్‌గా కెప్టెన్ అమరేంద్ర సింగ్!

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-1-2023 శనివారం సంపుటి : 28 సంచిక : 358, పేజీలు : 12 వెల : 6.50


## బహుభాషా నటి జమున కన్నుమూత



**హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త:** అలనాటి సినీనటి జమున (86) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శుక్రవారం హైదరాబాద్‌లోని తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు.తెలుగుతో సహా ఎన్నో దక్షిణాది భాషల్లో నటించిన ఆమె మరణంతో టాలీవుడ్‌లో విషాదఛాయలు అలముకున్నాయి. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ చిత్రాల్లో ఆమె నటించారు.1936 ఆగస్టు 30న హంపిలో జమున జన్మించారు. ఆమె తండ్రి పేరు నిప్పణి శ్రీనివాసరావు, తల్లి కౌస ల్యాదేవి, సినిమాల్లోకి రాకముందు ఆమె పేరు జానాభాయి. జ్యోతిషుల సూచనతో ఆమె తల్లిదండ్రులు జమునకు పేరు మార్చారు. గుంటూరులోని దుగ్గిరాల బాలికల పాఠశాలలో ఆమె చదువుకున్నారు. తల్లి దగ్గరే గాత్ర సంగీతం, హార్మోనియం నేర్చుకున్నారు. 1965లో జూలూరి రమణారావును జమున వివాహం చేసుకున్నారు. ఆయన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జువాలజీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. జమున రమణారావు దంపతులకు కుమారుడు వంశీకృష్ణ, కూతురు స్రవంతి ఉన్నారు. 2014 నవంబరు 10లో రమణారావు గుండెపోటుతో మరణించారు. కాగా, ఖిల్జీరాజుపతనం' నాటకంలోని ఓ పాత్రకు సీనియర్ నటుడు జగ్గయ్య ఆమెను ఎంపిక చేశారు.'మా భూమి' నాటకం చూసి డాక్టర్ గరికిపాటి రాజారావు ఆమెకు మొదటి సినీ అవకాశాన్నిచ్చారు. అలా జమున మొదటిసారి 1952లో విడుదలైన'పుట్టిల్లు' సినిమా కోసం పనిచేశారు.ఈ సినిమాతోనే ఆమె సినీ ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. గడుసైన పాత్రలు, ముఖ్యంగా సత్యభామ పాత్రకు కేరాఫ్ అడ్రస్‌గా ఆమె నిలిచారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎస్వీ రంగారావు, జగ్గయ్య, కృష్ణ సహా పలువురు దిగ్గజ నటులతో ఆమె నటించి సినీ ప్రియులను అలరించారు. అలా అంచలంచెలుగా ఎదిగి తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో కలిపి ఆమె 198 సినిమాల్లో నటించారు.2008లో ఎన్టీఆర్ నేషనల్ అవార్డును అందుకున్నారు. 1964, 1968లో ఉత్తమ సహాయ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డులు గెలుపొందారు. నటిగానే కాకుండా రాజకీయాల్లోనూ జమున రాణించారు.జమున 1980లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1989లో కాంగ్రెస్ పార్టీ తరపున రాజమహేంద్రవరం నుంచి లోక్‌సభకు ఆమె ఎన్నికయ్యారు.ఆ తర్వాత రాజకీయాల నుండి తప్పుకున్నా..1990లో భారతీయ జనతా పార్టీ తరపున ప్రచారం చేశారు.

**ముగిసిన అంత్యక్రియలు:** సినీనటి జమున అంత్యక్రియలు అభిమానుల అశ్రునయనాల మధ్య శుక్రవారం ముగిశాయి. ఫిల్మ్‌నగర్‌లోని మహాప్రస్థానంలో ఆమె అంత్యక్రియలు పూర్తయ్యాయి. ≫2

## మార్చి 1 నుంచి ఫ్యామిలీ డాక్టర్

### గోరుముద్దలో రాగి మాల్ట్ పంపిణీ
### ఉద్దానంలో రూ.700కోట్లు, పాలకొండలో రూ.265కోట్లు కిడ్నీ వ్యాధుల నివారణకు వ్యయం
### పేపరు రహిత వైద్యసేవలకు ఐదు అవార్డులు అందుకున్న అధికారులకు అభినందనలు: సిఎం జగన్



పేపరు రహిత వైద్యసేవలకు జాతీయ అవార్డు అందుకున్న వైద్యఆరోగ్యశాఖాధికారులను అభినందిస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి రజని

**విజయవాడ, జనవరి27ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం వైద్య రంగంలో చేపట్టిన మార్పులు,సదుపాయాలపట్ల జాతీయ స్దాయిలో ఆసక్తి వ్యక్తమవుతుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వం కచ్చిమైన ప్రణాళికతో అమలు చేస్తున్న వైద్య సేవల పట్ల ప్రజలు అభినందనలు తెలు పుతున్నారన్నారు.మనం అనుకున్నట్లుగానే కుటుంబ వైద్యవిధానం పద్ధతి పైలెట్ ప్రాజెక్ట్‌గా గుర్తింపు వచ్చిందన్నారు.ఇక మార్చి నుంచి ఈ పథకం వర్తిస్తుందన్నారు.ఈ పథకంతో పాటుగా మార్చి నుంచే విద్యార్థులు గోరుముద్దలో భాగంగా రాగి మాల్ట్‌ను వారానికి మూడు సార్లు అందజేస్తామన్నారు.ఇప్పటికే ఉన్న టీచింగ్ ఆస్పత్రులతో సహా కొత్తగా నిర్మిస్తున్న అన్ని బోధనాస్పత్రుల్లో క్యాన్సర్ నివారణ పరికరాలు, చికిత్సలతో పాటుగా క్యాథ్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తారు. మార్చి 1 నుంచే ప్రతి ఆస్పత్రిని ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు, గోరుముద్దలో రాగిమాల్ట్ ఇచ్చే అంశంపై ఎంఎల్, ఎంఎల్సీ, ఇతర ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలన్నారు.ఉద్దానంలో మూత్రపిండాల వ్యాధుల నియంత్రణకు చర్యలు పూర్తయ్యాయన్నారు. ఇందుకు రూ.700కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. పలాస నిర్మిస్తున్న కిడ్నీ రిసెర్చ్ సెంటర్, 200 పడకల ≫2

## మమ్మల్ని ఆపలేరు, అడ్డొస్తే తొక్కేస్తాం





శుక్రవారం కుప్పం బహిరంగసభలో ప్రసంగిస్తున్న నారా లోకేష్, సభకు హాజరైన నేతలు, కార్యకర్తలు

### వారాహి ఆగదు.. యువగళం ఆగదు
### యువత కోసం ప్రత్యేక మేనిఫెస్టో
### యేటా డిఎస్సీ నిర్వహిస్తాం
### అధికారంలోకి వస్తే రాయలసీమ రైతులకు ఉచిత డ్రిప్
### కుప్పం బహిరంగసభలో నారా లోకేష్

**కుప్పం, జనవరి 27 ప్రభాతవార్త:** ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలో వచ్చిన సిఎం జగన్‌రెడ్డి, జాదూరెడ్డి అని ఆయన రాష్ట్రాన్ని నాశనంచేశారని తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ≫2



మొబైల్ యాప్‌ను ప్రారంభిస్తున్న వైవి, ఇఒ

## భక్తుల చేతిలోనే వెంకన్న దర్శనం 2లో






నటుడు తారకరత్నను ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం. పక్కన తారకరత్న (ఫైల్)

# లోకేష్ పాదయాత్రలో తారకరత్నకు గుండెపోటు

## కుప్పం పిఇఎస్‌లో ఏంజియోగ్రామ్, చికిత్స నిమిత్తం బెంగళూరుకు తరలింపు

**కుప్పంరూరల్, జనవరి 27 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో సినీ నటుడు నందమూరి తారకరత్న గుండెపోటుకు గురయ్యారు. హుటాహుటిన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, దేశం శ్రేణులు కెసి ఆస్పత్రికి తరలించగా అక్కడ ప్రాథమిక వైద్యం అనంతరం కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో ఏంజియోగ్రామ్ చికిత్స అత్యవసరంగా చేపట్టి స్టంట్ ఏర్పాటుచేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. ఈసంఘటనకు సంబంధించి వివరాలిలా శుక్రవారం ఉదయం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నటుడు నందమూరి తారకరత్నలు స్థానిక శ్రీ వరదరాజస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ నుంచి స్థానికంగా ఉన్న మసీదుకు చేరుకుని ప్రార్ధనలు చేసి బయటకు వచ్చారు. ఈసమయంలో తోపులాట జరగడంతో పాటు ఒక్కసారిగా తారకరత్న తీవ్ర అస్వస్థతకు గురై కింద పడ్డారు. ఇది గమనించిన బాలకృష్ణ, స్థానిక నేతలు తారకరత్నను కెసి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే తారకరత్న స్పృహ కోల్పోయి ఉన్నారు. అక్కడ ఎంఎంఆర్ చికిత్స నిర్వహించిన అనంతరం హుటాహుటిన పిఇఎస్ వైద్య కళాశాలకు తరలించారు. అక్కడ ఏంజియోగ్రామ్ చికిత్స నిర్వహించారు. కాగా తారకరత్న గుండెపోటుకు గురైన విషయం తెలుసుకున్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఫోన్‌లో బాలకృష్ణతో మాట్లాడారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించాలని సూచించారు. కాగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తారకరత్న కోలుకుంటున్నారని గుండెలో ఎడమవైపు 90శాతం రక్తనాళాలు బ్లాక్ అయినట్లు వైద్యులు తెలిపారన్నారు. మరింత మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలి
## పరీక్షాపే చర్చా వేదికలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, జనవరి 27: సమాజం నుంచి వచ్చే ఒత్తిడిని దృష్టిలోపెట్టుకుని తల్లిదండ్రులు పిల్లలపై భారీ అంచనాలుపెట్టుకుంటే అది పెద్ద సమస్య అని మేం రాజకీయాల్లో ఉన్నామని, విజయం కోసం మాపై కూడా భారీ స్థాయిలో ఒత్తిడి ఉంటుందని అయితే లక్ష్యసాధనలో విద్యార్థులు ఒత్తిడిని దూరంచేసుకోవాలని ప్రధానిమోడీ పేర్కొన్నారు. శుక్రవారం పరీక్షాపే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో ముచ్చటించారు. ఇందుకు ఢిల్లీలోని తల్కటోరా ఇండోర్ స్టేడియం వేదికగా నిలిచింది. విద్యార్థులతో సమయపాలనపై ఎక్కువ మాట్లాడారు. రోజూ ఇంట్లో అమ్మ నుంచైనే సమయపాలన ఎలా నిర్వహించుకోవాలో మనకు తెలుస్తుందన్నారు. ఇక ఈ కార్యక్రమంపై ఇంతకుముందు ప్రధాని తన ట్విట్టర్లో స్పందించారు. ఈరోజు ఇలా చిన్నారులమధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఒక క్రికెటర్‌మైదానంలోకి వెళ్లాక గ్యాలరీలో ఉన్న ప్రేక్షకులపై కాకుండా బంతిపైనే దృష్టిపెడతాడు. మనం మన సామర్థ్యాన్ని అర్థంచేసుకోవాలని, ఎప్పుడూ లక్ష్యం సాధించే దిశగానే ఫోకస్ ఉండాలన్నారు. ఇక్కడ మీకు మన అమ్మలపైనే చెప్పాల్సి ఉందన్నారు. రోజూ అమ్మ తన ఇంట్లోచేసే పనిని భారంగా భావించదని మీ అమ్మను గమనిస్తే సమయాన్ని ఎలా సమర్థవంతంగా వాడుకోవాలో మీకు అర్థమవుతుందని ఇంటినుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. జీవితంలో షార్ట్‌కట్స్ వెతుక్కోకూడదని తమ సృజనను పరీక్షల్లో చీటింగ్‌కోసం వాడుతుంటారని, అదే సమయాన్ని మంచి మార్గంలోపెడితే వారు గొప్ప విజయాలేసాధిస్తారన్నారు.

# మార్చి1 నుంచి ఫ్యామిలీ డాక్టర్

ఆస్పత్రికి అన్ని సదుపాయాలు ఉండాలన్నారు. పాలకొండ కూడా మరో కిడ్నీ సమస్యల పరిష్కారానికి రూ.265 కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశాఖలోని ఆశా వర్కర్ల స్థాయి వరకు కూడా ట్యాబులు/సెల్ ఫోన్లు ఇవ్వాలన్నారు. ఇందులో ఆరోగ్యశాఖకు సంబంధించిన అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్యశ్రీ సహా వివిధ కార్యక్రమాలకు సంబంధించి యాప్‌లో ఉంచాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఆరోగ్యశ్రీ సేవల విషయంలో జరిగిన ఏమైనా తప్పులుంటే కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. డయాలసిస్ రోగులకు 108 అంబులెన్స్ అందుబాటులో ఉండాలన్నారు. శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో కీలక సమీక్షను నిర్వహించారు. ఈ సమావేశంలో పేపర్ రహిత వైద్యసేవలకుగాను జాతీయస్థాయిలో వచ్చిన అవార్డులను గెలుచుకున్న వైద్యఆరోగ్యశాఖ అధికారులను సీఎం జగన్ అభినందించారు. అక్టోబరు21 నుంచి రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పథకం అమలును సీఎం జగన్ సమీక్షించారు. ఇప్పటి వరకు ఈ పైలట్ ప్రాజెక్టుపరంగా సాధించిన ప్రగతి నివేదికను అడిగి తీసుకున్నారు. 26జిల్లాల్లో నెలరోజుల్లో వ్యవధిలో 7166 విలేజ్ క్లినిక్‌ల్లో రెండు సార్లు చొప్పున, 2866 విలేజ్ క్లినిక్‌లలో ఒక సారి చొప్పున ఫ్యామిలీ డాక్టర్ 104 వాహనంతో పాటు వెళ్లారని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. నాడు-నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. 24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడికక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. క్యాన్సర్ వ్యాధిని పూర్తి స్థాయిలో నియంత్రించే దిశలో రాష్ట్రంలో వైద్యసేవలను విస్తరిస్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. భారతీయ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న క్యాన్సర్ మరణాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. మన రాష్ట్రంలోను క్యాన్సర్ మరణాలు అధికంగా వున్నాయన్నారు. ఒక్క 2020లోనే 34వేలమంది క్యాన్సర్ మరణాలు సంభవించాయన్నారు. విలేజ్ క్లినిక్ నుంచి క్యాన్సర్‌ను గుర్తించే చర్యలు చేపడతామన్నారు. విశాఖ, తిరుపతి, గుంటూరులో క్యాన్సర్ నివారణపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పెట్టాలన్నారు. ఈ నెలాఖరు నాటికి 104 సంచార వైద్యవాహనాలు మరో260 అందుబాటులోకి వస్తాయన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో 7,86,226 మందికి సేవలను అందించినట్లు అధికారులు సీఎంకు వెల్లడించారు. హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న వారిని 1,78,387 మందిని గుర్తించామన్నారు. 1,25,948 మంది మధుమేహంతో బాధపడుతున్న వారిని గుర్తించినట్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌కు సంబంధించిన పర్యవేక్షణ కోసం సమర్థయంత్రాంగం ఉండాలన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఉండాలన్నారు. ఆరోగ్యరంగంలో ఏలాంటి ఫిర్యాదైనా 104 ద్వారా స్వీకరించాలన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌కు సంబంధించిన సమగ్ర సమాచారం ఎఎన్ఎం, ఆశావర్కర్ల దగ్గర అందుబాటులో ఉండాలన్నారు. ఆరోగ్యశ్రీలో వైద్య చికిత్సలు మే 2019 ఆరోగ్యశ్రీ కింద వైద్యచికిత్సల సంఖ్య 1059గా ఉంది. జనవరి 2020లో 2059కి పెంచుతూ సీఎం జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వైద్యం ఖర్చు రూ.1000కుమించిన ఆ బిల్లులను ఆరోగ్యశ్రీ పరిధిలో చెల్లింపుకు నిర్ణయించారు. ఆస్పత్రుల్లో నాడు-నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి కావాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పైలట్‌ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామన్నారు. విలేజ్ క్లినిక్‌లో మందులకు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలలకుగాను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు. ఆరు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణం జోరుగా జరుగుతున్నట్లు అధికారులు సమాచారాన్ని అనుసరించిన సీఎం జగన్మోహనరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో విలేజ్ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు. ఆస్పత్రుల్లో జరిగే ఈ ప్రసవాలన్నింటికీ తల్లికి రూ.5వేలు ఆరోగ్య ఆసరా కింద ఇస్తామన్నారు. సహజ ప్రసవమైనా, సిజేరియన్‌సైనా తల్లి సంరక్షణ కోసం ఈ మొత్తం ఇస్తామన్నారు. రక్తహీనత సమస్య ఉన్న యువతులు. బాలింతలకు బి-12 సబ్ లింగ్యువల్ ట్యాబ్‌లెట్లు ఇస్తామన్నారు. ఈ సమీక్షా సమావేశానికి వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి, ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు జె.నివాస్, ఏపీఎంఎస్ఐడీసీ అండ్ ఎండీ డి, మురళీధర్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో ఎంఎన్ హరీంద్ర ప్రసాద్, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాంబశివరెడ్డి, ఎపీఎంఎస్ఐడీ డాక్టర్ బి.చంద్రశేఖరరెడ్డి, ఆరి ్ధకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, వైద్యఆరోగ్యశాఖ సీఇవో రవిశంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



శుక్రవారం జమున భౌతిక కాయానికి అంతిమసంస్కారాలు నిర్వహిస్తున్న కుమార్తె స్రవంతి

# బహుభాషా నటి జమున కన్నుమూత

జమున కుమార్తె స్రవంతి ఆమెకు దహన సంస్కారాలు నిర్వహించారు. హిందూ సంప్రదాయాలను అనుకరిస్తూ ఆమె తల్లి చితికి నిప్పు అంటించారు. జమున కుమారుడు వంశీకృష్ణ విదేశాల్లో ఉండటంతో రావడానికి ఆలస్యం అవుతుందని తెలియడంతో కుమార్తె స్రసంతి దహన సంస్కారాలు నిర్వహించారు. 'మా' అసోసియేషన్ సభ్యులు మాదాల రవి, కరాటే కల్యాణి, జీవిత తదితరులు అంత్యక్రియలకు హాజరయ్యారు. మంత్రి రోజా కూడా చివరి క్షణంలో వచ్చి నివాళులు అలర్పించారు.

### జమున మృతిపై సినీ ప్రముఖుల సంతాపం...

జమున మరణవార్త తెలిసిన పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమెతో దిగిన ఫొటోలను పంచుకుంటూ ఆ నటిని గుర్తుచేసుకున్నారు. ప్రముఖ సినీనటుడు చిరంజీవి తన సంతాప సందేశంలో..ఎజమున స్వర్గస్తులయ్యారనే వార్త ఎంతో విచారకరం. ఆవిడ బహుభాషా నటి. మాతృభాష కన్నడం అయినా ఎన్నో విజయవంతమైన చిత్రాలతో తెలుగు వారి మనసుల్లో చెరగని ముద్ర వేశారు. మహానటి సావిత్రి గారితో ఆవిడ అనుబంధం ఎంతో గొప్పది. ఆవిడ కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం' అంటూ తెలియజేశారు.

### తెలుగు ప్రేక్షకులకు సత్యభామగా గుర్తిండిపోయారు: పవన్‌కల్యాణ్

'ప్రముఖ నటి, మాజీ ఎంపి జమున మృతి బాధాకరం. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అలనాటి తరానికి ప్రతినిధిగా ఉన్నారు. వెండి తెరపై విభిన్న పాత్రలు పోషించిన ఆమె తెలుగు ప్రేక్షకులకు సత్యభామగానే గుర్తిండిపోయారు. ఆ పౌరాణిక పాత్రకు జీవం పోశారు. రీవీ, గడుసుతనం కనిపించే పాత్రలోనే కాకుండా అమాయకత్వం ఉట్టిపడే పాత్రల్లోనూ నటించి ప్రేక్షకుల మెప్పు పొందారని పేర్కొన్నారు.

### నటనకే ఆభరణం జమున: బాలకృష్ణ

అల్లరి పిల్లగా, ఉక్రోషంతో ఊగిపోయే మరదలిగా, ఉత్తమ ఇల్లాలిగా, అన్నిటికీ మించి తెలుగు వారి సత్యభామగా మనల్ని జమున గారు ఎంతో మెప్పించారు. చిన్ననాటి నుంచే నాటకా ల్లో అనుభవం ఉండటంతో నటనకే ఆభరణంగా మారారు. 195కిపైగా సినిమాల్లో నటించి నవరసనటనా సామర్థ్యం చూపారు. కేవలం దక్షిణాది సినిమాలకే పరిమితం కాకుండా ఆరోజుల్లోనే పలు హిందీ సినిమాల్లోనూ నటించి ఔరా అనిపించి అందరి ప్రశంసలు పొందిన బహుముఖ ప్రజ్ఞాశాలి. జమున కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి'అని తెలియజేశారు.

### తెలుగువారు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు: మహేశ్‌బాబు

జమునగారి మరణవార్త విని చాలా బాధపడ్డాను. ఆమె చేసిన అన్ని ఐకానిక్ పాత్రలు, పరిశ్రమకు ఆమె చేసిన సేవలు తెలుగువారు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. ఆమె కుటుంబసభ్యులకు, ఆత్మీయులకు నా ప్రగాఢ అనుభూతి' అని తెలిపారు.

### ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి: విజయశాంతి

అలనాటి నటి, మాజీ ఎంపి జమున మరణించడంతో చాలా బాధగా ఉంది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను'.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:27/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 239463
2nd Prize Rs.7000/- 13621
3rd Prize Rs.3500/-
31191 32641 41236 41329 41371
42441 47244 77749 87636 90368
4th Prize Rs.200/-
0246 0929 1396 2533 5238 5607 5860
7874 8318 9853
5th Prize Rs.100/-
0055 0983 1262 2233 2861 5511 6043
7342 7461 8756
6th Prize Rs.50/-
0132 1619 3594 4881 6502 8090 9397
0145 1647 3665 4970 6522 8123 9445
0249 1873 3710 5096 6555 8132 9493
0342 1930 3774 5307 6578 8176 9558
0470 1998 3966 5401 6917 8203 9649
0593 2021 3971 5541 7037 8345 9670
0693 2401 4010 5606 7085 8349 9717
0703 2471 4113 5658 7563 8399 9728
0758 2574 4118 5892 7569 8401 9826
1116 2845 4330 5971 7732 8458 9979
1168 2846 4459 6026 7743 8568
1311 3008 4490 6207 7883 8572
1397 3161 4576 6274 7911 8939
1412 3258 4742 6276 8035 9099
1465 3397 4767 6374 8083 9183

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 947435
2nd Prize Rs.7000/- 42836
3rd Prize Rs.3500/-
14545 24563 32112 34128 45526
70087 72345 79864 80841 97892
4th Prize Rs.200/-
3293 3725 6894 7406 7542 7881 8354
8607 8675 8693
5th Prize Rs.100/-
0832 1233 2386 2855 4043 5147 5449
5926 6551 7757
6th Prize Rs.50/-
0299 1458 3199 4431 5476 7328 8657
0376 1806 3307 4482 5565 7427 8671
0442 1957 3315 4624 5691 7489 9019
0526 1975 3325 4866 5771 7680 9195
0558 1994 3404 4874 5794 7692 9647
0710 2042 3481 4975 5831 7714 9734
0734 2166 3492 5042 5904 7737 9779
0762 2190 3724 5054 6062 7985 9883
0970 2429 3794 5122 6479 8126 9901
0978 2521 3867 5123 6564 8191 9998
1025 2567 3934 5201 6660 8209
1110 2683 4032 5208 6771 8212
1217 3046 4121 5223 6786 8222
1352 3153 4228 5368 6794 8258
1390 3161 4367 5475 7228 8393

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:27/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 172398
2nd Prize Rs.7000/- 42592
3rd Prize Rs.3500/-
14884 19962 48632 54102 54235
64487 71070 73008 79558 91488
4th Prize Rs.200/-
0909 0945 3478 4614 5069 5776 8152
8166 9034 9845
5th Prize Rs.100/-
0049 0682 2827 3351 4309 5240 5922
6596 6772 9850
6th Prize Rs.50/-
0097 1836 3366 5448 6978 8275 9195
0181 1878 3564 5523 7090 8406 9204
0340 2012 3668 5574 7132 8444 9452
0342 2161 3710 5644 7201 8452 9561
0439 2257 3756 5654 7278 8518 9642
0631 2292 3828 5947 7393 8639 9735
0649 2355 3897 6015 7417 8708 9755
0914 2443 3969 6031 7461 8734 9846
0966 2600 4021 6102 7539 8819 9896
1095 2684 4164 6460 7584 8829 9970
1115 2704 4226 6507 7599 8999
1378 2869 4387 6514 7717 9009
1693 3083 4942 6679 7922 9058
1708 3144 5315 6859 8101 9072
1718 3215 5334 6931 8250 9117

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 827779
2nd Prize Rs.7000/- 74884
3rd Prize Rs.3500/-
12082 50980 60346 61759 69263
72243 75856 80601 86376 97842
4th Prize Rs.200/-
0133 2813 4307 5359 5369 5558 6666
7259 7299 8897
5th Prize Rs.100/-
0042 0061 1134 2565 2837 3556 3650
8550 8607 9647
6th Prize Rs.50/-
0007 2110 3371 4718 6538 7966 9480
0142 2225 3546 4722 6600 8166 9502
0190 2287 3552 5094 6712 8167 9542
0473 2454 3769 5330 6838 8177 9543
0620 2557 3887 5544 7076 8397 9560
0757 2700 4032 5665 7091 8440 9575
0919 2765 4080 5835 7120 8506 9757
0972 2906 4198 5912 7142 8511 9806
1253 2975 4296 5920 7173 8742 9834
1377 3045 4362 5922 7440 9119 9904
1505 3063 4368 5978 7499 9148
1618 3098 4580 6038 7515 9273
1926 3203 4680 6108 7821 9274
1972 3245 4695 6268 7826 9384
1982 3315 4701 6494 7840 9434

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:27/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 428352
2nd Prize Rs.7000/- 88318
3rd Prize Rs.3500/-
12315 18664 21093 22411 31259
45081 49089 54544 74633 96417
4th Prize Rs.200/-
0058 0711 1367 2795 2942 3474 4888
6823 7176 9235
5th Prize Rs.100/-
0524 0685 1203 2446 2448 4101 4772
6559 8375 9128
6th Prize Rs.50/-
0004 1497 2973 4024 5512 6548 9099
0166 1697 3166 4252 5585 6731 9190
0218 1823 3190 4495 5699 6873 9226
0245 1833 3231 4498 5750 6924 9242
0416 1889 3270 4578 5800 6981 9306
0501 1908 3437 4667 5904 7140 9369
0534 2184 3446 4756 5935 7414 9535
0655 2234 3468 4798 5942 7661 9622
0864 2433 3562 4992 6064 7715 9626
0922 2457 3570 5002 6081 7840 9923
0940 2565 3618 5142 6155 8273
0954 2639 3710 5287 6163 8326
1202 2774 3775 5320 6241 8439
1226 2832 3816 5383 6454 8712
1248 2932 3857 5396 6533 8946

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 373726
2nd Prize Rs.7000/- 99376
3rd Prize Rs.3500/-
06079 15134 21608 36608 38992
48295 57992 69459 74008 84809
4th Prize Rs.200/-
2314 2982 3428 4396 4644 5883 6847
7751 9098 9438
5th Prize Rs.100/-
0354 2374 3803 4966 5114 5856 6382
6522 8473 9208
6th Prize Rs.50/-
0026 1285 3318 4435 5779 7209 8969
0059 1436 3547 4449 5944 7233 8985
0072 2099 3693 4472 5954 7471 9071
0084 2103 3798 4701 6019 7558 9162
0383 2161 3811 4799 6098 7732 9555
0575 2183 3848 4968 6125 8068 9621
0645 2190 3925 5235 6311 8237 9672
0648 2194 3987 5282 6384 8238 9720
0865 2211 4095 5308 6648 8311 9928
0901 2506 4202 5433 6794 8312 9998
1069 2537 4204 5479 6905 8520
1212 2717 4276 5553 6908 8593
1219 2912 4313 5584 6954 8706
1230 3144 4363 5633 7084 8823
1266 3145 4416 5671 7166 8845

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:27/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 455620
2nd Prize Rs.7000/- 00998
3rd Prize Rs.3500/-
12247 23329 28305 43699 66512
70728 78009 81775 82225 82337
4th Prize Rs.200/-
0408 0462 1709 2402 5381 6864 8819
8892 9152 9959
5th Prize Rs.100/-
0078 1407 1469 1813 2374 3963 4918
7716 8123 8266
6th Prize Rs.50/-
0049 1858 2810 4135 5651 7398 8878
0099 1871 2819 4328 6003 7489 8923
0119 1966 2848 4645 6098 7560 9256
0192 1968 2950 4814 6174 7818 9565
0293 1973 3047 4957 6306 8101 9638
0792 2019 3453 4967 6703 8179 9643
0808 2103 3522 4975 6733 8237 9678
0822 2144 3539 5038 6761 8273 9766
0875 2181 3707 5048 6772 8326 9809
1028 2257 3726 5050 6823 8463 9988
1033 2264 3782 5154 6878 8474
1096 2454 3862 5459 7115 8600
1503 2465 4027 5512 7166 8745
1575 2516 4058 5552 7267 8763
1802 2520 4134 5570 7323 8869

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 788996
2nd Prize Rs.7000/- 12105
3rd Prize Rs.3500/-
03721 06090 07858 13869 30616
30651 48091 83666 90227 99166
4th Prize Rs.200/-
0714 1069 1133 1467 1713 3217 3408
4615 5177 9750
5th Prize Rs.100/-
0977 1001 2806 3541 3585 3917 4979
5802 8908 8974
6th Prize Rs.50/-
0088 1921 3073 4373 6288 7455 8867
0136 2046 3081 4466 6323 7554 9096
0375 2047 3085 4711 6592 7568 9145
0467 2058 3108 4720 6663 7595 9295
0481 2146 3111 5212 6705 7708 9486
0606 2222 3684 5231 6726 7937 9530
0625 2317 3703 5547 6798 7960 9572
0682 2385 3774 5744 6926 7985 9719
0925 2675 3838 5920 7028 8104 9878
0998 2695 3943 5921 7040 8122 9946
1007 2730 4030 5937 7042 8262
1450 2821 4129 5972 7063 8399
1552 2839 4131 6027 7126 8462
1598 2840 4232 6050 7281 8780
1732 2863 4300 6101 7393 8855

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:27/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 934208
2nd Prize Rs.7000/- 46929
3rd Prize Rs.3500/-
17859 37557 43017 49754 51138
53495 61197 81246 82243 98693
4th Prize Rs.200/-
1853 2343 3623 4740 5966 6272 7952
8002 9170 9859
5th Prize Rs.100/-
0115 0161 1792 3722 4107 7168 7366
8298 8929 9945
6th Prize Rs.50/-
0054 1387 2783 4043 5754 6923 9082
0346 1405 2785 4073 5798 7034 9096
0382 1415 2806 4330 5799 7149 9331
0435 1527 2838 4371 5901 7217 9456
0515 1587 2935 4473 5908 7414 9502
0576 1655 3001 4496 5923 7777 9616
0623 1662 3003 4892 5931 7864 9714
0789 1665 3073 4978 6055 8020 9738
0884 1699 3131 5011 6077 8319 9781
1046 1918 3279 5045 6102 8503 9789
1124 1962 3533 5125 6202 8594
1209 2081 3639 5222 6402 8664
1271 2157 3894 5366 6462 8773
1274 2161 3896 5491 6567 8831
1360 2454 4023 5620 6596 8953

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 638487
2nd Prize Rs.7000/- 74644
3rd Prize Rs.3500/-
06350 06866 24997 31180 36446
47026 54668 79024 84137 93789
4th Prize Rs.200/-
0387 2485 3868 4283 4336 5433 6231
6409 6648 7844
5th Prize Rs.100/-
2087 2791 3727 4586 4588 6298 6568
6990 9758 9800
6th Prize Rs.50/-
0171 1819 3696 5683 6857 7682 9178
0248 2064 3820 5728 6891 7700 9245
0450 2145 3853 5835 6998 7733 9349
0538 2201 4162 5883 7075 7935 9359
0588 2228 4334 5935 7147 8000 9468
0664 2691 4392 5959 7156 8011 9522
0782 2857 4484 6088 7253 8013 9778
0907 2860 4881 6124 7267 8225 9890
1304 2864 5083 6217 7293 8229 9891
1415 3181 5093 6237 7338 8294 9948
1437 3302 5095 6264 7372 8768
1562 3431 5473 6320 7511 8830
1641 3479 5482 6583 7537 8854
1646 3568 5552 6639 7606 8972
1711 3602 5575 6656 7641 9019

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:27/01/23

SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 347832
2nd Prize Rs.7000/- 58973
3rd Prize Rs.3500/-
14770 25211 36656 47409 58112
69328 69826 71510 82616 93735
4th Prize Rs.200/-
1035 1915 3158 4856 4894 7636 7878
8015 8978 9415
5th Prize Rs.100/-
0881 1056 4051 5331 5351 5917 7012
7735 8270 8639
6th Prize Rs.50/-
0055 2011 3777 5742 7075 7975 9147
0084 2257 3978 5871 7156 8000 9256
0154 2428 4417 5981 7205 8034 9426
0286 2462 4486 6011 7355 8164 9698
0377 2589 4530 6053 7508 8217 9716
0714 2654 4719 6174 7509 8246 9733
0780 2749 4720 6243 7571 8288 9803
0819 2765 4795 6252 7702 8340 9808
1182 2848 4873 6442 7773 8434 9922
1185 2854 5337 6515 7791 8605 9942
1330 3361 5352 6629 7820 8800
1365 3370 5443 6891 7853 8835
1621 3445 5528 6932 7894 8938
1829 3535 5570 6958 7899 9017
1952 3611 5708 6969 7969 9109

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 479468
2nd Prize Rs.7000/- 81879
3rd Prize Rs.3500/-
13528 24151 35539 46175 57247
68907 79943 81577 92228 92849
4th Prize Rs.200/-
1236 1320 2224 3182 3399 3431 5163
6135 6276 8409
5th Prize Rs.100/-
0113 5484 5508 6101 8385 8667 8698
8765 8844 9949
6th Prize Rs.50/-
0190 1615 2992 4746 6343 7372 9168
0259 1668 3036 4780 6365 7411 9339
0370 1680 3086 4845 6413 7457 9367
0614 2016 3237 5099 6510 7523 9437
0744 2194 3302 5354 6549 7558 9477
0847 2261 3624 5577 6649 7617 9516
0904 2391 4117 5677 6672 7631 9688
0934 2409 4161 5691 6696 7701 9768
0941 2575 4175 5719 6793 8128 9787
1075 2576 4252 5857 6835 8203 9849
1079 2577 4394 5942 6883 8210
1145 2641 4427 6198 6997 8428
1305 2722 4528 6201 7030 8492
1316 2853 4603 6208 7203 8808
1475 2944 4641 6329 7223 8854

# మమ్మల్ని ఆపలేరు, అడ్డొస్తే తొక్కేస్తాం

విమర్శించారు. శుక్రవారం కుప్పంలో యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టిన నారా లోకేష్ పాదయాత్ర తొలిరోజు కుప్పంలో జరిగిన బహిరంగసభలో ప్రజలు, కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం 67ఏళ్లు వెనక్కువెళ్లిందన్నారు. మూడున్నర ఏళ్లలో యువత, మహిళలు, రైతులు, ఉద్యోగులు ప్రభుత్వ బాధితులుగా మారారన్నారు. తన పాదయాత్ర యువత పోరాటానికి అవకాశం అన్నారు. అధికారంలో రాగానే 2.50లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీ, జాబ్ కేలండర్ ఏమయ్యాయని ప్రశ్నించారు. 6500పోలీసు ఉద్యోగాల భర్తీ అని ఒక్కటి కూడా భర్తీ చేయలేదని డిఎస్సీ నిర్వహించలేదన్నారు. వైకాపా పాలనలో 300మంది యువతీయువకులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. రాష్ట్రంలో జె ట్యాక్సులు ఫుల్ జాబులు సున్నాగా మారాయని విమర్శించారు.

**వారాహి ఆగదు.. యువగళం ఆగదు :** జిఓ నెం 1 ద్వారా ఎవరూ ప్రభుత్వంపై పోరాటం చేయరాదని, పవన్ కళ్యాణ్ కూడా రాకూడదట.. వారాహికి ఎపిలో పర్మిషన్ లేదంట.. జిఒ నెం 1 ఎక్కడ మడత పెట్టుకుంటారో పెట్టుకోండి..వారాహి, యువగళం ఆగదు, మమ్మల్ని ఆపలేరు, అడ్డొస్తే తొక్కుకుపోతామని నారా లోకేష్ పేర్కొన్నారు. మంచి కోసం పోరాడే దమ్ము తనలో ఉందన్నారు. ప్రజలు తనను దీవించాలని, రాష్ట్రంలో సైకోపాలన పోయి సైకిల్ పాలన రావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా కేంద్రం మెడలు వంచి తెస్తానన్న సిఎం జగన్‌రెడ్డి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో కేసుల కోసం తాకట్టుపెట్టారని ఆరోపించారు. తాను పాదయాత్ర ప్రకటించాక వైకాపా నేతల ఫ్యాంట్లు తడిచాయని 10మంది మంత్రులు ఏ అర్హతతో పాదయాత్ర చేస్తావని ప్రశ్నించారన్నారు. తాను రెండేళ్లు మంత్రిగా పనిచేశానని 25వేల కి.మీ.లు సిసి రోడ్లు, 25లక్షల వీధి దీపాలు, 25వేల కోట్లతో ఇంటింటికి కొళాయి కనెక్షన్లు అందించే చర్యలు చేపట్టానన్నారు. ఐటి మంత్రిగా 40వేలు, ఎలక్ట్రానిక్స్‌లో 40వేల ఉద్యోగాలు తెచ్చామన్నారు. మంత్రులు మూడున్నర ఏళ్లలో ఏ ం పీకారని ప్రశ్నించారు. కేసినోలు పెడితే రాష్ట్రానికి పరిశ్రమలు రావన్నారు. రాష్ట్రానికి వచ్చిన రిలయన్స్, టెంపుల్టన్, లూలూ గ్రూప్ చివరకు అమరరాజా సంస్థ కూడా బైబై ఆంధ్రప్రదేశ్ అంటూ వెళ్లిపోయాయన్నారు.

**అభివృద్ధి వికేంద్రీకరణ మాదే :** మూడు రాజధానులన్న ముఖ్యమంత్రి వాటిలో ఒక్క ఇటుకైనా వేశారా.. ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా అని నారా లోకేష్ ప్రశ్నించారు. అనంతపురంకు కియా, జాకీ, బర్జర్ పరిశ్రమలు, కడప జిల్లాకు స్టీల్, చిత్తూరు జిల్లాకు డిక్సన్, ఫాక్స్‌కాన్, వైజాగ్‌కు అదానీ డేటా సెంటర్ ఏర్పాటుచేసి ఇలా తమ హయాంలో 5.13లక్షల ఉద్యోగాలు తెచ్చామన్నారు.

**యువతకు ప్రత్యేక మేనిఫెస్టో :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రత్యేక మేనిఫెస్టో తెస్తామని నారా లోకేష్ ప్రకటించారు. అలాగే అధికారంలో రాగానే ప్రతి ఏటా డిఎస్సీ నిర్వహిస్తామన్నారు. అధికారంలో వస్తే రాయలసీమలోని ప్రతి రైతులకు ఉచితంగా డ్రిప్ సౌకర్యం కల్పిస్తామన్నారు. వైకాపా పాలనలో పడుకోబెట్టిన ప్రాజెక్టులను పూర్తి చేసి గోదావరి, కృష్ణాజలాలను ప్రతి ఎకరాకు అందిస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని, కౌలు రైతుల్ని ఆదుకుంటామన్నారు. మరలా రాష్ట్రంలో పాత ఇసుక విధానం అమలు చేస్తామన్నారు. సిఎం జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని రైతులు లేని రాజ్యం చేశారన్నారు. రైతు భరోసా, ఆర్‌బికె కేంద్రాలు, విత్తనాలు, ఎరువులు అంతా జాదూ అన్నారు. 3500కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏమైందని ప్రశ్నించారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు.

**పేదరికం లేని రాష్ట్రం కోసమే పాదయాత్ర :** పేదరికం లేని రాష్ట్ర ం కోసమే తాను పాదయాత్ర చేపట్టానట్లు నారా లోకేష్ పేర్కొన్నారు. వైకాపా పాలనలో దళితులు, మైనార్టీలను హతమార్చారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల్లో ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదన్నారు. సైకిల్ పాలనకు సైకో పాలనకు తేడా ఎంతో ఉందన్నారు. తాము అధికారంలో వస్తే పేదలకు కండీషన్ లేకుండా రేషన్‌కార్డులు, పథకాలు అమలు చేస్తామని ప్రకటించారు. అంతకుముందు స్థానిక శ్రీ వరదరాజస్వామి ఆలయంలో నారా లోకేష్, హిందూపురం ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎం.పి. రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రులు అమర్‌నాథ్‌రెడ్డి, కళా వెంకట్రావు, వర్లరామయ్య, జిల్లా పార్టీ అధ్యక్షుడు పులివర్తి నాని, స్థానిక నేతలు పిఎస్ మునిరత్నం, గౌనివారి శ్రీనివాసులు, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల చేతిలోనే వెంకన్న దర్శనం
## 'టిటిదేవస్థానమ్స్' కొత్త మొబైల్ యాప్

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపైకి చేరుకునే లక్షలాదిమంది భక్తుల కోసం" టిటిదేవస్థానమ్స్" పేరుతో తిరుమలతిరుపతిదేవస్థానం కొత్త మొబైల్‌యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్‌ను ఆధునీకరించి మరిన్ని అప్లికేషన్లు పొందుపరిచారు. ఈ మొబైల్‌యాప్‌ద్వారా భక్తులు తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం, సేవలు, వసతి, అంగప్రదక్షిణ, సర్వదర్శనం, శ్రీవారి సేవ బుక్‌చేసుకోవచ్చు. టిటిదేవస్థానమ్స్ పేరుతో రూపొందించిన కొత్త మొబైల్‌యాప్‌ను శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓ వీరబ్రహ్మంతో కలసి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ విచ్చేసే భక్తుల కోసం ఇప్పటివరకు గోవింద మొబైల్ యాప్ ఉండేదని, దీన్ని మరింత ఆధునీకరించి మరిన్ని అప్లికేషన్లు ఇందులో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ మొబైల్ యాప్‌ద్వారానే దర్శనం, వసతి సౌకర్యాలతో బాటు విరాళాలు కూడా అందించవచ్చని వివరించారు. నూతన యాప్ సేవలపై భక్తుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించి అవసరమైతే మరిన్ని పొందుపరుస్తామని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు.

**భక్తులకు డిజిటల్ గేట్‌వే: ఇఓ ధర్మారెడ్డి:** తిరుమలకు వచ్చే భక్తులకు సంబంధించిన అన్ని అవసరాల కోసం డిజిటల్ గేట్‌వేగా ఈ యాప్ ఉపయోగపడుతుందని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి వివరించారు. భక్తులు లానిగ్ కావడానికి యూజర్ నేమ్‌తోబాటు ఓటిపి ఎంటర్‌చేస్తే చాలని, పాస్‌వర్డ్ అవసరం లేదని చెప్పారు. కంప్యూటర్ వాడటం తెలియని వారు కూడా వినియోగించేందుకు వీలుగా ఈ ప్రపంచస్థాయి యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ అధ్యక్షుడు, చీఫ్ ఆపరేటింగ్ అధికారి అనీష్ షా, ఐటిసలహాదారు అమర్, ఐటి జిఎం సందీప్, యాప్ రూపొందించిన బృందం పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**28-1-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
సప్తమి మ.02-17; అశ్విని రా.12-13
వర్జ్యం రా.08-15 ల 09-50
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

**వృషభం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. నూతన వాహన యోగం.

**మిథునం:** కుటుంబంలో వివాదాలు తీరుతాయి. స్థిరాస్తి కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. చిరకాల కోరిక తీరుతుంది.

**సింహం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. స్త్రీలకు స్థిరాస్తి యోగం.

**కన్య:** విదేశీ ప్రయాణ సూచనలున్నాయి. శత్రువులు మిత్రులవుతారు. గృహ ప్రాప్తి.

**తుల:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**వృశ్చికం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. పెట్టుబడులు లాభిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. తీర్థ యాత్రలు చేస్తారు.

**మకరం:** ఆలోచనలు ఫలిస్తాయి. ఉమ్మడి కుటుంబాల విలువ తెలిసొస్తుంది.

**కుంభం:** చేజారిపోయాయనుకున్న వస్తువులు తిరిగి లభిస్తాయి. చర్చలు వాయిదా.

**మీనం:** దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది. వ్యాపారులకు పోటీ అధికం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



కంజెన్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న విసి ఆచార్య రాజశేఖర్

## ఎఎన్‌యు విద్యార్థులకు అత్యుత్తమ సేవలు

### ఆరోగ్య సంరక్షణలో భాగంగా కంజెన్ వాటర్

### ఆల్కలైన్ వాటర్‌ప్లాంట్ ప్రారంభించిన విసి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి27, ప్రభాతవార్త:** విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించేక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో కంజెన్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం వీసి ఆచార్య పి.రాజశేఖర్ ప్రారంభించారు. ఈ వాటర్‌దా ్వరా ఊబకాయం తగ్గడం, పిహెచ్ బ్యాలెన్స్, ఎముకల పుష్టి, హైడ్రేషన్, గుండె ఆరోగ్యం, శక్తి, బ్రెయిన్, శరీరంలో ఆక్సిజన్ శాతం పెరగటం వంటి ఎన్నో ప్రయోజనకరమైన ఉపయోగాలుంటాయి. విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రధమ ప్రాధాన్యం కల్పిస్తుంది. ఈ సందర్భంగా వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాలుగా మంచి చేయాలనే ఉద్దేశ్యంతో వర్సిటీ పనిచేస్తుందన్నారు. బోధన, పరిశోధన, క్రీడా, సాంస్కృతిక రంగాలలో ఉన్నతస్థితికి చేరుకునే విద్యార్థులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన తాగునీరు అందించేందుకు కంజెన్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేశామన్నారు. ఈ తాగునీటితో విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్లాంట్‌కు సంబంధించిన వివరాలను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంకణాల సుబ్బారావు మాట్లాడుతూ రూ.4లక్షల (యూనిట్)ఖర్చుతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. బాలుర వసతిగృహాల్లోని శాతవాహనలో సెంట్రలైజ్డ్ సిస్టం ఏర్పాటుచేశామన్నారు. బాలుర వసతిగృహాలన్నింటికి ఈ తాగునీరు అందుబాటులో ఉంటుందన్నారు. గంటకు 300లీ. సామర్థ్యంతో ఈ ప్లాంట్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఓఎస్‌డి ఆచార్య సునీతలు ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ వార్డెన్ ఆచార్య నాగరాజు, అడిషినల్ వార్డెన్ బాలమురళి, రవిశంకర్ రెడ్డి, ఇంజనీర్ కుమార్‌రాజా, సిబ్బంది వనమా రవిబాబు,ఇతర వార్డెన్‌లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌కు ఆర్థిక చేయూత

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆటోడ్రైవరు కృష్ణా జిల్లా నెప్పలి గ్రామానికి చెందిన ఖమ్మం సాంబయ్యకు చలసాని నాగమణి, అమ్మాజీ చారిటబుల్ ట్రస్టులు రూ.10వేల ఆర్థిక చేయూతను అందించాయి. ఇవే ట్రస్టులు వ్యవసాయ కూలీలు తాతూరి భాస్కరరావు, కోనూరు శ్రీనివాసరావు, చావలి అశోక్‌కుమార్ పిల్లల చదువు నిమిత్తం రూ. 30వేల ఆర్థిక సహకారం అందించారు. ట్రస్టు అధినేత చలసాని అరుణ్ ప్రసాద్, సభ్యులు దేవిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, నెప్పలి ఎంపీటీసీ కొలను గోవిందరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జమున మృతికి గవర్నర్, సిఎం సంతాపం

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ నటి జమున ఆకస్మిక మృతి పట్ల ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దేశం గర్వించదగిన ఈ బహుభాషానటి నటు విశిష్ట మరువలేనిదన్నారు. సామాజిక సేవకురాలిగా, పార్లమెంటేరియన్‌గా ఆమె వ్యవహరించిన తీరు, సామాజిక శ్రేయస్సుకు ఆమె నిస్వార్థ సేవలు మరువలేనివన్నారు. ఆ మేరకు రాజ్‌భవన్‌నుంచి గవర్నర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ట్విటర్ వేదికగా అపర సత్యభామగా ప్రసిద్ధురాలైన నటి జమున నిస్వార్ధపరురాలని సీఎం జగన్ ట్విటరు వేదికగాను, సీఎంవోనుంచి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సామాజిక సేవకురాలిగా ఆమె ఎంతో ప్రశంసనీయ పాత్రను నిర్వహించారన్నారు. ఎంపీగా ఆమె సేవలు మరువలేని వన్నారు.

## అహోబిలం మఠం కేసులో ప్రభుత్వ పిటిషన్ కొట్టివేసిన సుప్రీం కోర్టు

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** అహోబిలం మఠం కేసులో ఏపీ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో చుక్కెదరైంది. ఈ కేసులో ఏపీ హైకోర్టు తీర్పు విషయంలో కల్పించుకోమని సుప్రీం కోర్టు తెలిపింది. ఆ తీర్పు కొన సాగుతుందని వ్యాఖ్యానించింది. మఠం సాధారణ కార్యకలాపాలతో ఏపీ ప్రభుత్వానికి సంబంధమేమిటని దేశ అత్యున్నత న్యాయ స్థానం వ్యాఖ్యానించింది. మఠాన్ని ఎందుకు స్వాధీనం చేసుకోవాలని భావించారని ధర్మాసనం ప్రశ్నించింది. ఆలయాలు. ధార్మిక క్షేత్రాలను ధర్మకర్తలకే వదిలేయాలని, అందులో జోక్యం చేసుకోవడం మంచిది కాదని వ్యాఖ్యానించింది. ఈ కేసు వ్యవహారానికి సంబంధించి గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో తాము జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై తాము విచారణ జరపమంటూ కేసును తోసిపుచ్చింది. అహోబిల మఠంలో ఈవో నియామకాన్ని తప్పుపడుత హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది.

## కౌన్సెలింగ్ గడువు పెంచాలంటూ హైకోర్టు ఆశ్రయించిన బిఇడి అభ్యర్థులు

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** బీఈడీ కళాశాలల్లో కౌన్సెలింగ్ గడువు పెంచాలని కోరుతూ ఆ కోర్సు అభ్యర్థులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 25 నుంచి 27వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు విద్యార్థులకు ముందు రోజే తెలిపారని పిటిషనర్లు హైకోర్టుకు తెలిపారు. వారి తరపు న్యాయవాది విజయ్ విద్యార్థులు హైకోర్టులో వాదనలు విన్పించారు. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన హైకోర్టుకు వివరించారు. ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం శుక్రవారం ముగియ వలసి ఉండగా, హైకోర్టు ఆ అవకాశాన్ని ఈనెల 31 వరకు పొడిగిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి విచారణను నాలుగు వారాల పాటు వాయిదా వేసింది.

### రైళ్లపై పంజా విసిరిన దొంగలు

## కర్ణాటక బీదర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో భారీ చోరీలు

**గుంతకల్లు రైల్వే, జనవరి 27 ప్రభాతవార్త:** గత కొంత కాలంగా స్తబ్దతగా ఉన్న రైలు దొంగలు శుక్రవారం కర్ణాటక, బీదర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లపై తమ పంజాను విసిరి రైల్వేకు విసిరారు. ఈ రైలు దోపిడీలు గుంతకల్లురైల్వే డివిజనల్ కేంద్రంలోనే జరగడం గమనార్హం. బెంగుళూరు నుంచి న్యూఢిల్లీ వెళ్లే నెంబర్ 12627 కర్ణాటక ఎక్స్‌ప్రెస్‌కు చెందిన ఎస్-3 బోగీలో 73వ బెర్త్‌లో బెంగుళూరు నుంచి కోపర్‌గావ్ వెళ్తున్న జగదాంబ అనే మహిళ ప్రయాణికురాలికి సంబంధించిన మంగళసూత్రాన్ని (తాలి బొట్టు)ను, ఇదే రైలులో, ఎస్-6 బోగీలో 72వ బెర్త్‌లో బెంగుళూరు నుంచి కాలబుర్గి (గుల్బర్గా) వెళ్తున్న విజయలక్ష్మి అనే మహిళ ప్రయాణికురాలి మెడలోని 30 గ్రామాల బంగారు ఆభరణాలను లాక్కెళ్లారు. ఈ సంఘటనలు గుంతకల్లు రైల్వే స్టేషన్‌లోనే జరగడం గమనార్హం. అలాగే యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 16571 బీదర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన బి-4 బోగీలో 71వ బెర్త్‌లో యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్తున్న ప్రవీణ్‌కుమార్ అనే ప్రయాణికుడికి చెందిన 200 తులాల బంగారు ఆభరణాలు, స్మార్ట్ ఫోన్‌గల బ్యాగును రైలు గుంతకల్లు రైల్వే స్టేషన్ బయలు దేరిన కొద్దిసేపికే తీసుకెళ్లారు. ఈ చోరీలకు సంబంధించి బాధిత ప్రయాణికులు రైల్వే టికెట్ చెకింగ్ సిబ్బందికి ఫిర్యాదు చేసినట్లురైల్వే వర్గాలు తెలిపాయి.

## కెమికల్ కర్మాగార కాలుష్యంతో గొర్రెలకు ప్రాణహాని

**జగ్గయ్యపేట, జనవరి 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామ శివార్లలోగల వివాదాస్పద కెమికల్ కర్మాగారం నుండి వెలువడుతున్న కాలుష్యం కారణంగా పలు సంఘటనల్లో జీవాలు మృత్యువాత పడుతుండగా, నివాసిత ప్రాంత వాసులు తీవ్ర అనారోగ్యాలకు లోనవుతున్నారు. రామచంద్రునిపేట రోడ్డులోగల గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీ నుండి వచ్చే కాలుష్యంతో భూగర్భ జలాలు కూడా కలుషితమవుతూ గతంలో ఈనీటిని తాగిన 9 గొర్రెలు మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం అలాగే కొన్ని గొర్రెలు నీటి కుంటలోని నీటిని తాగి అస్వస్థతకు లోనయ్యాయి. గొర్రెల కాపరులు పోటు భాస్కరరావుకు చెందిన 100 గొర్రెలు, వంకా శ్రీనుకు చెందిన 30 మేకలు కళ్ళు తేలేసి, పారుకుంటూ నీరసించి పడిపోయాయి. రైతు సంఘ నాయకులు కాకనబోయిన లింగారావు సమాచారం తెలుసుకుని వెళ్ళి పరిశీలించారు. తక్షణమే ఫ్యాక్టరీని మూసివేసి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆనందనిలయం బంగారుతాపడం పనులు వాయిదా!

## ఆరునెలల అనంతరం పనులకు శ్రీకారం: టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయం బంగారుతాపడం చేపట్టేందుకు నిర్ణయించిన పనులను వాయిదావేస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు. ఈ పనులను ఏకంగా ఆరునెలలు వాయిదా వేస్తున్నామని, త్వరలోనే మరోతేదీని నిర్ణయి స్తామన్నారు. ఇప్పటికే నిర్ణయించిన మేరకు ఫిబ్రవరి 22నుంచి 28వరకు బాలాలయం పనులు చేపట్టి ఆ తరువాత ఆనందనిలయం బంగారుతాపడం పనులను ఆరునెలల్లోపు పూర్తిచేయాలనే నిర్ణయించారు. అయితే తాజాగా తిరుమల ఆలయం ఆనందనిలయం బంగారుతాపడం చేపట్టే పనులను మరో ఆరునెలల వరకు వాయిదావేస్తున్నట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి శుక్రవారం ప్రకటించారు. దీనివెనుక బంగారుతాపడం చేపట్టే పనుల కాంట్రాక్టర్ నిర్దేశిత వ్యవధిలో చేయలేకపోతాడనే కారణమని తెలిపారు. శుక్రవారం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డితో కలసి ఛైర్మన్ సుబ్బారెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. శ్రీవారి ఆలయం బంగారుతాపడం పను లను ఆరునెలలు వరకు వాయిదావేస్తున్నామని సంచలన ప్రకటన చేశారు. ఇప్పటికే తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయం విమానగోపురం బంగారు తాపడం పనులను స్థానిక కాంట్రాక్టర్ నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేయలేక ఆలస్యం అవుతోందని చెప్పారు. తిరుమలలో ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా నిర్దేశిత వ్యవధిలో ఆనందనిలయం బంగారుతాపడం పనులు పూర్తిచేసేందుకు వీలుగా గ్లోబల్ టెండర్లకువెళుతున్నామని, ఈ ప్రక్రియకు సమయం పడుతుం డటంతో తాపడం పనులను వాయిదా వేశామని వైవి తెలిపారు. భక్తులకు అసౌ కర్యం కలగకుండా శ్రీవారి ఆలయంలో తాపడం పనులు పూర్తిచేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కాగా బంగారుతాపడం పనులు చేపట్టే సమయంలో కూడా భక్తులను అనుమతినిస్తామని, 1957-58 సంవత్సరంలో అనుసరించిన విధానాన్ని అమలు చేస్తామని ఇప్పటికే పాలకమండలి ప్రకటించిన విషయం విదితమే.





# యుద్ధ ప్రాతిపదికపై భూగర్భ విద్యుత్ కేబుల్ ఏర్పాటు

### శివరాత్రి లోపు పూర్తికి చర్యలు



అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటుకు చేపట్టిన పనులు

**శ్రీకాళహస్తి,జనవరి 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ను రూ.7.5కోట్లతో ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రతిపాదన యేళ్ళ తరబడి ప్రతిపాదనలు, ప్రకటనలకే పరిమితమైంది. అయితే గత ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా విద్యుత్ శాఖలతో జరిగిన సమీక్ష సందర్భంగా హాజరైన విద్యుత్ ఎస్ఈని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అండర్ గ్రౌండ్ విద్యుత్‌కేబుల్‌ను ఏర్పాటుచేయాలని' ఇందుకు దేవస్థానం కూడా నిధులు సమకూర్చుతుందని అభ్యర్థించారు. అయితే ఈ ప్రతిపాదన అమలుకు సుమారు పది నెలలు పట్టింది. ఎట్టకేలకు ఎంఎల్ఏ మధుసూదనరెడ్డి పట్టుబట్టి రూ.7.5కోట్లు నిధులతో టెండర్లు పిలిచారు. ఈ శివరాత్రి నాటికి పనులు పూర్తి చేయాలని పట్టుబట్టారు.

**యుద్ధ ప్రాతిపదికపై పనులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో గత ఏడాది రథోత్సవం సందర్భంగా విద్యుత్ స్థంభాలు తగిలి రథం మీద గొడుగు వాలింది. దాంతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి నాలుగుమాడవీధుల్లో విద్యుత్ స్థంభాలు తొలగించాలని విద్యుత్‌శాఖను కోరారు. విద్యుత్‌శాఖ అధికారులు దీనికి అండర్ గ్రౌండ్ కేబుల్ ఒక్కటే మార్గమని నిర్ణయించారు. దాంతో నిధులు సమకూర్చగా టెండర్లు పిలిచి పనులు చేపట్టారు. యుద్ధ ప్రాతిపదికపై పనులు నిర్వహిస్తున్నారు. నగరి వీధిలో పనులు పూర్తి చేశారు. ప్రస్తుత తేరువీధిలో పనులు చేపట్టారు. అయితే శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఈ పనుల నిర్వహణకు ప్రత్యేకంగా నాగరాజు అనే ఎఇఇకి బాధ్యతలు అప్పగించారు. ఆయన ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఎఇఇ నాయకులు సూచనల మేరకు వ్యాపారులకు ఇబ్బంది లేకుండా అంతరాయం కలగకుండా సాధ్యమైనంత వరకు ఎవ్వరి ఇళ్లను తొలగించకుండా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా తేరువీధిలో వ్యాపార సంస్థలు, లాడ్జిలు, నివాస గృహస్థులు, హోటళ్లకు ఇబ్బంది లేకుండా కేబుల్‌ఏర్పాటుకు గాడులు తవ్వుతున్నారు. మహాశివరాత్రి నాటికి పనులు పూర్తి చేయటానికి రేయింబవళ్ళు పనులు నిర్వహిస్తున్నారు.





శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారల కళ్యాణం నిర్వహిస్తున్న అర్చక స్వాములు, ఆశీర్వచన మండపంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్

## వైభవంగా శ్రీ వల్లీదేవసేన సుబ్రహ్మణ్య స్వామివార్ల కల్యాణోత్సవం

**ఇంద్రకీలాద్రి, జనవరి 27, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ప్రతి నెల షష్ఠి రోజున నిర్వహించే కళ్యాణోత్సవం వేద పండితులు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అలాగే ధర్మపథం కార్యక్రమంలో వరవీణ మ్యూజిక్ అకాడమి, హైదరాబాద్ కళాకారులు శాంతి చంద్రిక, దుర్గ ఐశ్వర్య, శ్రియ, రాధశ్రీ ఆలపించిన భక్తిగీతాలు భక్తులను అలరించాయి. **ఆలయంలో ప్రముఖులు:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు రాష్ట్ర ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ రాగా, వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారికి వేదశీర్వచనం చేసి, స్వామి అమ్మవార్ల ప్రసాదము,అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం అందచేశారు.

## ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

### ఉక్కు ప్రజాగర్జనకు మద్దతుగా గాజువాకలో భారీ ర్యాలీ

### మద్దతు తెలిపిన ఎమ్మెల్యే తిప్పల, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి

### ర్యాలీలో పాల్గొన్న వివిధ కార్మిక, ప్రజా, వ్యాపార, రాజకీయ నాయకులు



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఇతర అఖిలపక్ష నాయకులు

**గాజువాక (విశాఖపట్నం), జనవరి 27, ప్రభాతవార్త:** దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలైన ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేయుటకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని ప్రజలు, కార్మిక వర్గం ఐక్యంతో ప్రైవేటీకరణను వ్యతిరేకంగా ఉద్యమించాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజశేఖర్ అన్నారు. ఈనెల 30న స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపడుతున్న ప్రజాగర్జనకు మద్దతుగా శుక్రవారం గాజువాకలో ర్యాలీ నిర్వహించారు. వంటిల్లు జంక్షన్ నుంచి మార్కెట్ మీదుగా కొత్తగాజువాక అక్కడ నుంచి సినిమాహాల్ మీదుగా పాత గాజువాక వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద ప్రభుత్వరంగ సంస్థ అయిన విశాఖ స్టీల్‌ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసి అమ్మాలని చూడటం దుర్మార్గమన్నారు. ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించి కేంద్ర ప్రభుత్వం పై పోరాటాలు చేయాలని ఆకాంక్షించారు. మరో చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంకు సెగ తగితలేలా గర్జన నిర్వహిస్తామన్నారు. ప్రజల ఆస్తిని కార్పొరేట్‌లకు దారాదత్తం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడే వారికి పాలించే అర్హత లేదన్నారు. కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ లక్షల కోట్ల విలువైన ప్లాంట్‌ను కారుచౌకగా తమ తాబేదార్లకు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసి ప్రైవేటీకరణకు పూనుకుందన్నారు. పోరాట కమిటీ కన్వీనర్ కెఎస్ఎన్‌రావు మాట్లాడుతూ 32 మంది ప్రాణత్యాగ ఫలితంగా ఏర్పడిన ప్లాంట్‌ను రక్షించుకునేందుకు ఎంతటి పోరాటాలకైన సిద్దమన్నారు. గర్జనను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు రాంబాబు, అచ్చిబాబు, సత్యనారాయణ, నాగేశ్వ రరావు, వెంకట అప్పారావు, ఉక్కు కార్మిక సంఘ నాయకులు, టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, వైసీపీ గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, బొడ్డు నరసింహపాత్రుడు పాల్గొన్నారు. దీక్షకు మద్దతు తెలిపి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామ్యః స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు గాను చేపట్టనున్న గర్జనకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మద్దతు తెలిపి పాత గాజువాక ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు చేస్తున్న పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్లాంట్ పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ఆధారపడి లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారని అటువంటి ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలోనే ఉంచాలని అన్నారు.

# జగ్గయ్యపేటలో యువగళం సంఘీభావ పాదయాత్ర

**జగ్గయ్యపేట, జనవరి 27, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో కుప్పం వద్ద మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్ పార్టీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), రాష్ట్ర అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలు ఆచంట సునీత పాల్గొనగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నుండి తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానం వరకు లోకేష్ సంఘీభావ పాదయాత్రను శుక్రవారం టిడిపి నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు చేపట్టారు. తొలుత బంగారం కొట్ల కూడలిలో స్వామివారికి ప్రత్యేక పూజలుచేసి పాదయాత్ర మొదలుపెట్టారు. మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, యువనేతలు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ ఆధ్వర్యంలో చేపట్టిన ఈసంఘీభావ పాదయాత్ర యువతతో దద్దరిల్లింది. ఎన్‌టిఆర్ విగ్రహ సర్కిల్‌వద్ద విగ్రహా నికి పూలమాలలు అలంకరించి నివాళులర్పిం చారు. ముస్లిం పెద్దలు, క్రైస్తవ పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తిరుమలగిరి చేరుకుని స్వామివారిని దర్శించి, లోకేష్ యాత్ర దిగ్విజయం కావాలని ప్రార్థించారు. మూడోవార్డుకు చెందిన చింతల పుల్లయ్య వైఎస్ఆర్‌సిపి నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. కాగా శుక్రవారం 174వ రోజు అన్నక్యాంటీన్‌ను శ్రీరాం బ్రదర్స్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. కార్యక్రమాల్లో టిడిపి నాయకులు శ్రీరాం ధనుం జయ, నూకల కుమారరాజ, మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, గల్లా సంధ్యారాణి, సంగెపు బుజ్జిబాబు, పున్నా ఉపేంద్ర, నూకల బాల, గడ్డం హుస్సేన్, అమ్మనబోయిన రాణి, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకట్, కర్ల జోజి, నంబూరి శ్రీను, గెల్లా వైకుంఠరావు, మారేపల్లి శౌరి, చిలుకూరి కార్తీక్, కటికల అనిల్‌కుమార్, కొర్రకూటి సైదులు, మాదినేని పవన్, మచ్చా వాసు తదితరులు పాల్గొన్నారు. బంగారం కొట్ల వద్ద జరిగిన వేడుకలో షరాబు వర్తక సంఘ నాయకులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట నుండి తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానం వరకు లోకేష్ సంఘీభావ పాదయాత్రచేసిన టిడిపి నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు



## టిటిడికి ట్రాక్టర్ విరాళం

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అవసరాల కోసం ఓ దాత ట్రాక్టర్‌ను విరాళంగా అందించాడు. కర్నాటక భాగళ్ కోటకు చెందిన సాయిఅగ్రికల్చర్ ట్రేడర్స్ నిర్వాహకులు 6.25లక్షలు రూపాయలు విలువైన ట్రాక్టర్‌ను శుక్రవారం ఉదయం టిటిడికి అందజేశారు. ఆలయం ముందు ఈ ట్రాక్టర్‌కు పూజలు నిర్వహించి డిఐ జానకిరామిరెడ్డికి వాహనతాళాలు అందించారు.



## సాఫీగా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు

### నేటి రథసప్తమికి భక్తులకు సకల సౌకర్యాలు

### తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, సివిఎస్‌ఓ నరసింహకిశోర్

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసంలో సప్తమి ఘడియల్లో సూర్యజయంతిని పురస్కరించుకుని శనివారం(నేటి)ఉదయంనుంచి రాత్రి వరకు తిరుమలలో జరగనున్న సప్తవాహనాల వీక్షణకు విచ్చేయనున్న భక్తులకు రాజీలేని ధోరణితో సేవలందించాలని, భక్తులు మాఢవీధుల్లోని గ్యాలరీలకు సులభంగా చేరుకుని తిరిగి బయటకు వెళ్ళేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లుచేపట్టామని తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, సివిఎస్‌ఓ నరసింహకిశోర్ తెలిపారు. భక్తులు సంయమనంతో మాఢవీధుల్లో వేచిఉండి స్వామివారి వాహనసేవలను వీక్షించాలన్నారు. భక్తులకుకల్పించిన సౌకర్యాలపై శుక్రవారం ఉదయం తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, సివిఎస్‌ఓ నరసింహకిశోర్, అదనపు ఎస్పీలు, విజిఓలు, సిఐలు, ఏవిఎస్‌ఓలతో కలసి మాఢవీధుల్లో ఏర్పాట్లు పరిశీలించారు. ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వేచివుండి వాహనసేవలను వీక్షించే భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరాయంగా తాగునీరు. అల్పాహారం, పాలు, టీ, కాఫీ, అన్నప్రసాదాలు అందించాలని, ఇందుకు అధికారులు, సేవకులు సిద్దంగా ఉన్నారన్నారు. నేటి ఉదయం 5.30గంటలకే మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి వాహనమండపం నుంచి తొలి వాహనంగా సూర్యప్రభవాహనాన్ని అధిరోహించి ఊరేగుతారు. ఆ తరువాత వరుసగా ఉదయం 9గంటలకు చిన్నశేషవాహనం, ఉదయం11గంటలకు గరుడవాహనం, మధ్యాహ్నం 1గంటకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటలకు చక్రస్నానం, సాయంత్రం 4గంటలకు కల్పవృక్షవాహన, సాయంత్రం 6గంటలకు సర్వభూపాలవాహనం, రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహన సేవలు జరుగుతాయి.

## శివభక్తులకు శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం

**శ్రీకాళహస్తి,జనవరి 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు మరుగుదొడ్ల సదుపాయం లేకుండా తిప్పలు పడుతున్నారు. ఎన్నో సార్లు ఇక్కడకు వచ్చే భక్తులకు కనీసం మరుగుదొడ్లు నిర్మించాలనే అంశం సుమారు 20 సంవత్సరాలుగా ప్రకటనలకే పరిమితమైంది. గత ఏడాది శివరాత్రి సందర్భంగా



మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి కొందరు భక్తులు మరుగుదొడ్ల సమస్య గురించి వివరించారు. దాంతో కొత్తగా నియమించిన ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులతో చర్చించారు. దేవస్థానం అధికారులను ఒప్పించి కొత్తగా శాశ్వత ప్రాతిపదికపై 120 మరుగుదొడ్లను దేవస్థానం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఈ నేపధ్యంలో సన్నిధివీధి, టూరిస్టుబస్టాండు స్వర్ణముఖి నది ఒడ్డున ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం పనులను పరిశీలించిన ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానంకు వచ్చే భక్తులు ఎంతో కాలంగా మరుగుదొడ్ల సదుపాయం లేకతల్లడిల్లుతున్నారన్నారు. గతంలో తెలుగుదేశం మున్సిపల్ ఛైర్మెన్ హంగామాగా మరుగుదొడ్ల నిర్మాణానికి శిలాఫలకం వేసారు. కానీ నిర్మాణం జరగలేదు. మరి ఆ నిధులు ఏమయ్యాయో ఏమో ముక్కంటీశునికే ఎరుక. రూ.కోటితో 120 గదుల మరుగుదొడ్లను నిర్మించా రన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తుడు దివ్యక్షేత్రంలో అడుగుపెట్టినది మొదలు అందుబాటులో మరుగుదొడ్లను ఏర్పాటుచేసామన్నారు. జలవినాయకుని ఆలయం సమీపంలో రూ.32 లక్షలతో, రాజగోపురం వద్ద రూ.33 లక్షలు టూరిస్టుబస్టాండు వద్ద రూ.18లక్షలతో మరుగుదొడ్లును నిర్మిస్తున్నామన్నారు. పనుల నిర్వహణలో నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేస్తున్నట్లు వివరించారు. దేవస్థానం సారధ్యంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లను స్వర్ణముః నదిలో మురుగు కలవకుండా ముందుజాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. మరుగుదొడ్లను మహాశివరాత్రి నాటికి అందుబాటులో తెచ్చేవిధంగా పనులు చేస్తున్నామన్నారు. ఈ పరిశీలనలో పాలక మండలి సభ్యుడు సాధనమునస్వామి, ఆలయ ఇంజనీరింగ్ అధికారులు ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ కిషోర్, వర్క్ఇన్సె పెక్టర్లు ప్రతాప్, సూర్యప్రతాప్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



## సిఎం జగన్‌కు కలిసిన ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి

**మంగళగిరి, జనవరి 27, ప్రభాతవార్త :** నూతనంగా ఆప్కో ఛైర్మన్‌గా నియ మితులైన మంగళగిరి నగరానికి చెందిన వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి శుక్రవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఆప్కో ఛైర్మన్ పదవిని కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తంచేస్తూ పుష్పగుచ్ఛాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడలో అతిసాధారణంగా ఆప్కో ఛైర్మన్‌గా చిరంజీవి బాధ్యతలు స్వీకరించిన వెంటనే ముఖ్యమంత్రిని కలిసి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మంగళగిరి చేనేత సామాజిక వర్గానికి చెందిన గంజి చిరంజీవి మంగళగిరి మున్సిపల్ ఛైర్మన్‌గాను గతంలో పని చేసి ప్రజల మన్ననలు పొందిన విషయం తెలిసిందే. ఆప్కో ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గంజి చిరంజీవికి స్థానికులు శుభాకాంక్షలు తెలియజేశారు.

వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-లా ఎస్ట్రేంజ్

-ఆల్‌ఫ్రెడ్ టెనిసన్

# పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి!

విద్యాసంవత్సరానికి సంబంధించి పరీక్షల తేదీలు ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో టెన్షన్ ప్రారంభమయింది.పరీక్షావిధానంలో మార్పులు, తప్పులులేని ప్రశ్నాపత్రాలు ఇవ్వడంలో విఫలం, లీక్‌లు సర్వసాధారణంగా జరుగుతుండడంతో ఈసారి ఎలా ఉంటుందోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు ముడి పడి ఉండే పదోతరగతి, ఇంటర్మీడియేట్, కొన్ని యూని వర్సిటీలునిర్వహిస్తున్న డిగ్రీకోర్సులు,ఎంసెట్, నీట్‌లాంటి ఇతర కామన్ ఎంట్రన్స్ పరీక్షలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు అంత సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నాయనేది కాదనలేని వాస్తవం.ఎప్పటికప్పుడు తప్పులు జరగకుండా ప్రశ్నాపత్రాలు రూపొందించి పరీక్షలు పటిష్ట నిర్వహణకు చర్యలు తీసుకుంటామని పాలకులు పాతపాటే పాడుతున్నారు. గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వ హామీలపై విద్యార్థుల్లోనూ,వారి తల్లిదండ్రుల్లోనూ నమ్మకాలు కలగడం లేదు.లీక్‌లు, ఒకపక్క తప్పులు, పాలకుల చేతకానితనానికి నిదర్శనంగా మిగులుతున్నాయి. దీంతో ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిపోతుంది. అధికారంలో ఎవరున్నా, ఏ పార్టీఉన్నా పరీక్షల నిర్వహణలో విఫలమవుతున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. గతంలో ప్రశ్నాపత్రాలు లీక్ అయిన విషయం కొన్ని సందర్భాల్లో బయటపడుతున్నది. ప్రభుత్వాలు విధిలేని పరిస్థితుల్లో పరీక్షలు వాయిదావేస్తున్నాయి.కొన్నిసార్లు ఈ లీక్‌ల విషయం రాజకీయ పార్టీలు పత్రికావిలేకరుల సమావేశాలు పెట్టి వెల్లడిస్తేకానీ తెలియనిపరిస్థితి. ఈ లీక్‌ల గుట్టురట్టు కాకుండా ఉంటే వారు పరీక్షలు రద్దు చేసే ప్రసక్తేరాదు.రద్దయిన పరీక్షలకు తిరిగి హాజరు కావాల్సిన విద్యార్థుల పరిస్థితి ఒక్కసారి ప్రభుత్వాలు ఆలోచించాలి. రాత్రింబవళ్లు కష్టపడి పరీక్షలకు తయారైరాయాల్సిన సమయానికి వాయిదాపడినా రాసినపరీక్షలు మళ్లీ రాయాలన్నా విద్యార్థులు ఎంతటి నిరాశానిస్పృహలకు గురవుతారో పాలకులు ఆలోచించడం లేదు. ఇక ప్రశ్నాపత్రాలు లీక్ అయి అది బయటపడకుండా ఉంటే ఆ ప్రశ్నాపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నాపత్రాల జవాబులు కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులుగా పైకివెళ్లిపోతుంటే సంవత్సరం పొడవునా శ్రద్ధాసక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పరీక్షావిధానంలో ఉన్న లొసుగులను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఇవి అసలు ఏ దశలో లీక్ అవుతున్నాయి? బాధ్యులెవరు? ప్రశ్నాపత్రాలు తయారు చేసేవారా? లేక సరిచూసి సక్రమంగా ఉన్నాయా? లేదా అని నిర్ధారించేవారా? లేక ఈ పత్రాలు రహస్యంగా ముద్రించేందుకు లక్షలాది రూపాయలు అదనంగా పొందుతున్న ప్రింటింగ్‌ప్రెస్ యజమానులా?లేక రెట్టింపుమొత్తంలో ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకుంటూ రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్టర్‌లా? లేక పరీక్షా కేంద్రాలకు చేరిన తర్వాత అది నిర్వహిస్తున్న అధికారులా? తదితర విషయాలు లోతుగా పరిశీలించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. గతంలో మెడికల్ ప్రశ్నాపత్రాలు రూపొందించిన ప్రొఫెసరే లీక్‌కు బాధ్యులు కాగా మరోకసారి ప్రశ్నాపత్రాలు ముద్రించిన ప్రింటింగ్ ప్రెస్ యజమాని బాధ్యుడైనట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడయింది. అంతేకాదు ఆ ప్రింటింగ్ ప్రెస్‌యజమానికి తనకు ఈ ప్రశ్నాపత్రాల ముద్రణ కాంట్రాక్టు విషయంలో సహాయపడిన కొందరు అధికారులకు ఏమేరకు ప్రతిఫలంగా దక్షిణతాంబూలాలు చెల్లించారో అధికారులు కూపీలాగ గలిగారు.అవన్నీ రికార్డులకే పరిమితమయ్యాయి. ఇలాంటి సంఘటనలన్నీ విద్యావ్యవస్థప్రతిష్టతను దెబ్బతీస్తున్నాయి. చదువులతల్లి సరస్వతీదేవిని నడిబజారులో విక్రయించే ఘోరపరిస్థితికి చేరడం,చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు.నిత్య అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం అత్యంత దురదృష్టకరం. ఇందుకు కోచింగ్ సెంటర్లను కానీ, మరికొన్ని విజిలెన్స్ కాలేజీలను కానీ నిందించి ప్రయోజనం లేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చి స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశం కల్పించిన వారిని నిందించాలి. అయితే వారిని విమర్శించే ముందు ఈ పరీక్షల నిర్వహణకు వేలాది రూపాయల జీతభత్యాలు తీసుకుంటూ బాధ్యత వహిస్తున్న కొందరు అధికారులను నిలదీయాలి.ఆయాశాఖల్లోని కొందరు అధికారుల అవినీతి, ఆశ్రితపక్షపాతం, అశ్రద్ధ వీటన్నింటిని మించి రాజకీయజోక్యం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు పటిష్టచర్యలు తీసుకుంటామని పాలకులు పదేపదే చెప్తున్నా అవి ఆచరణలోమాత్రం కన్పించడం లేదు. కేవలం కొందరు అధికారుల వల్లనే ప్రభుత్వం అప్రతిష్టపాలవుతున్నది. పాలకులు ఇప్పటికైనా కళ్లుతెరిచి ఈసారి జరగబోయే పరీక్షలన్నింటిని పకడ్బందీగా నిర్వహించాలి. అక్రమాలకు బాధ్యులైనవారిని ఉద్యోగాల నుంచి తొలగించడమే కాకుండా క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేసివారి ఫొటోలను పత్రికలలో వాల్‌పోస్టర్ల ద్వారా ప్రచురించి ప్రజలకు తెలియ చేయాలి. పాలకులు అలాంటి కఠిన చర్యలు తీసుకోకపోతే డబ్బులతో ర్యాంకులు కొనుక్కోవాలని ఆశపడేవారికి, ప్రశ్నాపత్రాల వ్యాపారం చేసేవారికి జంకు భయం ఉండదు. ప్రశ్నాపత్రాల కొనుగోలులో భాగస్వాములవుతున్న కళాశాల యజమానులపై క్రిమినల్ చర్యలు చేపట్టి వారి పేరుపై విద్యావ్యాపారం చేయకుండా నిరోధించాలి. ర్యాంకులు పండించి రాత్రికిరాత్రే కుబేరులు

డబ్బుతో స్నేహితుల్ని సంపాదించడం సులభమే కానీ డబ్బు లేకుండా వారిని సంపాదించుకోవడమే అసలైన గొప్పతనం.



క్రిస్టఫర్ బావిస్టర్

కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు కానీ నటించే మిత్రుడు శత్రువు కన్నా ప్రమాదకరం.



జాన్‌గే

## ప్రజావాక్కు

### ఆరోగ్య భద్రత కల్పించాలి

**ఐక్యరాజ్యసమితి** సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా భారత దేశంలోఅందరికీ ఆరోగ్యభద్రత ముఖ్యమైనది. 2030 నాటికి ఈ లక్ష్యం చేరుకోవాలన్నది ఐరాస మనదేశానికి దిశానిర్దేశనం ఇచ్చింది. తాజా గణాంకాల ప్రకారం మనదేశంలో 41శాతం లోపు మాత్రమే ఆరోగ్య భద్రత అందుకున్నట్లు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఇటీవల తెలిపింది. దీనిలో 30 శాతం మహిళలు, 37శాతంమగవారు ఆరోగ్యభద్రత కలిగి ఉన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలు ఇందులో పూర్తిగా వెనుకబడి ఉన్నారు. సిక్కు, ముస్లిం మైనారిటీల ప్రజలు, ఇతర బడుగు బలహీనవర్గాల ప్రజలు,గిరిజన ప్రజలు ఆరోగ్యభద్రతలో అట్టడుగున ఉన్నారు.యూనివర్సల్ హెల్త్‌కవరేజ్ అందరికీ అందుబాటులోకి తేవలసిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది.ప్రభుత్వఆస్పత్రుల్లో తగినన్ని సదుపాయాలు, వైద్యుల కొరత, అన్ని రకాల రక్తపరీక్షలు, ఎక్సరే, స్కానింగ్, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు సదుపాయాలు లేకపోవడం వలన పేదవారు సైతం ప్రతీ ఒక్కరూ ప్రతీచిన్న అనారోగ్యానికి ప్రైవేట్,కార్పొరేట్ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పుస్తకాలతో కుస్తీ

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వడంతో నిరుద్యోగులు గ్రంథాలయాలలో ఎక్కువ సమయం ఉంటున్నారు. రాష్ట్రంలోని ప్రతిగ్రంథాలయంలో తగిన వసతులు, కుర్చీలు, టేబుల్స్, ట్యూబ్‌లైట్స్, ఫ్యాన్లు, తాగునీరు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు సరఫరా చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఇళ్ల పథకంలో లోపాలు

**పేదలందరికీ** ఇళ్ల పథకంకింద వివిధ ప్రభుత్వ కాలనీలలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలను కాంట్రాక్టర్లు గాలికొదిలేస్తున్నారు.కనీసం నేలనుఎత్తు చేయకుండా నిర్మాణాలు చేపట్టడం వలన వరద ప్రవాహాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇటీవలి కురిసిన వర్షాలకు కొన్నికాలనీలలో ఇళ్ల గోడలు కూలిపోవడం చూస్తుంటే నాణ్యత ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతోంది. కొన్నికట్టడాలలోపునాది గోడకింద ఇనుప చువ్వలు కనిపించడం, శ్లాబులలో పగుళ్లు వంటి లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి.ఈకార్యక్రమంలో నాణ్యతా ప్రమాణాలను గాలికొది లేసే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-కె.నారాయణస్వామి, వరంగల్‌జిల్లా

### సొల్లు కబుర్లతో కాలక్షేపం?

మూడు రాజధానులు మావిధానం అంటూ మంత్రి బొత్సగారు బల్లగుద్ది మరీ చెబుతున్నారు. మరో మంత్రి ధర్మాన విశాఖ ఏకైక రాజధాని అంటారు. ముఖ్యమంత్రి రాజ్యాంగంలో రాజధానే లేదని చట్టసభలో రొమ్ము విరుచుకుని మరీ చెబుతారు. మూడు రాజధానుల్లో కూలగొట్టడం తప్పితే మూడు ఇటుకలు పెట్టింది లేదు. మరి వీరి విధానం ఏమిటి అని తరచి చూస్తే ప్రజలకు చెప్పిన హామీలు అమలు చేయలేక వివిధ ప్రాంతాల ప్రజల మధ్య ద్వేషభావాలు పెంచి రాజకీయ లబ్ధిపొందాలన్న కుతంత్రపు ఆలోచన మాత్రమే. వీరికో విధానం అంటూ ఏమీ లేదు.ప్రజలను ఎలామభ్యపెట్టాలా అన్నదే వీరివిధానం. అసలు వారికిపాలించే అర్హతఉన్నదా అన్నదిప్రజలు ఆలోచించుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### దిగజారుడు వ్యాఖ్యలు తగదు

**ప్రభుత్వ** సలహాదారుసజ్జల రామకృష్ణారెడ్డి, పలువురు మంత్రులు చంద్రబాబు, లోకేష్,పవన్‌కళ్యాణ్‌లపై వ్యక్తిగత వ్యాఖ్యలు, ధూషణలకు దిగడం వారిలో అభద్రతాభావానికి అద్దం పడుతున్నది.రాజకీయాల్లో ఎవరి ఎత్తుగడలు,వ్యూహాలు వారికి ఉంటాయి.విమర్శలు, ప్రతివిమర్శలు అంశాల ప్రాతిపదికగా ఉండాలే గానీ అసభ్య పదజాలంతో ధూషిస్తే ప్రజల్లో ఉన్న కాస్త విలువ పోతుంది. తప్పితే ఒరిగేది శూన్యం. అధికారంలో ఉన్నవారు ప్రజలకు జవాబుదారీ. ప్రజలకు ఏమి చేస్తామని చెప్పారో చేసి మెప్పించాలి. ప్రత్యర్థులను దూషించి ప్రజల మెప్పు పొందలేరు. ఈ వాస్తవం తెలుసుకోలేకపోతే మట్టికరుస్తారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రిమోట్ ఓటింగ్‌తో కొత్త శకం

**ప్రపంచంలోనే** బలమైన ప్రజాస్వామిక వ్యవస్థ కలిగిన దేశంమనది. ప్రజాస్వామ్యవ్యవస్థకు మూలం ఓటు హక్కు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడం శుభ పరిణామం.ఇవి అందుబాటులోకి వస్తే ప్రజాస్వామ్యవ్యవస్థ మరింత బలోపేతమవుతున్నది. విశాలమైన మనదేశంలో ఎంతోమంది వివిధ కారణాలతో కుటుంబాలతో వలస వెళ్లి జీవిస్తున్నారు.వారు ఎన్నికల సమయంలో ప్రయాణ ఖర్చు లుభరించి సొంతూరికి వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు.వలసదారులంతా ఉన్న చోటు నుంచే తమ ఓటు హక్కువినియోగించుకునేలా చేయాలన్న ఉద్దేశంతో రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడాన్ని దేశ ప్రజలు స్వాగతిస్తున్నారు.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గాంధేయవాదుల బ్రాందీయం!

**ప్రభుత్వాలు రూపొందించే మద్యం విధానాలు, అందువల్ల పెరుగుతున్న మద్యం ఆదాయం అంతిమంగా సమాజంపై అనేక రూపాల్లో దుష్ప్రభావం చూపుతున్నది. తాగుడుమూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైగింక వేధింపులు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. ఎనభై శాతం ప్రమాదాలకు మద్యంమత్తే కారణమని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఏదిఏమైనా పాలకులే పూనుకొని జనానికి మద్యం మత్తు ఎక్కించే ప్రయత్నాలు చేయడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ అందుకోసం మరొకపక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంక్షోభంలోకి నెట్టడం ఏమాత్రం సమంజసంకాదు. అంతేకాదు మహాత్ముడు చూపించిన బాటలోనే నడుస్తామని చెపుతూ ప్రతిఏడాది క్రమం తప్పకుండా జరుపుకొంటున్న జయంతి,వర్ధంతులకు అర్థంపర్థం ఉండదు.**

దామెర్ల సాయిబాబ

'జనవరి ముప్పై సోదరా జాతికి ముప్పై నాదిరా, కరుణించ నేడుండినా ఈ నిషా బంకొకుండేనా' అన్నాడొకవి. నిజంగా గాంధీ మహాత్ముడే నేడుంటే ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యం ఇలా ఏరులై పారుతుండేదా? అనేది అందరిని వేధిస్తున్న ప్రశ్న. రేపు సోమవారం జనవరి 30 తేదీన దేశవ్యాప్తంగా గాంధీ మహాత్ముని వర్ధంతులు జరుపుకుంటారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు వోటు నాయకుల నుంచి దేశ నాయకుల వరకు పవిత్రభావంతో వారు మహాత్మునికి శ్రద్ధాంజలి ఘటిస్తారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, దేశ ప్రజలకు పిలుపునిస్తారు. ఢిల్లీలోని మహాత్ముని సమాధి వద్దకు రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, మంత్రులు, మాజీ మంత్రులు, ప్రతిపక్షనేతలు, ఒక్కరేమిటి అందరూ రాజకీయ నాయకులు మహాత్మున్ని స్మరించుకొని శ్రద్ధాంజలి ఘటిస్తారు.హైదరాబాద్‌లో కూడా బాపూఘాట్ వద్దకు వెళ్లి రాష్ట్రనాయకులు ఇదే కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తారు.ఆయనే తమకు ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తామని, ప్రజలు ఆ మార్గంలోనే నడవాలని పిలుపునిస్తారు. ఆ ఒక్కరోజు మద్యం తాగడం మానేస్తామని ప్రతిజ్ఞచేసే నేతలు కూడా లేకపోలేదు.ఏదిఏమైనా దేశవ్యాప్తంగా మహాత్ముని వర్ధంతి కార్యక్రమాలు క్రమం తప్పకుండా ఆనాటి నుంచి చేస్తూనేఉన్నారు. అలాగే జయంతి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. కానీ దేశంలో ఏదో ఒకటి,రెండు రాష్ట్రాలు తప్ప మద్యం ఏరులైపారుతున్నదని చెప్పొచ్చు. మద్యాన్ని నిషేధించిన బీహార్ లాంటి రాష్ట్రాల్లో కల్తీ మద్యం తాగి పదుల సంఖ్యలో పేదలు మరణించారంటే నిషేధం ఎలా అమలౌతుందో అర్థమౌతుంది. మహాత్ముడు ఏం చెప్పారు, ఏం చేస్తున్నారు, విధానాలు ఎలా రూపొందిస్తున్నారు? ఎలా అమలు చేస్తున్నారో ఒక్కసారి మననం చేసుకుంటే మన నేతల మనసులోకే తెలుస్తుంది. నిజానికి మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం మద్యనిషేధం. ఆనాడు కాంగ్రెస్‌పార్టీకి సంబంధించి కాదు ఇతర పార్టీలు కూడా మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలనేదే సిద్ధాంతం, నినాదం. ప్రధానంగా అఖిలభారత కాంగ్రెస్ సమావేశంలో ఎన్నో తీర్మానాలు చేశారు. మద్యానికి బానిసై ఆనారోగ్యం పాలై కుటుంబాలే కుటుంబాలే రోడ్డున పడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుండి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్య్రం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఉన్న ఆంధ్ర,రాయలసీమ ప్రాంతాల్లో ఆనాడు దీనిని విజయవంతంగా అమలు చేశారు. ముఖ్యంగా మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించి చైతన్యవంతులను, మరోపక్క అక్రమంగా మద్యం తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలోనూ ఆనాటి ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించింది. అందుకే అప్పట్లో తాగుబోతులు అంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండకపోయేవి. ఎక్కడో రహస్యంగా మద్యం సేవించాలనుకున్నా, తాగి పదిమందిలోకి రావాలనుకున్నా భయపడేవారు. తాగుబోతులంటేనే ప్రజల్లో ఒకరకమైన హేయ భావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు విజయం సాధించారనే చెప్పొచ్చు.తాగుబోతులైన యువకులకు పెండ్లికావడం కూడా కష్టతరమైన పరిస్థితులు ఏర్పడ్డాయంటే ఆనాటి పాలకులు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు ఎంత త్రికరణశుద్ధిగా పనిచేశారో అర్థం చేసుకోవచ్చు. మద్యం రక్కసి రాష్ట్రాన్ని వదిలిపెట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.కానీ మారిన పరిస్థితులు,కలుషితమైన రాజకీయాలతో 1960ప్రాంతంలో నిషేధాన్ని అమలు చేయడం కష్టతరంగా పరిణమించింది. సారా తయారీదారులు కొందరు రాజకీయనాయకుల అండతో నిషేధానికి తూట్లు పొడవడం ప్రారంభించారు. మద్యనిషేధం వల్ల కోట్లాది రూపాయల ఆదాయం ప్రభుత్వం కోల్పోతుందని, దాన్ని ఎత్తివేయాలనే వాదన లేవదీశారు. దీనికితోడు అప్పట్లో తెలంగాణ ప్రాంతంలో నిషేధం అమలులో లేకపోవడం వల్ల ఆదాయం ఆనాడు యాభై కోట్ల రూపాయలకుపైగా ఉండడం ఒకే రాష్ట్రంలో ఒక దగ్గర నిషేధం, మరొక చోట నిషేధం లేకపోవడం వంటి కారణాలతో ఎన్నో తర్జనభర్జనల అనంతరం 1969 ప్రాంతంలో నిషేధానికి స్వస్తిపలికారు. దీంతో ఆనాడు రాష్ట్రప్రభుత్వం మద్యం

**ఒక్క మాట**

ద్వారా వంద కోట్లరూపాయల ఆదాయం సంపాదనతో ఆరంభమైంది. అప్పటి నుంచి అంచలంచెలుగా పెరుగుతూ వేలాది కోట్లకు చేరుకున్నది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోయింది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచిపనులు చేసినా, ఎంత డబ్బు వెదజల్లినా, సారా, మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒక దశలో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగిపోయింది.సారా రాజుల సామ్రాజ్యాలు ఏర్పడ్డాయి. ప్రైవేట్ సైన్యాలు ఏర్పాటుచేసుకున్నారు. వారి అనుమతి లేకుండా అక్రమంగా సారా అమ్మేవారిపై దాడులు చేయడం లాంటి కార్యక్రమాలు ఆరంభమయ్యాయి. మరోపక్క రాజకీయ నాయకులు మద్యనిషేధాన్ని ఒక ఆయుధంగా మార్చుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. అధికారపక్షాన్ని ఇరుకునపెట్టేందుకు మద్యాన్ని నిషేధించాలంటూ ఉద్యమాలు ప్రారంభించారు.వారే అధికారంలోకి రాగానే ఆ నినాదాన్ని పక్కకు పెట్టారు. 1990లో నెల్లూరు జిల్లాలో మద్యం బాధిత కుటుంబాలకు చెందిన మహిళలు ఉద్యమించారు. వీరికితోడుగా కొందరు అధికారులు ఆనాడు కీలక బాధ్యతల్లో ఉన్న రాష్ట్ర గవర్నర్, ఆయన సతీమణి లాంటి వారు కూడా మద్యానికి వ్యతిరేకంగా గళంవిప్పారు.తీవ్రతను గ్రహించిన ఆనాటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి 1994 ఏప్రిల్ ఒకటినసారాను నిషేధించి పాక్షికంగా నిషేధాన్ని అమలుకు శ్రీకారంచుట్టారు. కానీ అప్పటికే ఆరువందల కోట్ల రూపాయలకుపైగా ఆదాయం కోల్పోతుందని అధికారులు గగ్గోలు పెట్టారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉంటూ అధికార పీఠాన్ని అధిష్టించేందుకు ఆరాటపడుతున్న తెలుగుదేశాధీశుడు ఎన్టీరామారావు పాక్షిక నిషేధంతో ఆశించిన ఫలితాలు రావని సంపూర్ణ మద్యనిషేధమే సరైన మార్గమని పిలుపునిచ్చారు. అప్పటికే ఉద్యమిస్తున్న స్వచ్ఛంద సంస్థలతో గొంతు కలిపారు. ఆ ఎన్నికల్లో ఈ నినాదం తెలుగుదేశం పార్టీకి ఎంతో ఉపయోగపడింది. ప్రధానంగా మహిళలు ఆ మాటలు నమ్మి అఖండ మెజార్టీతో తెలుగుదేశాన్ని గద్దెనెక్కించారు. వేలాది మంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు అభిమానుల సమక్షంలో హైదరాబాద్ లోని లాల్‌బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ఎన్టీరామారావు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం సంపూర్ణ మద్యనిషేధం ప్రకటిస్తూ ఫైలుపై తొలి సంతకం చేశారు. దీంతో మద్యానికి, సారాకు రాష్ట్రంలో ముగింపు పలికినట్లేనని అందరూ సంతోషపడ్డారు.ఆ తర్వాత వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మద్యం అమ్మకానికి తెరతీసింది. చంద్రబాబును గద్దెదింపడానికి మళ్లీ కాంగ్రెస్‌నేతలు మద్యనిషేధాన్ని ఒక ఆయుధంగా వాడుకున్నారు. దశలవారీగా తగ్గిస్తామని వేదికలు ఎక్కి ఉపన్యాసాలు ఇచ్చారు. మేనిఫెస్టోలో కూడా చేర్చారు. కానీ అధికారంలోకి రాగానే ఆ హామీలన్నీ విస్మరించి మద్యం ఎలా అమ్మాలి? ఎలా ఆదాయాన్ని పెంచుకోవాలి? అనే మార్గాన్వేషణ చేసి అమ్మకాలకు తెరలేపారు. అప్పటి నుండి మద్యం అమ్మకానికి అదుపు లేకుండాపోయింది.రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా రెండు రాష్ట్రాలు పోటీపడి అమ్మకాలు సాగిస్తున్నాయి. ఆదాయం కోసమే ప్రభుత్వ దుకాణం తెరిపించి మద్యం 'సేవించండి ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చండి' అంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు నేడు నెలకొన్నాయి.అక్రమ సారాను నిరోధించలేక దానిస్థానంలో పేదలకు అందుబాటులో ఉండేవిధంగా చీప్‌లిక్కర్‌ను ప్రవేశపెట్టారు. రేపురాబోయే బడ్జెట్లోకూడా ఆయా రాష్ట్రప్రభుత్వాలు మద్యం ఆదాయం మీదనే భారీగా ఆశలు పెంచుకున్నట్లు తెలుస్తున్నది. ఒకప్పుడు ఎక్సైజ్ శాఖ అధికారులంటేనే గడగడలాడే ఈ అక్రమ సారా, మద్యం వ్యాపారులు ఇప్పుడు వారిని పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఒకపక్క లంచాలు, మరొకపక్క రాజకీయ ఒత్తిడులతో వానపాముల్లా కాలం గడుపుతున్నారు. అందుకు వీరిని నిందించేకంటే ఈ పాపానికి కారకులైన పాలకులను తప్పుపట్టాలి. ప్రజాసంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకునే నేతలు ఎన్ని లక్షల మంది నిరుపేద కుటుంబాలు ఈ మద్యం రక్కసికి బలైపోతున్నారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ప్రభుత్వాలు రూపొందించే మద్యం విధానాలు, అందువల్ల పెరుగుతున్న మద్యం ఆదాయం అంతిమంగా సమాజంపై అనేక రూపాల్లో దుష్ప్రభావం చూపుతున్నది. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైగింక వేధింపులు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. ఎనభై శాతం ప్రమాదాలకు మద్యంమత్తే కారణమని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఏదిఏమైనా పాలకులే పూనుకొని జనానికి మద్యం మత్తు ఎక్కించే ప్రయత్నాలు చేయడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ అందుకోసం మరొకపక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంక్షోభంలోకి నెట్టడం ఏమాత్రం సమంజసం కాదు.అంతేకాదు మహాత్ముడు చూపించిన బాటలోనే నడుస్తామని చెపుతూ ప్రతిఏడాది క్రమం తప్పకుండా జరుపుకొంటున్న జయంతి,వర్ధంతులకు అర్థం పర్థం ఉండదు. ●

# సామాజిక అసమానతలు తొలిగేదెలా?


ఐ.పి.రావు

ఎంతో అభివృద్ధి చెందుతుందని పలువురు అంటున్న ప్రస్తుత మన భారతదేశం నుంచి ప్రతి సంవత్సరం లక్షల మంది భారత పౌరసత్వం వదులుకుని, విదేశాల్లో స్థిరపడాలని ఎక్కువ ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా బాగా చదువుకున్న మేధావులు, డాక్టర్లు, ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు, వ్యాపారవేత్తలు ఉంటున్నారు. దీనికి ప్రధాన కారణం సమాజంలోఉన్న అసమానతలు, కులాలు, మతాలు, మూఢనమ్మకాలు, రాజకీయ నాయకుల తీర్పు, ప్రభుత్వాల విధానాలు, రకరకాల వివక్షతలు,అభద్రతాభావం, పన్నుపోటు, రెడ్ టేపిజంఇటువంటివి అన్నీ మేధోవలసలకు కారణంగా కనపడుతుంది. మనదేశంలో ఎంతో పేరుప్రఖ్యాతులు ఉన్న ఉన్నతపాఠశాలలో, యూనివర్సిటీల్లో చదువుకున్నవారు, మనదేశ ప్రజలకు, దేశాభివృద్ధికి తోడ్పడకుండా, ఇతరదేశాల్లో స్థిరపడటానికి కారణాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా విశ్లేషణచేయాలి. వారి తెలివితేటలు, నైపుణ్యాలు, సంపద భారత జిడిపికి చేదోడువాదోడుగా ఉండవలసి ఉన్నది. అటువంటి పరిస్థితి పోయి, ఇతర దేశాల జాతీయ ఉత్పత్తికి, ఉద్యోగ కల్పనకు పెరగడానికి కారణం అవుతున్న నేపథ్యంలో మనదేశాన్ని మేధావుల కొరత ఎన్నో ఏళ్లుగా వేధిస్తుందని గ్రహించాలి. ఒక్క 2021లోనే భారత పౌరసత్వం వదులుకున్నవారు 1,60,000 ఒక లక్ష అరవైవేల మందికాగా, ఈ సంఖ్య 2022లో మరింత పెరిగి 1,80,000 ఒక లక్ష యాభైవేల మంది అయ్యారు. భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో మనదేశంలో నైపుణ్యాలు లేని కొరత, మేధావుల కొరత, జాతీయ స్థూల ఉత్పత్తి (జిడిపి)కి తీవ్రమైన నష్టంవాటిల్లనుంది.ఇతర దేశాల్లో వయస్సు మల్లిన వారు అనగా వృద్ధజనాభా ఎక్కువగా ఉండుట వలనమనలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలనుంచి యువతులను, మేధావులను ఆకర్షిస్తూ ఆయాదేశాల్లో పౌరసత్వం ఇవ్వడానికి అనేకరాయితీలు ఇస్తున్నారు. అందుచేతనే మనదేశంలో ప్రతిభావంతులైన వారు ముఖ్యంగా డాక్టర్లు,ఇంజినీర్స్ విదేశీ వలసబాట పడుతున్నారు. ముఖ్యంగా ఇటలీ, జపాన్‌లో నేడు 23శాతం మంది 65 సంవత్సరాల వయసుపైబడిన వారు ఉండుటచే, సంతానోత్పత్తి తరుగుదల వలన ఇతర దేశాల యువతను, మేధావులను ఆకర్షిస్తూ వారి దేశాభివృద్ధికిచిత్తశుద్ధితో ముందుకుపోతున్నారు. ఆస్ట్రేలియా, ఇతర యూరోపియన్ దేశాల్లో కూడా వృద్ధ జనాభా పెరుగుదల వలన మనలాంటి దేశాల నుంచి యువతను ఆకట్టుకునేవిధంగా ఆయా ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగుతున్నాయి.మనదేశంలో ఉన్నరాజకీయ, సామాజిక, ఆర్థిక విధానాలు కూడా మనదేశ మేధావులు మనకు దూరంగా వెళ్లడానికి, మనదేశ పౌరసత్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉంటున్నారు.ఇకనైన ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. విద్య,వైద్యం, వాణిజ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మానవ వనరులు, మానవ సంపద సక్రమంగా వినియోగించుకోవాలని నిర్ణయాలు తీసుకోవడంవల్ల జిడిపి వృద్ధి చెందుతుంది.ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.అధిక ధరలు ద్రవ్యోల్బణం వంటివి కట్టడిచేయాలి. ముఖ్యంగా సామాజిక అసమానతలను పారద్రోలడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ●

# రోజులకే పరిమితమైన ముఖ్యమంత్రులు!

దాసరి ఆళ్వారస్వామి

ముఖ్యమంత్రి పదవీకాలం సహజంగా ఐదేళ్లు. ఎన్నికల అనంతరం శాసనసభా పక్షనేతగా నియమితులైన వ్యక్తి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడితే, మళ్లీ ఎన్నికల వరకూ ముఖ్యమంత్రిగా కొనసాగితే,మధ్యలో ఏ అడ్డంకులు, అవరోధాలు ఏర్పడకుండా ఉంటే అయిదేళ్ల పదవీకాలం పూర్తవుతుంది. అలా పదవీకాలం పూర్తి చేయకుండా మధ్యలో దిగిపోయే వారుంటారు. అందుకు అనేకానేక కారణాలుంటాయి. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడితే 16మంది ముఖ్యమంత్రులుగా కొనసాగారు. ఆ 16 మందిలో పూర్తికాలం(అయిదేళ్లు) పదవిలో కొనసాగింది ముగ్గురే.వారిలో ఒకరు నందమూరి తారక రామారావు, రెండవ వారు నారా చంద్రబాబునాయుడు, మూడవవారు డా.వై.యస్ రాజశేఖర్‌రెడ్డి.మిగిలిన 13మంది పూర్తికాలం పదవిలో కొనసాగలేకపోయారు.ఢిల్లీ అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రిపదవి నుంచి దిగిపోవలసి వచ్చేది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా నియమితులైన డా.నీలం సంజీవరెడ్డి పదవీకాలంమార్పులు అందుకు ప్రత్యక్ష సాక్ష్యం. ఆయన ఆ పదవిలో మూడుసార్లు కూర్చోవటం,దిగిపోవడం జరిగాయి. కాసు బ్రహ్మానందరెడ్డి కూడా మూడుసార్లు కూర్చోవటం, దిగిపోవడం జరిగాయి. ఇలా చీటికి మాటికి పదవుల మార్పిడి కాంగ్రెస్ పార్టీకి అలవాటనే అపఖ్యాతి మూటగట్టుకుంది. ప్రాంతీయ పార్టీ రూపకర్త నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా నియమితులు కావటానికి ఆస్కారం కల్పించింది.ఆయన్ని కూడా సజావుగా అయిదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగనివ్వకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు కల్పించిన చరిత్ర ఉంది. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ నుంచి 2004 వరకూ ఏఒక్కరూ అయిదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగిన దాఖలాలు రాష్ట్రంలో లేవు. 2004లో డా.వై.యస్ రాజశేఖర్‌రెడ్డి 2009లో పదవీకాలం అయిదేళ్లు పూర్తయిన తర్వాత కూడా రెండవసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఏ ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రిగా కొనసాగిన చరిత్ర నందమూరి తారక రామారావుదే. 1985-1989 మధ్యకాలంలో ఆయన నిర్విఘ్నంగా ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఆ తర్వాత 1995 నుంచి 2004 వరకూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగి అత్యధిక సంవత్సరాలు ఆ పదవిలో కొనసాగిన చరిత్ర సొంతం చేసుకున్నారు. ఇక అత్యల్ప కాలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన చరిత్ర నాదెండ్ల భాస్కరరావుది. ఆయన ఆ పదవిలో 16 ఆగస్టు 1984 నుంచి 16 సెప్టెంబరు 1984 వరకూ కొనసాగి 31 రోజుల ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచారు.ఇంత తక్కువ రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగింది నాదెండ్ల భాస్కరరావు అని ప్రజలు భ్రమ పడుతుంటారు. కాని ఆయన కన్నా తక్కువ రోజులు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పదవి వదులుకున్న వారు దేశంలో చాలా మంది ఉన్నారు. 2016లో హరీష్ రావత్



ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగాఎన్నికైన మరునాడే రాజీనామా చేయాల్సిన విపత్కర పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పదవిని చేపట్టిన మరునాడే ఆయన రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీ చరిత్రలో రికార్డు నెలకొల్పారు. అంతకుముందు 1998లో జగదంబికా పాల్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి, అక్కడి రాజకీయ పరిణామాల కారణంగా మరునాడే పదవి నుంచి దిగిపోకతప్పిందికాదు. కర్ణాటక తాజా మాజీ ముఖ్యమంత్రి వారిద్దరి తర్వాత స్థానంలో నిలిచారు. మూడవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన యడ్యూరప్ప ముఖ్యమంత్రి పదవీకాలం మూణాళ్ల ముచ్చటగా ముగిసిపోయింది. శాసనసభలో సంపూర్ణ మెజారిటీ లేకపోయినా కర్ణాటక గవర్నర్ యడ్యూరప్ప చేత ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు.రాష్ట్రంలో నిరసనవెల్లువలు సుప్రీంకోర్టును తాకాయి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 15 రోజుల బలపరీక్ష గడువు కుదించబడి, బలపరీక్ష కూడా ఎదుర్కోకుండానే ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేసిన యడ్యూరప్ప తక్కువ రోజుల ముఖ్యమంత్రుల జాబితాలో మూడవ వారిగా నిలిచారు.2007లో భారతీయ జనతాపార్టీతరపునే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన యడ్యూరప్ప కేవలం ఏడు రోజులు ముఖ్యమత్రిగా కొనసాగి రాజీనామా చేయక తప్పలేదు.1968లోకాంగ్రెస్ అభ్యర్థిగా బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులైన సతీష్ ప్రసాద్‌సింగ్‌అయిదు రోజులు,1990లో జనతాదళ్ అభ్యర్థిగా హరియానా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఓ.పి. చౌతాలా కూడా అయిదు రోజులే ముఖ్యమంత్రిగా కొనసాగారు. వీరి తర్వాత స్థానం నితీష్ కుమార్ ఆక్రమించారు.2000సంవత్సరంలో సమతాపార్టీ అభ్యర్థిగా బీహార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టింది కేవలంఎనిమిది రోజులు.1969లో కాంగ్రెస్‌పార్టీ తరపున బీహార్ ముఖ్యమంత్రిగా నియమితులైన బాలపాశవాన్ శాస్త్రి పదవీకాలం 13 రోజులు మాత్రమే. 1998లో కాంగ్రెస్ తరపున మేఘాలయరాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులైన యస్.సి మారన్ పదవీకాలం కూడా 13రోజులే.1991లోఎస్.జె.పి అభ్యర్థిగా హరియానాముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఓ.పి చౌతాలా పదవీకాలం 14 రోజులు. 2008లో కాంగ్రెస్ అభ్యర్థిగా మేఘాలయ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన డి.డి లపంగ్ పదవీకాలం 16 రోజులే. 1961లో కాంగ్రెస్ అభ్యర్థిగా బీహార్ ముఖ్యమంత్రిగా నియమి తులైన దీప్ నారాయణ్‌సింగ్ పదవీకాలం 18రోజులు.1983లోఎ.ఎల్.హెచ్.సి అభ్యర్థిగా మేఘాలయ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన బి.బి. లింగ్డో పదవీకాలం 30రోజులు.1968లోకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బీహార్ ముఖ్యమంత్రిగా నియమించబడిన బి.పి. మాండల్ పదవీకాలం 31రోజులే.1984లో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాదెండ్ల భాస్కరరావు పదవీకాలం 31రోజులే. ఇలాసుమారు 15 మందివరకూ రెండవ నెలలోకి ప్రవేశించకుండానే ముఖ్యమంత్రి పదవులకు రాజీనామా సమర్పించారు.రోజుల వ్యవధిలో పదవులకు రాజీనామా సమర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీవారు ఏడుగురు, బిజెపి వారు ఒకరు ఉన్నారు. తక్కువ రోజులకే ముఖ్యమంత్రులుగా రాజీనామా సమ ర్పించిన రాష్ట్రాలు బీహార్, మేఘాలయ ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ 17వ ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలుచేపట్టి మూడున్నరేళ్లుదాటింది. మిగిలిన కాలాన్ని పూర్తి చేస్తే అయిదేళ్లు పూర్తి చేసిన డా.వై.యస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత నాలుగవ ముఖ్యమంత్రిగా నిలుస్తారు. ●

# నేడు "నరసింహుని" సప్తవాహన సేవ



**మంగళగిరి, జనవరి 27, ప్రభాతవార్త :** స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో నేడు రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని నరసింహుని సప్తవాహన సేవ ఉత్సవం జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డి తెలిపారు. ఉదయం 6గంటలకు సూర్యప్రభ వాహనసేవతో ప్రారంభమై రాత్రి చంద్రప్రభ వాహనసేవతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఉదయం సూర్యప్రభ వాహనం, శేష వాహనం, గరుడవాహనం, హనుమంత వాహన సేవ, మధ్యాహ్నం 12గంటలకు చక్రస్నానం జరుగుతాయన్నారు. సాయంత్రం తిరిగి 4గంటల నుండి స్వామివారి కల్పవృక్ష వాహనం, రాజాధిరాజు వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం సేవతో ఉత్సవం ముగుస్తుందన్నారు. స్వామివారు ఆయా వాహనాలపై దేవస్థానం వద్దనుండి మిద్దెసెంటర్ వరకు పురవీధుల్లో జరిగే గ్రామోత్సవంలో భక్తులకు దర్శనం ఇస్తారన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈవో విజ్ఞప్తిచేశారు.

# ఎన్నారై హాస్పటల్ సర్జరీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మూడురోజుల వర్క్‌షాప్

**మంగళగిరి, జనవరి 27, ప్రభాతవార్త :** మంగళగిరి ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో జనరల్ సర్జరీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సర్జికల్ స్కిల్ ల్యాబ్‌లో హాండ్స్ ఆన్ అప్పర్ గ్యాస్ట్రో ఇంటెస్టైనల్ ఎండోస్కోపి మూడు రోజుల వర్క్‌షాప్ ప్రారంభమైంది. సీనియర్ వైద్యులు ఎండోస్కోపి యొక్క ప్రాముఖ్యతను పిజీ విద్యార్థులకు తెలిపారు. గతేడాది నుండి ఈ వర్క్‌షాప్ జరుపుతున్నారని, రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి కేవలం ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో మాత్రమే ఈ హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ వర్క్‌షాప్స్ జరుగుతున్నాయని తెలిపారు. పిగ్ స్టమక్ మోడల్స్ మీద విద్యార్థులకు అవగాహన కల్పించి, సీనియర్ వైద్యుల పర్యవేక్షణలో వాటి పనితీరును ప్రాక్టికల్‌గా చేపించారు. కార్యక్రమానికి ఒలింపస్ కంపెనీ వారు సాంకేతిక సహకారం అందించారు. కార్యక్రమంలో హెచ్ఓడి డాక్టర్ శివశంకర్, డాక్టర్ సుష్మ డాక్టర్ అనురూప్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ మల్లికార్జునరెడ్డి, డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర మోయిన్, డాక్టర్ దివాకర్‌రెడ్డి, డాక్టర్ పవన్ అడ్డాల మరియు పిజీ విద్యార్థులు పాల్గొన్నారు.



# నారా లోకేష్ సహకారంతో తోపుడు బండి అందజేత

**తాడేపల్లి, జనవరి 27, ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో తాడేపల్లి పట్టణ టిడిపి అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 15వ వార్డుకు చెందిన తాడిబోయిన వెంకటేశ్వరరావు తోపుడు బండి కావాలని అర్జి పెట్టుకుంటే నారా లోకేష్ పంపిన తోపుడు బండిని అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ మాట్లాడుతూ నారా లోకేష్‌బాబు నాయకత్వంలో అందరూ సమిష్టిగా పని చేయాలన్నారు. వచ్చే ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపు టిడిపి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి తాడేపల్లి పట్టణ ఉపాధ్యక్షులు సిహెచ్ శివుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, పార్లమెంట్ బిసి సెల్ అధికార ప్రతినిధి ఢిల్లీ రామారావు, మంగళగిరి నియోజకవర్గ తెలుగురైతు ఉపాధ్యక్షులు బి.శ్రీనివాస్‌రెడ్డి, మంగళగిరి నియోజకవర్గ మైనార్టీ కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌వలీ, పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ, నియోజకవర్గం అంగన్‌వాడీ కార్యదర్శి గడ్డం శివమ్మ, యువత నాయకులు తాడిబోయిన గోపి, తదితరులు పాల్గొన్నారు.



# లోకేష్ యువగళం...తొలిరోజు పాదయాత్రలో కిరణ్ చంద్

**మంగళగిరి, జనవరి 27, ప్రభాతవార్త :** నారా లోకేష్ యువగళం తొలిరోజు పాదయాత్రలో రాష్ట్ర తెలుగు యువత సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్ పాల్గొన్నారు. అలాగే మంగళగిరి నియోజకవర్గ



తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త.. నందం అబద్దయ్య, పోతినేని శ్రీనివాసరావు, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, గోసాల రాఘవ, దీవి లక్ష్మీ, తోకల బాలాజీ, దివి పిచ్చయ్య, కంతేటి వెంకటేశ్వరరావు, మన్నవ రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొని నారా లోకేష్ పాదయాత్రకు మద్దతుగా నిలిచారు.

# నకరికల్లులో రోడ్డు భద్రతా వారోత్సవాలు

**నకరికల్లు, జనవరి 27 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నకరికల్లులో రోడ్డు భద్రతా వారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. సి.ఐ. ఉమేష్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రోడ్డు భద్రత కొరకు నిబంధనలు ఖచ్చితంగా



పాటించాలని, వాహనం నడిపే వ్యక్తితో పాటు వాహనానికి ఇన్సూరెన్స్ తప్పక ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలపై వెళ్ళే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్.ఐ. సురేష్ మాట్లాడుతూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. వాహనాలు నడిపే వారు ఇంటి వద్ద తమ కుటుంబసభ్యులు తమ కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు పెట్టుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల వలన ప్రతి ఏడాది వేల సంఖ్యలో కుటుంబాలు వీధిన పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వాహనదారులకు పలు సూచనలు చేశారు.

# ఆక్రమణల తొలగింపుకు పోలీసులకు కమిషనర్ లేఖ

**నరసరావుపేట, జనవరి 27 ప్రభాతవార్త :** పురపాలక సంఘ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఉన్న భూమిని అనధికారికంగా అనుభవిస్తున్నటువంటి నివాసితులను, వ్యాపారులను తొలగించేందుకు మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర శుక్రవారం పోలీస్ అధికారులకు లేఖ రాశారు. లేఖకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పురపాలక సంఘ భూమిని అనధికారికంగా ఆక్రమణ చేశారని ఆయన తెలిపారు. ఆక్రమణలు తొలగించే సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్‌శాఖ అధికారులను కమిషనర్ కోరారు. ఎన్నిమార్లు అధికారులు, సిబ్బంది ఆక్రమణలు నిలుపుదల చేయాలని, అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించినా వినిపించుకోకపోవడంతో ఆక్రమణలు తొలగించాల్సి వస్తుందని ఈ సందర్భంగా కమిషనర్ రవీంద్ర తెలియజేశారు.

# విజయవాడ వార్త

# డయల్ యువర్ పోలీస్ కమీషనర్‌కు 9 ఫిర్యాదులు

**విజయవాడ క్రైం, జనవరి 27, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం నిమిత్తం ప్రతి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ పోలీస్ కమీషనర కార్యక్రమంలో సిపి క్రాంతి రాణా టాటా ప్రజల నుండి ఫోన్ ద్వారా 9 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ట్రాఫిక్ సమస్యల గురించి, అసాంఘిక శక్తుల గురించి, కుటుంబ కలహాల గురించి, ఆర్థిక నేరాల గురించి, స్థలం తగాదాల గురించి కాల్స్‌ను ఆయన అందుకుని, సంబంధిత స్టేషన్ అధికారులతో మాట్లాడారు. చట్ట పరిధిలో వాటిని పరిష్కరించమని ఆదేశాలు జారీ చేశారు.

**పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో 36 ఫిర్యాదులు**

పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిపి క్రాంతి రాణాటాటా పోలీసు సిబ్బంది నుండి 36 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో బదిలీలు, సర్వీసుకు సంబంధించిన సమస్యలను ఆయన సిబ్బంది నుండి స్వయంగా విని వాటిని సత్వరంగా పరిష్కరించమని సంబంధిత సిబ్బందికి ఆదేశాలిచ్చారు.

# గోపాలపురంలో కృష్ణాజలాలు సరఫరా..

## కిడ్నీ బాధితులకు ఊరట

**ఎ కొండూరు, జనవరి 27, ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిది సహకారంతో గోపాలపురం గ్రామాల్లో కిడ్నీ ప్రభావిత



ప్రాంతాలకు కృష్ణాజలాలు సరఫరాకు ఆర్.డబ్లు .ఎస్ అధికారులు సింటెక్ ట్యాంకులను ఏర్పాటుతో ఊరట కలిగించారు. మైలవరం నియోజకవర్గం రెడ్డి గూడెం మండలం కుదప గ్రామంలో ఉన్నా కృష్ణా జలాల సంప్‌వెల్ నుండి ఈ జాలలను ట్రాక్టర్లపై ట్యాంకర్లు ఏర్పాటు చేసి ఆ నీటిని గిరిజన తండాల్లో సింటెక్ ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తున్నారు. గోపాలపురం గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేసిన సింటెక్ ట్యాంకులను సర్పంచ్ కోలా శ్రీను, మాజీ ఉప సర్పంచ్ వైసిపి నాయకుడు భూక్యా శ్రీను, మండల వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు మూడు రవి, ఎంపిటిసి మెంబర్ ఎ.జానకి పాల్గొని ట్యాంక్‌లను ప్రారంభించి ప్రజలకు (గిరిజన లంబాడాలకు) కృష్ణాజలాల సరఫరాను ప్రారంభించారు. కృష్ణాజలాలు సరఫరా చేస్తున్నందుకు గిరిజనులు ఎమ్మెల్యే రక్షణనిధికి కృతజ్ఞతలు తెలిపారు.

# కార్పోరేషన్ల పేరిట వైకాపా అన్ని కులాలను వంచించింది

## జనసేన పార్టీ పిఎసి ఛైర్మన్ మనోహర్

**తెనాలి, జనవరి 27, ప్రభాత వార్త :** కార్పోరేషన్ల పేరిట కులాలను విడదీసి వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాలను వంచిందని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కళ్ళు గీత కార్పోరేషన్ల రద్దు చేసి కల్లుగీత కార్మికుల సంక్షేమానికి తూట్లు పొడిచిందన్నారు. కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్దిగా జనసేన పార్టీ కృషి చేస్తుందన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కల్లుగీత



వృత్తిదారులు పడుతున్న ఇబ్బందులు ఆయన వివరించారు. కల్లుగీత వృత్తిదారుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన గీత కార్పోరేషన్ల రద్దు, రూ.500కోట్ల నిధులు కేటాయింపు లేకపోవడం ప్రాంతాల వారీగా మూడు నీరా ప్రాజెక్టులు ఏర్పాటు చేయకపోవడం, చెట్లు పెంచేందుకు మండలాల వారీగా స్థలాలు కేటాయింపుతో చెట్ల మీద నుంచి పడిపోయిన వారికి పరిహారం చెల్లించకపోవడం లాంటి సమస్యలను మనోహర్ దృష్టికి తీసుకువెళ్ళారు. గీత కార్మికుల సమస్యలపై చర్చించేందుకు త్వరలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా మనోహర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కల్లుగీత వృత్తిదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిల్లపల్లి నరసింహారావు ఆధ్వర్యంలో సంఘం నాయకులు కంచర్ల వెంకటేశ్వరరావు, పరిశ శ్రీనివాసరావు, మందా రామకృష్ణ, మురాల తిరుపతిరావు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు విద్యార్థులకు అత్యుత్తమ సేవలు

## - ఆరోగ్య సంరక్షణలో భాగంగా కంజెన్ వాటర్- ఆల్కలైన్ వాటర్‌ప్లాంట్ ప్రారంభించిన వీసి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి27, ప్రభాతవార్త:** విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించేక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో కంజెన్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం వీసి ఆచార్య పి.రాజశేఖర్ ప్రారంభించారు. ఈ వాటర్‌ద్వారా ఊబకాయం తగ్గడం, పిహెచ్ బ్యాలెన్స్, ఎముకల పుష్టి, హైడ్రేషన్, గుండె ఆరోగ్యం, శక్తి, బ్రెయిన్, శరీరంలో ఆక్సిజన్ శాతం పెరగటం వంటి ఎన్నో ప్రయోజనకరమైన ఉపయోగాలుంటాయి. విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యం కల్పిస్తుంది. ఈ సందర్భంగా వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాలుగా మంచి చేయాలనే ఉద్దేశ్యంతో వర్సిటీ పనిచేస్తుందన్నారు. బోధన, పరిశోధన, క్రీడా, సాంస్కృతిక రంగాలలో ఉన్నతస్థితికి చేరుకునే విద్యార్థులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన తాగునీరు అందించేందుకు కంజెన్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేశామన్నారు. ఈ తాగునీటితో విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్లాంట్‌కు సంబందించిన వివరాలను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంకణాల సుబ్బారావు మాట్లాడుతూ రూ.4లక్షల (యూనిట్)ఖర్చుతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. బాలుర వసతిగృహాల్లోని శాతవాహనలో సైంట్రలైజ్డ్ సిస్టం ఏర్పాటుచేశామన్నారు. బాలుర వసతిగృహాలన్నింటికి ఈ తాగునీరు అందుబాటులో ఉంటుందన్నారు. గంటకు 300లీ. సామర్థ్యంతో ఈ ప్లాంట్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఓఎస్‌డి ఆచార్య సునీతలు ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ వార్డెన్ ఆచార్య నాగరాజు, అడిషినల్ వార్డెన్ బాలమురళి, రవిశంకర్ రెడ్డి, ఇంజనీర్ కుమార్‌రాజా, సిబ్బంది వనమా రవిబాబు, ఇతర వార్డెన్‌లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసమే విజయ సోపానం

**విజయవాడ, జనవరి 27, ప్రభాతవార్త :** ఎన్ని కష్టాలు, అడ్డంకులు ఎదురైనా విద్యార్థులు ఆత్మ విశ్వాసాన్ని ఆయుధంగా చేసుకొని శ్రమించాలని, అప్పుడే వారు కోరుకున్న లక్ష్యాన్ని సాధించడం సాధ్యమవుతుందని భౌతిక శాస్త్ర ఆచార్యులు ఉపద్రష్ట లక్ష్మణ సూరి అన్నారు. గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి



సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు

జీవితంలో కీలకమైన విద్యార్థి దశలో తలిదండ్రుల ఆశలకు అనుగుణంగా విద్యార్థులు కూడా మారుతున్న సాంకేతిక విజ్ఞానానికి అనుగుణంగా తల్లిదండ్రుల కలలు నెరవేర్చేందుకు క్షణంక్షణం విద్యార్థులు శ్రమించాలన్నారు. అనంతరం పాఠశాల కమిటీ అధ్యక్షులు చిట్టూరి ఆనంద రామ సుధాకర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో పాటు నైతికంగా, శారీరకంగా విద్యార్థులు ఉన్నతస్థాయి సాధించేందుకు తమ పాఠశాల ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అనంతరం ఎస్‌కెపివి హిందూ హైస్కూలు కమిటీ ఉపాధ్యక్షులు, గ్రంధి విశ్వనాథ్, కమిటీ జనరల్ సెక్రటరీ గోపిశెట్టి మల్లయ్య, సెక్రటరీ డాక్టర్ సామ మణికంఠ, కోశాధికారి గోళ్ల బాబా విజయ్ కుమార్, పాఠశాల విద్యా సలహాదారులు కావూరి ఓంకార నరసింహం'లు ప్రసంగిస్తూ సమాజంలో విద్యతో పాటు క్రీడలు, కళలపై కూడా పట్టు సాధించాలని, సమాజం పట్ల బాధ్యత నిర్వహించేందుకు తమ పాఠశాల కట్టుబడి అన్ని రకాలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. అనంతర ప్రిన్సిపాల్ సుధారాణి వార్షిక నివేదిక సమర్పించారు. ఆక్రమంలో వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందచేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

# వివిధ శాఖల సమన్వయంతో ఉత్సవాలు జయప్రదం చేయండి

**విజయవాడ, జనవరి 27, ప్రభాతవార్త :**

ఫిబ్రవరి 9, 10, 11 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించే గుణదల మేరిమాత ఉత్సవాల్లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సబ్ కలెక్టర్ అదితిసింగ్ సూచించారు. శుక్రవారం తిరునాళ్ల ఏర్పాట్లపై గుణదలమాత కాన్ఫరెన్స్ హాల్లో వివిధ ప్రభుత్వ



శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీరు, శానిటేషన్, ఇంజనీరింగ్, వైద్య, పోలీసు, విఎంసి, విద్యుత్, రెవిన్యూ తదితర శాఖల అధికారులు తిరునాళ్ల కమిటీ సభ్యులతో కలిసి సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. విజయవాడ సెంట్రల్ ఏసిపి ఖాదర్‌బాషా మాట్లాడుతూ మూడు రోజుల పాటు రద్దీ దృష్ట్యా ఎక్కడెక్కడ బారికేట్లు ఏర్పాటు చేయాలో ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. మొబైల్ టాయిలెట్ కూడా ఏర్పాటు విఎంసి అధికారులను కోరారు. కతోలిక పీఠ మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, గుణదల మాత పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజులు మాట్లాడుతూ సుమారు 10లక్షల మంది మేరిమాతను భక్తులు దర్శించుకుంటారన్నారు. కార్యక్రమంలో ప్రొకెయిటర్ పాదర్ బి.ఆనంద్ వికార్ జనరల్ ఫాదర్ ఎం.గాబ్రియేలు, ఎన్ఎస్‌సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్‌రాజు, ఈడి ఫాధర్ కొలకాని మరియన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎఎంటికె దర్బార్‌లో అంగరంగ వైభవంగా హిందు సాంప్రదాయ పెళ్లి

**ఎ కొండూరు, జనవరి 27, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా, తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్‌లో నఖీబుల్ ఔలియా హుజూర్ హజరత్ సూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా వారి దివ్య ఆశీస్సులతో హిందూ సాంప్రదాయ ప్రకారం దర్బార్ పీఠాధిపతి మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ ఆధ్వర్యంలో ఒక జంటకు అంగరంగ వైభవంగా జరిపారు. పల్నాడు జిల్లా ఈపూరు గ్రామానికి చెందిన చొప్పరపు మల్లికార్జునరావు కుమార్తె పావని లక్ష్మీ తిరుపతమ్మను గుంటూరు జిల్లా పెద్ద కాకాని మండలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన పోతుకంటి తాజ్‌కిరణ్‌తో బంధుమిత్ర సమేతంగా దర్బార్‌కు వచ్చి బాబా మహాదివ్య సమాధిని సందర్శించి, అనంతరం పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దల సమక్షంలో పూజారి మంత్రాల నడుమ వరుడితో వధువుకు తాళి కట్టించి పెళ్లి జరిపించారు. అనంతరం పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ నూతన వధూవరులు నిండు నూరేళ్ల ఆయుషుతో, అష్టఐశ్వర్యాలతో ప్రేమ, శాంతి యుత సహజీవనంతో జీవనం కొనసాగించాలని ఆశీర్వదించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తు నిపుణులు జాఫర్ షరీఫ్, బొగ్దాద్, తాజ్ ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దర్బార్‌లో లంచ్ ఏర్పాటు చేశారు.



# జగనన్న గోరుముద్ద మెనూ ప్రకారం అమలు చేయాలి

## సర్పంచ్ తేళ్లూరి సురేష్ వినతి

**ఎ కొండూరు, జనవరి 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కోడూరు జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద (మధ్యాహ్న భోజన) పథకాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ తేళ్లూరి సురేష్ శుక్రవారం



ఆకస్మికంగా హైస్కూల్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ సిఎం జగనన్న విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యాభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్‌కు నాడు, నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, జగనన్న గోరు ముద్ద పథకంలో అనేక మార్పులతో నాణ్యతా ప్రమాణాలతో కూడిన మధ్యాహ్న భోజనంలో మెనూలో మార్పులు తెచ్చి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంతో పాటు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనని, గురువులు అంకితబావంతో పని చేయాలని సర్పంచ్ సురేష్ కోరారు. హైస్కూల్ హెచ్ఎమ్ శ్రీనివాస్, కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు

**కొల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త :** యువగళం పేరుతో టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న పాదయాత్రకు సంఘీభావంగా శుక్రవారం రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి కనగాల మధుసూధనప్రసాద్ ఆధ్వర్యంలో కొల్లూరు విష్ణాలయం వీధిలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం దగ్గర వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీ లక్ష్మీగణపతి రుద్ర సహిత చండీహోమం జరిపించారు. ఈ సందర్భంగా కనగాల మధుసూధనప్రసాద్ మాట్లాడుతూ సుమారు 4 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో కొనసాగుతున్న ఈ



దుర్మార్గపు పాలనను అంతమొందించి ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు, రైతులు, కార్మికులు, కర్షకులు అందరూ పడుతున్న కష్టాలనుంచి విముక్తి చేయటం కోసం యువగళం పేరుతో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర దిగ్విజయంగా పూర్తికావాలని కోరుకుంటూ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానంనందు శ్రీలక్ష్మీగణపతి రుద్రసహిత చండీహోమం జరిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, తూనుగుంట్ల సాయిబాబు, ఎస్ రాఘవరావు, ధూళిపూడి కృష్ణ, ఎం హనుమంతరావు, తోట సాంబశివరావు, దొడ్డపనేని రమేష్, సురేష్, కుటుంబరావు, సజ్జా శ్రీధర్, జ్ఞానేశ్వరి, కంభం రమేష్, అబ్రహం, కృష్ణారావు, రాంబాబు, రత్నబాబు, గుత్తికొండ లక్ష్మీజ్ఞానానంద, కన్నెగంటి సురేష్, బట్టు మల్లికార్జున, వేజండ్ల సతీష్, రాయనప్రసాద్, గొట్టిపాటి భానుగంగాధర్, షేక్ హనీఫ్, భట్టిప్రోలు యేబు, కోడాలి వెంకట్రావు, వేములపిల జగన్నాధం, తాతాజీ, రావుల రమేష్, సుగ్గన నాగబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై అవగాహన సదస్సు

**కొల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త:** రైతులకు చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల వ్యవసాయఅధికారి ఆర్ వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని అనంతవరం గ్రామంలో రైతు భరోసా కేంద్రంనందు అంతర్జాతీయ చిరుధాన్యాల అవగాహన సదస్సులో రేపల్లె ఎడిఎ ఎస్‌కెహెచ్‌హుస్సేన్ మాట్లాడుతూ చిరుధాన్యాలైన రాగి, సజ్జ, జొన్నలు, కొర్రలు, వాటి యొక్క ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. వాటిని కుటుంబ అవసరాలకు ఉపయోగించుకుని తమ ఆరోగ్యమును కాపాడుకోవాలని అన్నారు. అధిక మొత్తంలో చిరుధాన్యాలను పండించుకుంటే రైతులకు బహిరంగ మార్కెట్‌నందు మంచి ధర లభిస్తుందని దాని ద్వారా రైతులు ఆర్థికంగా లబ్ది పొందవచ్చని ఎడిఎ వివరించారు. ఈ కార్యక్రమంలో విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణ తప్పనిసరి

**తెనాలి, జనవరి 27, ప్రభాత వార్త :** రోజు రోజుకు పెరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని వాహనదారులు తమకు రక్షణ కవచంగా ఉండే హెల్మెట్‌ను తప్పని సరిగా ధరించాలని తెనాలి ఒన్‌టౌన్ సిఐ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక మార్కెట్ సెంటర్‌లో ట్రాఫిక్ ఎస్ఐ జోగి శ్రీనివాస్‌తో కలసి ఆయన వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్య గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మానవ జీవితం అత్యంత విలువైనదని, అజాగ్రత్తగా రెప్పపాటులో ప్రమాదాలు జరిగి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోతాయని, ఇందు వల్ల కుటుంబాలు వీధిన పడతాయని, ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొనేందుకు హెల్మెట్ ధారణ చేయడం వల్ల అధి రక్షణ కవచంగా ఉపయోగపడుతుందని, ప్రాణహాని ఉందని అన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు.

## ఎమ్మెల్యేకి 3టౌన్ ఎస్ఐ పుష్పగుచ్ఛం

**తెనాలి, జనవరి 27, ప్రభాత వార్త :** మూడవ పట్టణ ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా శుక్రవారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌ను కలసి పుష్పగుచ్ఛం అందించారు.

## 29న దాసరి కిరణ్‌కుమార్‌కు సత్కారం

**తెనాలి, జనవరి 27, ప్రభాత వార్త :** టిటిడి బోర్డు మెంబర్ దాసరి కిరణ్‌కుమార్‌కు దాసరి కిరణ్‌కుమార్ మిత్ర మండలి ఆధ్వర్యంలో సత్కారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ప్రకటించారు. రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం 6గంటలకు



నిర్వహించే ఈ సత్కార కార్యక్రమానికి మచిలీపట్నం ఎంపి బాలశౌరి హాజరవుతారని వారు తెలిపారు. తొలుత బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అక్కిదాసు కిరణ్‌కుమార్, కుర్రా శ్రీనివాసరావు, షేక్ మీరావలి, కఠారి హరీష్, కుక్కల ముక్తేశ్వరరావు, ఎన్ఆర్‌కె శర్మ, రెడ్రౌతు బాలరాజు, పఠాన్ బడే, రాజశేఖర్, దుర్గాప్రసాద్, షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సాంఘీక నాటక కళాకారుడు కొత్తపల్లిరాజుకు సత్కారం

**తెనాలి, జనవరి 27, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలిలోని పెమ్మసాని ధియేటర్‌లో సంవత్సరం పాటు జరుగనున్న ఎన్టీఆర్ ఉచిత సినిమా ప్రదర్శనలో భాగంగా శుక్రవారం బండరాముడు చిత్రం ప్రదర్శింపబడినది. ప్రేక్షకులు షుమారు 300మందికి పైగానే హాజరయ్యారు. శత జ యంతి సత్కారాల పండుగ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సాంఘీక నాటక



కళాకారుడు కొత్తపల్లి రాజును ధియేటర్ కమిటీ వారి ఆధ్వర్యంలో అంగలకుదురు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జాలాది వెంకటేశ్వరరావు, కొత్తపల్లి చౌడేశ్వరరావు, శ్రీపాది రాజేష్, పి.వెంకట్రావు, పాపోలు శ్రీనివాసరావు, ఉరిటి శ్రీనివాసరావు, కనగాల సాంబశివరావు, కనగాల శ్రీనివాసరావులు సత్కరించారు. కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, సోమరవపు సాంబశివరావు, దేవరపల్లి భవాని, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, నల్లూరి శ్రీనివాస్, లక్కరాజు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటి జమున మృతికి సంతాపం

**తెనాలి, జనవరి 27, ప్రభాత వార్త :** హైదరాబాద్‌లో మరణించిన ప్రముఖ సినీ నటి జమున మృతికి ప్రముఖ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ బాల సాహితీవేత్త సంతాపం తెలియజేశారు. పలుమార్లు తెనాలి వచ్చిన సందర్భంగా ఆమె పరిచాయన్ని గుర్తు చేసుకున్నారు. 2009నవంబర్‌లో తెనాలిలో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఆ సమయంలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు హకీంజాని ప్రెస్ పీ ఆర్వోగా వ్యవహరించారు. అంతర్జాతీయ చలన చిత్రోత్సవ వేడుకలోలన ఆమెకు తీసిన ఫోటోలు, డివిడిని మరో సందర్భంలో హకీంజాని స్వయంగా జమునకు అందజేయగా ఆమె చాలా సంతోషించినట్లు తెలిపారు. హకీంజాని బాలల కోసం రచించిన



మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ సంక్షిప్త జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిభక్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి నాదెండ్ల మనోహర్‌తో కలసి జమున 2009లో ఆవిష్కరించారు. ఇంకొక సందర్భంలో గుంటూరులో జరిగిన ఒక కార్యక్రమంలో గురుప్రసాద్ కల్చరల్ ఫౌండేషన్, యువ కళావాహిని సంయుక్తంగా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ రంగాల ప్రముఖులు చిరునామాలతో రూపొందించిన మీడియా డైరెక్టర్‌ను జమున చేతుల మీదుగా హకీంజాని అందుకున్నారు. హకీంజాని జమున ఇచ్చిన ఇంటర్వ్యూ విశేషాలను ఒక ఆదివారం అనుబంధంలో రెండు పేజీలు ప్రచురించారు. కళామ్మతల్లి ముద్దబిడ్డ, కళాభారతి, జమున ఆత్మకు శాంతి చేకూరాలని హకీంజాని సంతాపం ప్రకటించారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## చిరుధాన్యాలతో సంపూర్ణమైన ఆరోగ్యం

-కృషి విజ్ఞానం కేంద్రం శాస్త్రవేత్త గంగా భవాని

**పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త:** చిరు ధాన్యాల వాడకం ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చని గుంటూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు గంగాభవాని, దీప సూచించారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో జరిగిన చిరు ధాన్యాల వాడకం గురించి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ చిరు ధాన్యాల సాగు సులభతరమని వివరించారు. పెట్టుబడి తక్కువ, పర్యావరణ కాలుష్యరహితమని రైతులకు వివరించారు. చిరు దాన్యాలైన జొన్న, సజ్జ, రాగి, కొర్రలు, అండ కొర్రలు, వరిగలు ఊరలు, సామలు



తదితరాలను సాగు చేయడానికి రైతులు సుముఖంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ సలహా మండలి మండలాధ్యక్షుడు లంకపోతు పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు కొంత వరకు రాగిజావ, రాగి లడ్డు, సజ్జ బూరెలు వాడుతున్నారన్నారు. మిగిలిన జొన్న, కొర్రలు కూడా వాడడం మంచిదన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ఎడిఎ తిరుమలాదేవి మాట్లాడుతూ 2023సంవత్సరాన్ని కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంగా నిర్ణయించి, ప్రతి నెలా వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అనంతరం చిరు ధాన్యాలను రైతులకు చూపించి వాటిని గురించి వివరించారు. మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, వెల్లలూరు, బ్రాహ్మణకోడూరు వ్యవసాయ సహాయకులు వై.అశ్విని, సిహెచ్ సరిత, రైతులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయునికి అత్యుత్తమ సేవా పురస్కారం

**పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీరామా పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకుమాను లాజరుబాబుకు అత్యుత్తమ సేవా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో లాజర్‌బాబుకు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించి, అభినందలు తెలిపారు. గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ చేతుల



మీదుగా అవార్డును అందుకొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి లాజర్‌బాబు విద్యార్థుల విద్యాభ్యాసానికి హితోధికంగా పనిచేస్తున్నారు. తోటి ఉపాధ్యాయులతో కూడా పనిచేయిస్తూ పాఠశాల భివృద్ధిలో తనదైన ముద్ర వేసుకొన్నారు. విద్యార్థులను చదువులోనే కాకుండా క్రీడలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి కార్యక్రమాల్లో తీర్చిదిద్దుతూ మంచి ప్రధానోపాధ్యాయుడిగా ప్రజల్లో పేరు తెచ్చుకొన్నారు. జనవరి ఒకటి నుంచి 15వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన స్కౌట్స్ అండ్ గైడ్స్ జంబోరిలో పాల్గొనే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దారు. ఐదుగురు విద్యార్థులు ఈ మీట్‌లో పాల్గొనడం పాఠశాలకు గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. అనంతరం లాజర్‌బాబును దుశ్శాలువాతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మహమ్మద్ కుర్షీద్, సిహెచ్ నాగశ్రీనివాసరావు, సయ్యద్ చాంద్ బాషా, రాజేష్‌బాబు, వి.మురళీకృష్ణ, షేక్ మౌలాలి, ఎంవి గౌతమ్, వి.శ్రీనివాసరావు,యన్.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకుల భద్రతే ధ్యేయం

**పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త:** ప్రయాణీకుల భద్రతే ధ్యేయంగా ఆర్టీసి ఉద్యోగులు పనిచేయాలని ఫైర్ ఆఫీసర్ ప్రసాదరావు సూచించారు. స్థానిక ఆర్టీసి డిపోలో శుక్రవారం రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రసాదరావు



మాట్లాడుతూ డ్రైవర్లు ప్రయాణీకుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వాహనాన్ని నడపాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాన్ని నడపాలని సూచించారు. ఆర్టీసి ప్రజా రవాణా సంస్థ అని, సురక్షితంగా ప్రయాణీలను వారి వారి గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిపో మేనేజర్ తోట శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టీసి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంచేందుకే ప్రతి సంవత్సరం రోడ్డు భద్రతా వారోత్సవాలని నిర్వహిస్తుందన్నారు. ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంతోపాటు కెఎంపిఎల్ పెంచే విధంగా కూడా డ్రైవర్లు మెలకువలు తెలుసుకొని వాహనాన్ని నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్యారేజి సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, గ్యారేజి ట్రాఫిక్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం కావాలి

**పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త:** టిడిపి యువత నేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఐలాండ్ సెంటర్లోని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువనేత లోకేష్‌కు ఆశీస్సులు అందించాలని ఎన్టీఆర్‌ను ప్రార్థించారు. నాలుగు వందల రోజులు నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకొనేందుకు



లోకేష్‌బాబుకు ఆ భగవంతుడు శక్తినివ్వాలని ప్రార్ధించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే ఈ పాదయాత్ర ద్విగ్విజయంగా ప్రారంభమైందని, అదే విధంగా ఆసాంతం పూర్తయ్యే విధంగా ప్రజలంతా ఆశీస్సులు అందించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, లక్ష్మీనారాయణచౌదరి, నన్నపనేని ప్రభాకరరావు, చెన్నుపాటి భాస్కర్, ఆరె వరప్రసాద్, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, పిన్నమనేని కోటేశ్వరరావు, షేక్ జాని, అనిశెట్టి వీరబాబు పాల్గొన్నారు.

## ప్రతిభకు పురస్కారం

**పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త:** విధుల్లో ప్రతిభ కనబరచిన వారికి అవార్డులు వాటంతటవే వస్తాయనడానికి నిదర్శనం మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ జిల్లాలోని వివిధ శాఖల్లో అత్యంత ప్రతిభ కనబరచినవారికి ఉత్తమ ప్రతిభా అవార్డులను అందజేశారు. అందులో భాగంగా పొన్నూరు మునిసిపల్ కమిషనర్ నలమలపురాధ పురపాలక



సంఘాభివృద్ధిలో తనదైన శైలిలో దూసుకుపోతున్న నేపథ్యంలో సేవలను గుర్తించిన కలెక్టర్ ఉత్తమ ప్రతిభా అవార్డును అందజేశారు. అవార్డు అందుకొన్న మునిసిపల్ కమిషనర్‌ను కార్యాలయ సిబ్బంది, పలువురు పురప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

## విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

**బాపట్ల, జనవరి27, ప్రభాతవార్త :** జిల్లాలో ని పోలీసు స్టేషన్‌లలో విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, గంజాయి ఇతర మత్తు పదార్ధాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ

**-గంజాయి ఇతర మత్తు పదార్ధాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**-ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు విస్తృతం చేయాలి**

**-ఉత్తమ ప్రతిభ కనపర్చిన పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాలు పంపిణీ**

మాట్లాడుతూ స్పందనలో వచ్చిన పిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలన్నారు. పిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. పోక్సో కేసులు, మహిళలపై జరుగుతున్న నేరాల పై ప్రత్యేక దృష్టి సారించి కేసుల దర్యాప్తు వేగవంతం




చేయాలన్నారు. దొంగతనం కేసులను చేధించడానికి జిల్లాలోని ప్రతి సర్కిల్ పరిదిలో నియమించిన క్రైమ్‌పార్టీ పనితీరును సమీక్షించారు. దొంగతనాలు, దారిదోపిడి, చైన్‌స్నాచింగ్ ఇతర ప్రాపర్టీ నేరాలకు పాల్పడితే వారిపై ప్రత్యేక దృష్టి సారించి వారి కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. జిల్లాలో గత కొంతకాలంగా ద్విచక్రవాహనాల దొంగతనాలు జరుగుతున్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి రోజు వేరు వేరు ప్రాంతాల్లో వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిదిలో ప్రధాన కూడళ్ళలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సీసి కెమెరాల గురించి వాటి ఉపయోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఒకవేళ ఏదైనా నేరం జరిగిన వెంటనే సిసి కెమెరాల పుటేజ్ అధారంగా మనం నేరస్తుడిని గుర్తించి కేసును చేదించవచ్చునన్నారు. జిల్లాలో గత సంవత్సరం నాటు సారా పై ఉక్కుపాధం మోపి అనేక ప్రాంతాల్లో నాటు సారాను సమూలంగా నిర్మూలించామన్నారు. గంజాయి ,మత్తు పదార్ధాలకు విద్యార్థులు, యువకులు బానిసలై వారి విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని కాలేజీలు, పాఠశాలలు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మత్తు పదార్ధాలు సేవించిన, రవాణా చేసినా విక్రయించినా పోలీసుశాఖ తీసుకునే చట్టపరమైన కఠిన చర్యల గురించి వివరించి వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. ఫిబ్రవరిలో జరగనున్న లోక్ అదాలత్‌కు రాజీ చేయదగిన కేసులలోని ఇరుపక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారి మద్య ఉన్న వివాదాన్ని పరిష్కరించి లోక్ అదాలత్‌లో రాజీ పడే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. అసహజ మరణాలకు సబందించింన కేసులలో గుర్తుతెలియని శవాల యొక్క వివరాలను తెలసుకోవాలని దాని కొసం జిల్లాలోనే కాక ఇతర జిల్లాలోని మిస్సింగ్ ల గురించిన వివరాలను తెలుకుని వాటికి సరిపోల్చుకుని బౌతిక అదారాల ద్వారా కేసులు చేధించాలన్నారు. విచారణ ధశలో ఉన్న కేసుల దర్యాప్తులో శాఖా పరమైన అనుభవాన్ని బౌతిక అదారాలను సాంకేతికతను మేళవించి వేగవంతంగా కేసుల దర్యాప్తు చేయ్యాలన్నారు. నేర సమీక్ష ముగిసిన అనంతరం జిల్లాలో నేరవ చేధనలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారిని, విచారణదశలో ఉన్న కేసులలో వేగవంతంమైన విచారణ జరిపి కేసుల సంఖ్యను తగ్గించిన పోలీసు అధికారులను, ఫోక్సో, హత్య కేసులలోని ముద్దాయిలకు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న కోర్టు కానిస్టేబుల్‌లు, కోర్టు మానిటరింగ్ సిబ్బ ందిలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ నేర సమీక్షా సమావేశంలో ఎఎస్పీ పి.మహేష్, ఉమ్మడిగుంటూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ మధుసూధనరావు, బాపట్ల అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూట్ కె.చారుమతి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిహెచ్ పద్మ, డిసిఆరీ బ డిఎస్పీ జి.లక్ష్మయ్య, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పీలు శ్రీనివాసరావు, శ్రీకాంత్, మురళీకృష్ణ, ఏఆర్‌డిఎస్‌పి ఎం.డిహె,చ్ ప్రేమ్‌కుమార్, ఎస్పీఎసస్టీ సెల్ డిఎస్పీ ఏ.వి రమణ, ఇతర జిల్లా పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 29న పాండురంగా స్వామి దేవాలయంలో దుర్గాష్టమీ వ్రతపూజ

**బాపట్ల, జనవరి27, ప్రభాతవార్త :** పట్టణంలో వేంచేసి యున్న శ్రీ పాండురంగస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 29వ తేదిన కార్య సాఫల్య శ్రీ దుర్గా అష్టమీ వ్రతపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ లలితా త్రిపురసుందరీ పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ దుర్గా అష్టమీ వ్రతపూజాయుక్త పద్మ కుసమార్చరన సహిత దుర్గాసూక్తహోమము శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం



అధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందన్నారు. అమ్మవారికి ప్రితికరమైన అష్టమీ అధివారం, రాహుకాలం ప్రతదోష సమయంలో పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అష్టమీ వ్రత పూజ కార్యక్రమంలో పాల్గొనదల్చిన భక్తులు అవకాశాన్ని బట్టి వారి ఆరోగ్య పరిస్దితులను బట్టి ఉదయం నుంచి ఉపవాసం ఆచరించి సాయింత్రం 4 గంటల జరిగే కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. పాల్గొనదల్చిన భక్తులు ఉద్ధరిణె, రెండు కొబ్బరికాయలు, విడిపూలు, పసువు, కుంకుమ, ఎరుపు రంగు జాకెట్లు, 4 అరటిపండ్లు, తమలపాలకులు, కర్పూరం, సాంబ్రాణికడ్డిలు, ఎర్రనిమట్టిముంత తెచ్చుకోవాలన్నారు. కలువపూలు ,గులాబీపూజ, హోమములో పాల్గొను వారు పూజా ద్రవ్యాలలు, హోమద్రవ్యాలు, శక్తి కోలది పండ్లు, పూలు, కొబ్బరికాయ, ఆవునెయ్యి, తేనె తీసుకురావాలన్నారు, మిగిలిన సమాచారం కోసం నెమలికంటి హనుమంతరావు 9701489906.రోంపిచర్ల కేశవాచార్యులు 7386444371 నెంబర్‌లలో సంప్రదించాలని ఆయనకోరారు.

## లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలి

**రేపల్లె, జనవరి27, ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రంలో చేపట్టిన యువగళం పాదయాత్రను ప్రజలు విజయవంతం చేయాలని పట్టణ టిడిపి అధ్యక్షులు జి.పట్టాభిరామారావు



అన్నారు. శుక్రవారం స్థానిక శాసనసభ్యులు లనగాని సత్యప్రసాద్ సూచనల మేరకు టిడిపి కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు టిడిపి నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం అరాచక పాలన చేస్తుందని ప్రజలు ఇదేంఖర్మ మాకు అంటూ తలలు పట్టుకుంటున్నారన్నారు. ఎప్పుడుఎన్నికలు వచ్చినా టిడిపికి పట్టెంకట్టెందుకు సిద్దంఆ ఉన్నారని ఆయన అన్నారు. పాదయాత్రను విజయవంతం చేయాలని ప్రజలనుకోరారు. ఈ కార్యక్రమంలో నలురి అజయ్, అంకాలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జమున మృతి చిత్ర పరిశ్రమకు తీరనిలోటు

తెనాలి, జనవరి 27, ప్రభాత వార్త : అలనాటి ప్రముఖ నటి, మాజీ ఎంపి జమున మృతి తెలుగు చలన చిత్ర రంగానికి తీరనిలోటనిఆమె ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలి. తెలుగు చలన చిత్ర రంగంలో విభిన్న పాత్రలతో అగ్రతారగా వెలిగిన నటీమణుల్లో జమున ప్రత్యేక స్థానం అన్నారు. వారికి తెనాలి ప్రాంతంలో ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. జమున బాల్యం దుగ్గిరాలలోనే సాగిందన్నారు. ఆనాటి తరం నటీమణుల్లో జమున ప్రత్యేక స్థానం ఉంది. తెలుగింటి సత్యభామ ఆమె జమున కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు.

## వైభవంగా మహా సంప్రోక్షణ మహోత్సవాలు

**తెనాలి, జనవరి 27, ప్రభాత వార్త :** స్థానిక షరాప్ బజార్‌లో వేంచేసియున్న సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంలో రాజగోపురం మహా సంప్రోక్షణ మహోత్సవాలు వైభవంగా జరుగుచున్నాయి. ఉత్సవాలలో భాగంగా రెండో రోజైన శుక్రవారం విశేష హోమాలు, నూతన విగ్రహాలకు క్షీరాధివాసం, జలాధివాసం, శయనాధివాసాలను వైకానస ఆగమోక్తంగా అర్చకులు, పండితులు నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు, రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, యాగ్నికుల ఎస్జీఎల్ రఘురాం, వేదాంతం, నాగ మారుతీల ఆధ్వర్యంలో వైదిక క్రతువులు శాస్త్రోకనంగా జరిపారు. ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఎస్‌బి శివ, నిఖిల్ శాండిల్య దంపతులు, ఈవో అవుతు శ్రీనివాసరెడ్డి, దాతలు పి.త్రిమూర్తి, దంపతులు గుడివాడ బాలకృష్ణ, దంపతులు, జంధ్యం రామారావు దంతపులు, మూర్తి వెంకటేశ్వరరావు, దంపతులు, కోటా రమేష్‌బాబునాయుడు దంపతులు పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీపంచముఖ ఆంజనేయస్వామి సంకీర్తన బృందం, సంకీర్తన సేవా సమితి సభ్యులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర సంఘీభావంగా ఆంజనేయస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు



**క్రోసూరు, జనవరి 27 ప్రభాతవార్త :** యువగళం లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ క్రోసూరు మండల పార్టీ సిద్ధిపాలెం ఆంజనేయస్వామి సన్నిధిలో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ర్యాలీ నిర్వహించి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాడు బాషా, క్రోసూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాంద్రు కాశయ్య, తెలుగుదేశంపార్టీ నాయకుడు మన్నెం శ్రీనివాసరావు, పార్లమెంట్ రైతు అధ్యక్షుడు తోక వెంకట్రావు, కొమ్మినేని సతీష్, షేక్.ముస్తఫా, బండారు మైసూర్‌బాబు, పిల్లకతువుల రామయ్య, అనుముల రామిరెడ్డి, షేక్.బడా మొఘల్, జాన్, కుంభా ఏడుకొండలు, సీనియర్ నాయకులు దుద్దుల యవహాన్, చిల్కా శ్రీను, బుల్ల యేలియ్య తదితరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్ బహిరంగ సభ వద్ద టిడిపి నేతలతో మాజీమంత్రి ప్రత్తిపాటి సమావేశం



**చిలకలూరిపేట, జనవరి 27 ,ప్రభాతవార్త:** కుప్పంజిలా ్లలో నారాలోకేష్ బహిరంగ సభవేదిక వద్ద శుక్రవారం తెలుగుదేశం నాయకులతో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, మాజీమంత్రులు భీమవరపు సుబ్బారావు, గట్టనేని రమేష్, గట్టినేని సాయి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత షేక్ అబ్దుల్ ఖుమీర్ తండ్రి అబ్దుల్ మియ్యా మృతి



**చిలకలూరిపేట, జనవరి27, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, నరసరావుపేట పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఖుమీర్ తండ్రి అబ్దుల్‌మియ్య శుక్రవారం మృతిచెందారు. కాగా ఆయన మృతిపట్ల మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్ షేక్ అబ్దుల్ మియ్య మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం 10గంటలకు పురుషోత్తమపట్నంలోని పెద్ద మసీదు వద్దనున్న వారి స్వగృహం నుంచి అంతిమ యాత్ర బయలుదేరుతుందని సమద్‌ఖాన్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలియచేశారు.

## డాక్టర్ పివి సుబ్బారావుకు తానా తెలుగుసాహిత్య సౌరభంలో పాల్గొనేందుకు ఆహ్వానం



**చిలకలూరిపేట, జనవరి27, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర పివి సుబ్బారావుకు ఈనెల 29వ తేదీ ఆదివారం ఉత్తర అమెరికా తెలుగుసంఘం తానా ప్రపంచ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగుసాహిత్యం సౌరభంలో పాల్గొనే అవకాశం కలిగింది. అంతర్జాలంలో నిర్వహించే ఈ సాహిత్య వేదికలో మినీకవిత అనే అంశంపై విలువైన విశ్లేషణతో పాటు ప్రసంగించనున్నారు. డాక్టర్ పివి సుబ్బారావుకు తానా వేదికపై మాట్లాడే అవకాశం రావడం పట్ల స్దానిక సాహితీవేత్తలు, రచయితలు తదితరులు అభినందనలు తెలిపారు.

## గణపవరంలో ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



**నాదెండ్ల, జనవరి27, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామం4వ వార్డులో ఉన్న క్వారీ ప్రాంతంలో శుక్రవారం టిడిపి నాయకుడు, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. 4వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను నమోదుచేసుకున్నారు. ఈ సందర్భంగా గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎర్పడినప్పటి నుంచి రాష్ట్ర ప్రజలు అసమర్ధపు పాలనతో ఇబ్బంది పడుతున్నారని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని, విద్యుత్‌చార్జిలు, ఆర్‌టిసి చార్జిలు, నీటిపన్నులు పెరిగాయన్నారు. చంద్రబాబునాయుడును తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అప్పుడే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, క్లస్టర్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## కామాక్షి స్వర్ణరజత సంఘానికి పఠాన్ యూసూఫ్ లక్ష విరాళం



**చిలకలూరిపేటటౌన్, జనవరి27, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన పఠాన్ జ్యువెలరిస్ అధినేత పఠాన్ యూసుఫ్ తన తండ్రి చినసత్తార్ జ్ఞాపకార్ధం కామాక్షి స్వర్ణరజత పనివారి సంఘానికి లక్ష రూపాయిలను విరాళంఆ ఇచ్చారు. శుక్రవారం పట్టణానికి చెందిన కామాక్షి స్వర్ణరజత పనివారి సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా షేక్ నాగూర్, ప్రధాన కార్యదర్శిగా కొమ్మరి సతీష్‌లు ఎన్నికయ్యారు. కాగా వీరి ప్రమాణస్వికారోత్సవ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పఠాన్ యూసుఫ్ సంఘం అభివృద్ధికి ఒక లక్ష రూపాయిలను విరాళంగా ఇచ్చారు. అనంతరం పఠాన్ యూసుఫ్‌ను స్వర్ణ రజత పనివారల సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కామాక్షి స్వర్ణరజత సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగి బలవన్మరణం

**నరసరావుపేట, జనవరి 27 ప్రభాతవార్త :**

సచివాలయ ఉద్యోగి ఒకరు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దచెరువు 3వ లైన్‌లో నిడకొండ నాగేంద్రబాబు నివాసం ఉంటున్నారు. రావిపాడు సచివాలయంలో ఆయన డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఆత్మహత్యకు నాగేంద్రబాబు పాల్పడటంతో సచివాలయ ఉద్యోగులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆర్థిక ఇబ్బందులే ఈ సంఘటనకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. కాగా నాగేంద్రబాబు స్వస్థలం మాచవరం మండలం గంగిరెడ్డిపాలెం గ్రామంగా కుటుంబసభ్యులు తెలిపారు.

## ఎస్.సి, ఎస్.టి.సబ్ ప్లాన్‌పై శ్వేతపత్రం విడుదల చేయాలి

**నకరికల్లు, జనవరి 27 ప్రభాతవార్త :**

ఎస్.సి, ఎస్.టి. సబ్ ప్లాన్‌పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఎమ్మార్పీయస్ నాయకులు చింతిరాల మీరయ్య డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. గడిచిన మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం బలహీన వర్గాల వారికి సంబంధించి ఎంత వ్యయం చేశారో తెలపాలన్నారు. రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన నిధులను దారి మళ్ళిస్తున్నారన్నారు. అదే విధంగా కార్పోరేషన్ రుణాలకు సంబంధించి తక్షణమే నిధులు అందించాలన్నారు. బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటును అందించాలని లేకుంటే ప్రభుత్వం బలహీన వర్గాలకు వ్యతిరేకంగా భావిస్తామని జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్, బాబూరావు, వీరయ్య పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## పట్టణ రీ సర్వేతో స్థల వివాదాలకు పరిష్కారం



**నరసరావుపేట, జనవరి 27 ప్రభాతవార్త :** పట్టణంలో నిర్వహించే రీ సర్వేతో శాశ్వితంగా ఇళ్ళ స్థలాలు, ఇతర భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టౌన్‌హాల్లో జగనన్న భూరక్ష, భూ సంరక్ష పథకంలో భాగంగా రీ సర్వే డ్రోన్ ప్రదర్శన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే కార్యక్రమం 10-15 రోజుల్లోపే పూర్తవుతుందని తెలిపారు. ఎవరికీ వివాదాలు లేకుండా ప్రభుత్వం సర్వే పూర్తి చేసి అధికారికంగా వారికి భూమికి సంబంధించిన కొలతలతో కూడిన పట్టాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ వివరాలను స్థల యజమాని పేరుతో ఆన్‌లైన్‌లో ఉంచడం జరుగుతుందన్నారు. స్థల యజమాని ఎక్కడ ఉన్నా తన సెల్‌ఫోన్‌లో తన స్థలానికి సంబంధించిన వివరాలను తెలుసుకోవచ్చన్నారు. క్షుణ్ణంగా, స్పష్టంగా రీ సర్వేలో వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. సర్వే రిపోర్ట్ అనంతరం ఎవరైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియజేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. రీ సర్వేపై ఎటువంటి అపోహలు వద్దన్నారు. ఇప్పటికే పల్నాడు జిల్లాలో 360 గ్రామాలకు గాను 140 గ్రామాలలో సర్వే పూర్తైనట్లు తెలిపారు. బ్రిటీష్ ప్రభుత్వం నాటి సర్వేను మాత్రమే ఇప్పటివరకు ప్రభుత్వం కూడా అమలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. కుటుంబాల మధ్య, వ్యక్తుల మధ్య భూమి వివాదాలు అత్యధికంగా ఉంటున్నాయని, అటువంటి వివాదాలకు ఈ సర్వేతో పూర్తి స్థాయిలో చెక్ పెట్టడం జరుగుతుందని, ఇందుకు సర్వే అధికారులు, సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది సహకారం అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డి.రవీంద్రతో పాటు ఎంఇ శ్రీనివాసరావు, తహశీల్దార్ ఆర్.వి.రమణానాయక్, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కమిషనర్ డి.రవీంద్రకు రెండు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు



**నరసరావుపేట, జనవరి 27 ప్రభాతవార్త :** మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్రకు రెండు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు లభించాయి. వారం రోజుల వ్యవధిలోనే ఆయనకు రెండు ప్రతిభా పురస్కారాలు లభించడం విశేషం. విధుల నిర్వహణలో ఎంతో క్రమశిక్షణ, పట్టుదలతో ఉండే కమిషనర్‌కు ప్రభుత్వం రెండు పురస్కారాలను అందజేసింది. నాలుగు రోజుల క్రితం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆయనకు ఉత్తమ ఎన్నికల అధికారిగా ప్రతిభా అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. తిరిగి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మరో పురస్కారాన్ని, ప్రశంసాపత్రాన్ని కలెక్టర్ శివశంకర్ చేతుల మీదుగా కమిషర్ డి.రవీంద్ర అందుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు వివిధశాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు కమిషనర్ రవీంద్రకు శుభాకాంక్షలు తెలియజేశారు. అవార్డు గ్రహీత రవీంద్ర మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన నరసరావుపేట పురపాలక సంఘంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం మంచి అవకాశంగా భావిస్తున్నట్లు తెలియజేశారు. విధుల నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. కార్యాలయ అధికారులు, సిబ్బందితో పాటు కలెక్టర్ ఎల్.శివశంకర్ ప్రోత్సాహం, ఇతర శాఖల అధికారుల చేయూతతో విధులను విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులోనూ పల్నాడు జిల్లాలోనే నరసరావుపేట పురపాలక సంఘం నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ డి.రవీంద్ర తెలియజేశారు.

## కవి గూండాల రాకేష్‌కు ప్రశంసాపత్రం



**నరసరావుపేట టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాకు చెందిన కవి గూండాల రాకేష్‌కు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఉత్తమ సేవ ప్రశంసా అవార్డును అందించారు. తన రచనలతో సాహిత్యరంగంలో రాకేష్ ఉత్తమ సేవలు అందిస్తున్నారని తెలిపారు. సాహిత్య అభివృద్ధికి, కళల ప్రోత్సాహకానికి కలెక్టర్ శివశంకర్ ఎంతో సహకారం అందిస్తున్నారని కవి గూండాల రాకేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కౌలు రైతు కుటుంబానికి జనసేన పార్టీ ఆర్థిక సహాయం



**నరసరావుపేట టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :** ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబానికి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం శుక్రవారం అందజేశారు. రైతు భరోసా యాత్రలో భాగంగా చనిపోయిన రైతు కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం చేస్తున్నట్లు ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట నియోజకవర్గ పార్టీ నాయకులు సయ్యద్ జిలానీ, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, షేక్.అష్రూఫ్ తదితరులు మాట్లాడారు. తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు నియోజకవర్గంలో రూ.7 లక్షల 20 వేలు సేకరించడం జరిగిందన్నారు. ఆ విరాళం మొత్తాన్ని పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌కు అందజేశామని వారు తెలియజేశారు. కౌలు రైతు కుటుంబాలను ఆదుకోవడం గొప్ప విషయమని జనసేన పార్టీ నాయకులు తెలిపారు.

## అమ్మవారి దేవస్థానంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేల శంకుస్థాపన



**నరసరావుపేట, జనవరి 27 ప్రభాతవార్త :** ఫిరంగిపురం మండలం అమీనాబాద్ గ్రామంలో వేంచేసియున్న మూలాంకులేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉండవల్లి శ్రీదేవి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ ఆలయంలో ధ్వజస్తంభం పున: ప్రతిష్ఠ చేస్తున్నామన్నారు. అదే విధంగా ఆలయ గోపురానికి మరమ్మత్తులు, దేవస్థానం పై కప్పుకు మరమ్మత్తులు, ఫ్లోరింగ్, గర్భాల యం, అంతరాయంలో గ్రానైట్ రాయి వేయడం వంటి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులకు ఇబ్బంది లేకుండా మెట్లు మరమ్మత్తులు చేయడం, కొండపైకి ఘాట్ రోడ్డు ఏర్పాటు, స్టోర్ రూమ్ నిర్మాణం, వాటర్ ట్యాంక్ నిర్మాణం, విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## చేదోడు మూడో విడత ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలి



**నూజెండ్ల, జనవరి27, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల ఎంపిడివో కార్యాలయంలో అధికారులు, నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపి మేడం జయరామిరెడ్డి మాట్లాడుతూ చేదోడు మూడో విడత కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఈ నెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ వినుకొండ నియోజకవర్గం విచ్చేయు సందర్భంగా అధికారులు, నాయకులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. సమావేశంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ చిన్నబ్బాయి, వైస్ ఛైర్మన్ కొమిరిశెట్టి రామారావు, తహశీల్దార్ మధుబాబు, ఎంపిడివో జిలానీబాషా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం



**వినుకొండ, జనవరి27, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లోని ఇంటింటికి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీ వాసులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణాల నిమిత్తం ప్రభుత్వం రూ. 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతరత్రా సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఉద్యమించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## చేతివ్రాత పోటీల్లో విద్యార్థులకు బహుమతులు



**వినుకొండ, జనవరి27, ప్రభాతవార్త:** జాతీయ చేతివ్రాత దినోత్సవం జనవరి 23వ సందర్భంగా వేద అకాడమి (అద్దంకి) ఆధ్వర్యంలో జరిగిన ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పోటీల్లో వినుకొండకు చెందిన నలుగురు విద్యార్థులు బహుమతులు సాధించారు. కిడ్స్ లెవల్ పోటీల్లో ఆదిత్య స్కూల్‌కు చెందిన హరితేజకు ప్రథమ బహుమతి రాగా గీతాంజలి హై స్కూల్‌కు చెందిన డి. హేమాక్షి నందన్ ద్వితీయ బహుమతి పొందింది. జూనియర్ లెవల్ పోటీల్లో శర్మ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన పొట్టి సౌమ్య లతకు ప్రథమ బహుమతి, ఆదిత్య స్కూల్‌కు చెందిన ఆర్. యశ్వంత్ ద్వితీయ బహుమతి సాధించారు. ఈ మేరకు ఆయా విద్యా సంస్థల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## తెలుగుయవత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ జానీకి ఘన సన్మానం



**వినుకొండ, జనవరి27, ప్రభాతవార్త:** తెదేపా తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన పట్టణానికి చెందిన షేక్ జానీని తెదేపా కారా ్యలయంలో నాయకులు ఘనంగా సన్మానించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ జానీ మంచి గుర్తింపు పొందారని ఆయన పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పలువురు కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి షమీమ్, పట్టణ అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు, మైనార్టీ అధికార ప్రతినిధి సౌదాగర్‌జానీ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు



**వినుకొండ, జనవరి27, ప్రభాతవార్త:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు తలపెట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగి విజయంతం కావాలని ఆకాంక్షిస్తూ పట్టణ తెలుగు యువత ఆధ్వ ర్యంలో స్థానిక కొండమెట్ల వద్ద గల వరసిద్ధి వినాయకస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి 101 కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పువ్వాడ కృష్ణ, కౌన్సిలర్లు వాసిరెడ్డి లింగమూర్తి, పులి నాగరాజు, తెలుగు యువత నాయకులు వీరగంధం ఆనంద్, జానీ, డి. కరిముల్లా, కురిచేటి నాగేశ్వరరావు, కంచర్ల నవీన్, పల్లా అనిల్, కనపర్తి నాగరాజు, శ్రీనివాసరావు, పొదిలి కొండలు, మణి, ఫరూక్, ఇమ్రాన్, దావీదు, అశోక్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**రాజుపాలెం, జనవరి 27 ప్రభాతవార్త :** రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను తగ్గించాలని సత్తెనపల్లి రూరల్ సి.ఐ. ఉమేష్ కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన రాజుపాలెంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమాలను ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరారు. ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటించాలని, పరిమితికి మించి ఆటోలలో, ద్విచక్ర వాహనంపై ఇద్దరికీ మించి ప్రయాణించకూడదన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు శిక్షలు తప్పవన్నారు. అలాంటి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంద న్నారు. ప్రతి వాహనదారుడు తన బండిని ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. హెల్మెట్ ధరించాలని, వాహన దృవపత్రాలు వాహనాల వెంట ఉంచుకోవాలని కోరారు. వాహనాలను నిర్లక్ష్యంగా నడిపితే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో వీడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. మితిమీరిన వేగం, నిర్లక్ష్యం వల్ల ఘోరమైన రోడ్డు ప్రమాదాలు జరిగి చాలా మంది యువత తమ విలువైనటువంటి ప్రాణాలు కోల్పోతున్నారని వారి తల్లిదండ్రులకు తీరని శోఖాన్ని కలిగిస్తున్నారని తెలియజేశారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా రాజుపాలెంలో జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. యువత బాధ్యతతో వ్యవహరించి రహదారి నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలు చాలా వరకు నివారించవచ్చునని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.ఐ. మహమ్మద్ షఫీ, సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సి.ఐ. ఉమేష్

## మోడరన్ జూనియర్ కాలేజీలో అల్లూరిజయహే 89వ కార్యక్రమం



**చిలకలూరిపేట, జనవరి27, ప్రభాతవార్త:**

పట్టణంలోని మోడరన్ జూనియర్ కాలేజీలో శుక్రవారం చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర ్యంలో అల్లూరి జయహే 89వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రోటరిక్లబ్ చిలకలూరిపేట మాజీ అధ్యక్షడు, సిఆర్‌క్లబ్ విశ్రాంత ప్రిన్సిపల్, చరిత్ర ఉపన్యాసకులు తోటకూర వెంకటనారాయణ మాట్లాడుతూ అల్లూరి పోరాటస్ఫూర్తిని విద్యార్దులు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలెజి విద్యార్దులు, అద్యాపకులు, ఉపాధ్యాయులు తదిరులు పాల్గొన్నారు.

# తెలుగు తెర 'సత్యభామ' జమున



తెలుగు చిత్ర పరిశ్రమలో హీరోయిన్లుగా రాణించిన వాళ్లు చాలా మందే ఉన్నారు. వారిలో కొంతమంది మాత్రమే తమదైన నటనా ప్రతిభతో ప్రేక్షకుల మనసులో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అలాంటి వారిలో సీనియర్ హీరోయిన్ జమున ఒకరు. ఆమె మాతృభాష తెలుగు కాకపోయినప్పటికీ తెలుగింటి అమ్మాయిగా ప్రేక్షకుల మదిలో నిలిచి పోయింది. ఆమె తెలుగు, తమిళం, కన్నడ, హిందీ చిత్రాల్లో నటించారు. దాదాపు 30 ఏళ్లపాటు హీరోయిన్‌గా రాణించిన జమున శుక్రవారం మృతిచెందారు. వందలాది పాత్రల్లో నటించిన జమునకు 'వినాయకచవితి' చిత్రంలో పోషించిన సత్యభామ పాత్రే మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. 'శ్రీకృష్ణతులాభారం'లో కూడా ఆమె అదే పాత్ర పోషించి మెప్పించింది. ఇప్పటి నుంచీ తెలుగు వాళ్లకి సత్యభామ అంటే జమునే. అలా తెలుగు ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేసుకున్న జమున మనమధ్య లేకపోవడం బాధాకరం.

1936 ఆగస్టు 30న కర్ణాటక రాష్ట్రంలోని హంపీలో జమున జన్మించింది. ఆమె తల్లి దండ్రులు నిప్పని శ్రీనివాసరావు, కౌలల్యాదేవి. తండ్రి ఒక వ్యాపారవేత్త, ఆమె బాల్యంలోనే కుటుంబం ఆంధ్రప్రదేశ్‌కు తరలివచ్చింది. జమున బాల్యం గుంటూరు జిల్లా దుగ్గిరాలలో గడిచింది. జమున అసలు పేరు జనాబాయి. కానీ జన్మనక్షత్రం రీత్యా ఏదైనా నదిపేరు ఉండాలిని జ్యోతిష్కులు చెప్పడంతో ఆమె పేరు మధ్యలో 'ము' అక్షరం చేర్చడం జరిగింది. అలా ఆ విధంగా ఆమె పేరు జమునగా మారింది. 'నేను టీనేజ్‌లో రాణిలాగా ఉండేదాన్ని ఎందుకంటే అమ్మా, నాన్న, తమ్ముడు, మరదలు మా ఇంట్లోనే ఉండేవారు. అంతా అమ్మా చూసుకునేది. ఆమెకు క్రమశిక్షణ ఎక్కువ. నా విషయంలో మరింత జాగ్రత్త గా ఉండేవారు' అని జమున చెపుతారు జమునకు చిన్నప్పటి నుంచే నాటకాలు అంటే చాలా ఇష్టం. స్కూల్‌లో చదువుకునే సమయంలో నాటకాల్లో నటించారు. తెనాలీ సమీపంలోని మండూరు గ్రామంలో ఖిల్జీరాజ్యపతనం అనే నాటిక ప్రదర్శన కోసం నటుడు జగయ్య ప్రత్యేకంగా జమునను ఎంపికచేసి తీసుకెళ్లారు. అలా ఆమెను ఓ నాటక ప్రదర్శనలో దర్శకుడు గరికపాటి రాజారావు చూశారు. తన సినిమాలో ఆమెకి హీరోయిన్‌గా అవకాశం ఇచ్చారు. అలా 'పుట్టిల్లు' సినిమాతో కథానాయకగా జమున సినీరంగ ప్రవేశం చేశారు. తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత అక్కినేని, ఎన్టీఆర్, జగ్గయ్యలతో బాటు ఇతర ప్రముఖ నటులతో కలిసి వందలాది చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. అయితే ఆమె పోషించిన సత్యభామ పాత్రే ఆమెను మరింతగా పేరు ప్రఖ్యాతలు వచ్చేలా చేసింది. సత్యభామ పాత్రను ఆ స్థాయిలో పోషించినవారెవరూ లేరు. ఆ పాత్రలో ఆమెను తప్ప మరొకరిని ఊహించుకోవడం కూడా కష్టమే. తెలుగులోనే కాదు. తమిళం, హిందీ భాషల సినిమాల్లో కూడా నటించింది. ఆ చిత్రాలు కూడా ఘనవిజయాలనే అందుకున్నాయి. ఆమె నటించిన మిస్సమ్మ, ఇల్లరికం, ఇలవేల్పు, లేతమనసులు, గుండమ్మ కథ చిత్రాలు విజయవంతమయ్యి రజతోత్సవం జరుపుకున్నాయి. అయితే శ్రీకృష్ణతులాభారం సినిమాలో ఎన్టీఆర్ కృష్ణుడిగా నటిస్తే జమున సత్యభామగా యాక్ట్‌చేశారు. ఈ చిత్రంలో జమున కృష్ణుడిని కాలితో తన్నే సీన్ ఉంటుంది. ఈ సన్నివేశంపై ఎన్టీఆర్ అభిమానుల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. అయితే తన పాత్ర కోసమే అలా చేయాల్సి వచ్చిందని ఆమె వివరణ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. కానీ అప్పటికీ ఇప్పటికీ తెలుగువాళ్లకు సత్యభామ అంటే జమునే గుర్తొస్తుంది. సత్యభామ పాత్ర గురించి ఆమె మాట్లాడుతూ.. 'వినాయక చవితి' సినిమాలో అమాయకత్వం నిండిన సత్యభామగా చేశాను. నాకు పెళ్లి అవ్వక ముందు చేసిన సినిమా అది. ఆ తర్వాత పెళ్లయిన కొత్తలో 'శ్రీ కృష్ణ తులాభారం'లో సత్యభామగా చేసే అవకాశం వచ్చింది. 'పెళ్లయింది కదా. లావయ్యుంటుంది. ఏం బాగుంటుంది' అని కొంతమంది అన్నారు. 'ఏం పెళ్లయితే లావైపోతామా? అనుకున్నాను. చెప్పాలంటే పెళ్లి తర్వాత ఇంకా పరిణతి వచ్చి, నా అందం రెట్టింపు అయింది. అప్పుడు సత్యభామగా నన్ను చూసి, అందరూ భేష్ అన్నారు. మూడోసారి 'శ్రీకృష్ణ విజయం'లో ఆ పాత్ర చేసినప్పుడు బిడ్డల తల్లిని, అయినా నా అందం, ఆహార్యం చెక్కు చెదరలేదు. అలా సత్యభామగా నేను కరెక్ట్ అనే పేరు తెచ్చుకోగలిగాను' అని అన్నారు జమున. పాత రోజుల్లో ఆత్మాభిమానం ఎక్కువ. కాంచనమాల, కన్నాంబ, తర్వాత కృష్ణవేణి, వరలక్ష్మి తరం తర్వాత మేం వచ్చాం. ఒక్కొక్కరం 20, 30 ఏళ్లు నటించాం. ఇప్పటి హీరోయిన్లు ఇలా వచ్చి అలా వెళ్తున్నారు. ఏ పాత్ర సృష్టించినా దాని స్వభావం, తీరు తెన్నులను రచయిత గమనిస్తారు. ఆపాత్ర ఎవరు చేస్తే బాగుంటుందనే ఆలోచన చేస్తారు. సావిత్రి పొగరుగా నటిస్తే అంగీకరిస్తారా. ఆమె పాత్రలు సాఫ్ట్‌గా ఉండాలి. జమున ఏడుపు గొట్టు పాత్రలు వేస్తే ప్రేక్షకులు అంగీకరిస్తారా? జమున సత్యభామలా ఉండాలనుకుంటారు. అలాంటి నటన జన్మతహః ఉండాలి అప్పుడే పాత్రలో ఒదిగిపోతాం అంటారు జమున. సూర్యకాంతం నాకు చాలా క్లోజ్. మంచి తల్లి అందరినీ బిడ్డల్లా చూసేది. సెట్‌లో అందరికీ భోజనం పెట్టేందుకు పెద్ద క్యారేజీ తెప్పించేది దగ్గరుండి తినిపించేది. ఆమె గుండమ్మ కథ, మిస్సమ్మ ఇల్లరికం, ఇలవేల్పు, లేత మనసులు సహా సుమారు 200కు పైగా సినిమాల్లో నటించారు. 1964, 1968లో ఉత్తమ సహాయ నటిగా జమునకు ఫిల్మ్ ఫేర్ అవార్డులు అందుకున్న జమునకు 2008లో ఎన్టీఆర్ జాతీయ పురస్కారం దక్కింది. ఇలా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన జమున 1989లో రాజమండ్రి నుంచి కాంగ్రెస్ ఎంపిగా గెలిచారు. ఆ తర్వాత కొంత కాలానికే ఆమె రాజకీయాల నుంచి తప్పుకున్నారు. 1965లో జూలూరి రమణరావును వివాహం చేసుకున్నారు జమున. ఆయన శ్రీ వెంటేశ్వర విశ్వవిద్యాలయంలో జువాలజీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. 2014నవంబరు 10లో గుండెపోటుతో మరణించారు ఆయన. వారి కుమారుడు వంశీకృష్ణ, కూతురు స్రవంతి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నారు. ❑



# భాస్కరుడు లోకబాంధవుడు




**మన భారతీయులు** సంప్రదాయాలకి, దైవారాధనకు చాలా పెద్దపీట వేశారు. అందునా దైవచింతనాలో మన వాళ్ళు ఇతర దేశస్తులకన్నా ముందుంటారు. ఇలా దైవ చింతనలో ఉండే మన పూర్వీకులు కానీ, మనం కానీ మిగతా ఏ దేవుళ్ళని ప్రత్యక్షంగా చూడలేదు. కానీ సూర్య భగవానుని మాత్రం మనమంతా ప్రత్యక్షంగా ప్రతినిత్యం చూస్తూనే ఉన్నాం. అటువంటి సూర్య భగవానుడు భూమండలంలోని సమస్త పదార్థాలకు మూలం. సజీవ శక్తిదాయకుడు. అందుకే భాస్కరుడు లోకబాంధవుడు అయ్యాడు. అద్భుతమైన శక్తిగా అందరూ ప్రశంసించేది ఆ సూర్యనారాయణుడినే. అన్ని జీవరాశులకు వెలుగునిచ్చే ఆదిత్యుని కరుణా కటాక్షాలను పొందే సుదినమే రథసప్తమి. ఈ రోజుని సూర్యుడు అవతరించినటువంటి రోజుగా రథసప్తమిని వేడుకగా జరుపుకుంటాము. దీనిని 'సూర్యజయంతి' అని కూడా అంటాము. అంటే సూర్యుని పుట్టినరోజు. ఇది మాఘ మాసంలో సప్తమి రోజున వస్తుంది. ఈ రోజు సూర్యోదయ కాలంలో ఆకాశంలో నక్షత్రాలు రథాకారంలో ఏర్పడతాయి. రథసప్తమి వ్రత విధానం ఎంతో విశిష్టతను సంతరించుకుంది. ఈ వ్రత విధానాన్ని, వ్రత ఫలాన్ని శ్రీకృష్ణుడు ధర్మరాజుకి చెప్పిన విధానాన్ని తెలుసుకుందాం. పూర్వ కాలంలో కాంబోజ దేశాన్ని యశోధర్ముడు అనే రాజు పరిపాలిస్తుండేవాడు. రాజుకి ఒక కుమారుడు ఉన్నాడు. ఇతను ఎప్పుడూ అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. ఈ అనారోగ్యానికి కారణం ఏమిటని రాజు ఋషుల్ని అడిగాడు. 'నీ కుమారుడు పూర్వజన్మలో పరమ లోభి. రథసప్తమి మహత్తు వల్ల నీకు ఈ జన్మలో జన్మించాడు. లోభితనం వల్ల అనారోగ్యంతో బాధపడుతున్నాడని' చెప్తాడు ఋషి. ఏ రథసప్తమి వ్రతం వల్ల నీ కుమారుడు జన్మించాడో అదే రోజు వ్రతం ఆచరిస్తే పాపములు తొలగిపోయి చక్రవర్తి అయ్యే మాహర్దశ కలుగుతుందని' చెప్పాడు. ఋషులు తెలిపిన విధంగా రాజు వ్రతమాచరించి దానికి తగిన ఫలితం రాజుకు దక్కిందని శ్రీకృష్ణుడు చెబుతాడు. ఇలా ఎన్నో మహత్తులు ఉన్నాయి ఈ రథసప్తమికి రవి మకర రాశిలో ఉన్నప్పుడు వచ్చే సప్తమిని 'మకరి' అంటారు. ఈ సమయంలో సూర్యకిరణాలు భూమి మీద పుష్కలంగా పడతాయి.

ఆ సౌరశక్తి ప్రధానంగా జిల్లేడు చిక్కుడు, రేగు చెట్లను పారే నీటిలో ఉంటుంది. అందుకే ఈ రోజు చేసే పూజ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. అలాగే రథసారధికి, రథానికి ప్రాధాన్యత ఉంది. సూర్యుడు ఎప్పుడు రథం లేకుండా మనకి కనబడడు. 365 రోజులు, 24 గంటలు, ప్రతిక్షణం కూడా రథంలో ఉండి తిరుగుతూనే ఉంటాడు. ఆయన తన విధిని నిర్వర్తించడానికి సహకరిస్తున్నటువంటి రథం పేరు 'రథసప్తమి' అని ఈ పండక్కి పెట్టుకోవడం జరిగింది. ఎల్లవేళలా ఏడు గుర్రాలు ఉన్నటువంటి రథం మీద సంచరిస్తుంటాడు. ఇలా సూర్యుడు బొంగరంలా తన చుట్టూ తాను తిరగడానికి కారణం ఆయన రథానికి ఒకే ఒక చక్రం ఉండటమే. 'హయశ్చ సప్త చందస్సతన్నామాని భోద/సప్తయం జంతి రథమేక చక్రమే ఆశ్వం సప్తనామ' అని వేదాలు చెప్తున్నాయి. ఈ రోజు ఏడు జిల్లేడు ఆకులు, ఏడు చిక్కుడు, రేగు ఆకులను మన శరీరంపై ఉంచుకొని సూర్యునికి నమస్కరించి తలస్నానం చెయ్యాలి. సూర్య బింబంలో ఉండే ప్రాణ శక్తిని పుచ్చుకొని జిల్లేడు ఆకు బ్రహ్మస్థానంలో ఉండేటువంటి వేడిని తట్టుకునే శక్తిని ప్రసాదిస్తుంది. రేగుపండు ఆకు, చిక్కుడు ఆకు మనలో ఉన్న చెడుని తీసివేస్తుంది. ఆపై తేజస్సు నిలబడుతుంది. స్నానానంతరం చిక్కుడు, రేగు, గరిక, అక్షితలు, పూలు కలిపిన జలంలో కానీ, పాలతో కానీ, రాగి పాత్రతో కానీ ఆర్ఘ్యమిస్తారు. ఆదిత్య హృదయం పారాయణం చేస్తూ సూర్య నమస్కారం చెయ్యాలి. ఈ రథసప్తమి రోజు ఆవు పేడతో చేసిన పిడకల మంటపై చెరుకు ముక్కతో కలుపుతూ ఆవుపాల పాయసాన్ని చేసి చిక్కుడు ఆకులో పెట్టి సూర్య కిరణాలు పడే తులసి చెట్టు దగ్గర పెట్టి నివేదన చేసే ప్రసాదాన్ని స్వీకరించాలి. ఇలా శాస్త్రోక్తంగా చేయడం వల్ల సూర్యగ్రహం వల్ల కలిగే దోషాలన్నీ తొలగి శుభం చేకూరుతుంది. అలాగే మన సంప్రదాయంలో నోములు సుమంగళీ వ్రతాలు, ఉదయ కుంకుమ నోములు, గడప గౌరీ నోములు, పువ్వు తాంబూలం, పండు తాంబూలం నోములు అని.. ఇలా ఎన్నో ఉన్నాయి.



ఈ నోములన్నీ ఈ రథసప్తమి రోజు స్త్రీలు నోచుకుని సంవత్సరం అంతా ఆచరించి మరుసటి సంవత్సరం ఇదే రోజు ఉద్యాపన చేసుకుంటారు. నోములు, వ్రతాలు చేయడం వెనుక శాస్త్రీయ నియమాలు ఉన్నాయి. ఇలా పూజకి ఉపయోగించే పళ్ళు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆరోగ్యపరంగా కూడా సౌరశక్తి మనకి ఎంతో ముఖ్యం. ప్రస్తుత కాలంలో విద్యుత్ శక్తి, అణుశక్తి తగ్గిపోతున్నో తరుణంలో ఈ ప్రపంచం ఉన్నంతకాలం సౌర శక్తి ఉంటుంది. అందుకే సౌర శక్తిని పూజించడమే ఈ రథసప్తమి+సూర్య జయంతి యొక్క ప్రాముఖ్యత. భూమి మీదకి వచ్చే ఈ కిరణాల్లో సప్తవర్ణాలు ఉంటాయి. అలాగే చెట్లు పూలు, వాటి ఆకులు రకరకాల రంగుల్లో ఉన్నాయంటే ఈ సప్తవర్ణాలే కారణం. వీటి వల్ల మనం కూడా ఎంతో ఆరోగ్యంగా ఉంటాము. ఇలా ఎన్నో అద్భుతాలు దాగివున్న ఈ రథసప్తమిని ప్రతి ఒక్కరు ఆచరించి సూర్యభగవానుడి అనుగ్రహంతో పాటు ఆయురారోగ్యాల్ని పొందాలి. ఆదిత్యుడి స్ఫూర్తితో అద్భుత విజయాలు సొంతం చేసుకుంటారని కోరుకుంటూ రథసప్తమి వుభాకాంక్షలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**


# గారాబం మితిమీరితే ..

పిల్లలన్నాక ముద్దుచేస్తాం. గారాలు పోతుంటే మురిపెంగా చూస్తాం. కానీ మితిమీరితే అదొక మానిసిక జబ్బుగా పరిణమిస్తుందనీ.. అది పిల్లలకీ, పెద్దలకీ కూడా చేటేనంటున్నారు మనోవిశ్లేషకులు.

ఉద్యోగినులైన తల్లులు పిల్లలతో ఎక్కువ సమయం గడపలేక పోతున్నామనే అపరాధ భావంతో వాళ్లే మడిగినా కొనిస్తుంటారు. దాంతో చిన్నారుల ఆశలకు రెక్కలు రావడం సహజం. వాళ్ల కోరికలు నెరవేర్చనప్పుడు కోపావేశాలతో ఎదిరించడం పరి పాటి అవుతుంది.

▸ పిల్లలను అక్కున చేర్చుకోవాలి. అచ్చటా ముచ్చటా తీర్చాలి.కానీ ప్రేమ వేరు, గారాబం వేరు. మంచి మార్కులు తెచ్చుకుంటే లేదా తోటి పిల్లలకు సాయం చేస్తే మెచ్చుకోండి, ప్రేమ కురిపించండి. కానీ ఎవరినైనా గేలి చేసినా, కటువుగా మాట్లాడినా అది తెగువ, ధైర్యం కాదు. చిన్నతనంలో సరిచేయకుంటే ఆ లక్షణాలు బలపడిపోతాయి. ▸ స్కూలుకు వెళ్లనంటే ఫరవాలేదనడం, హోంవర్క్ చేయలేనంటే మీరే చేసివ్వడం లాంటివి ప్రేమకు సంకేతం కాదు. చేతు లారా చెడగొట్టడం, క్రమశిక్షణ విషయంలో అలసత్వం చూపితే ఆనక మూల్యం చెల్లించాలి. జీవితంలో అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోలేరు. ▸ పిల్లల కోరికలన్నీ తీర్చలేనంద మాత్రాన ప్రేమ లేనట్లు కాదని అర్థమయ్యేలా చెప్పండి. వాస్తవికతను పరిచయం చేయండి. కుటుంబ పరిస్థితి, మీ మానసిక స్థితిని వివరించండి. ▸ దేనికీ కాదనక, కోరిందల్లా ఇవ్వడం అలవాటు చేస్తే, ఇక ప్రతిదానికీ మంకుపట్టు పడతారు. అబ ద్ధాలు చెప్పడం, కోపతాపాలు ప్రదర్శిం చడం, రుబాబు చేయడం, దొంగి లించడం, దుర్భాషలాడటం లాంటి అవలోణాలు ఏర్పడే ప్రమాదముంది. భవిష్యత్తులో ఎవ్వరి మాటా వినరు. బాధ్యతారాహిత్యం,విసుగు, చిరాకు, మొండితనం అలవడతాయి.

▸ అమిత గారాబంగా పెరిగిన పిల్లలు తామే అధికులమను కుంటారు. తాము చెప్పిందే వినాలనుకుం టారు. ఇతరులను లక్ష్యపెట్టకపోగా చులకన చేస్తారు. ఏదైనా ఇచ్చే ముందే దాన్నోసారి ఆలోచించుకోండి. ❑



# మొక్కలకు ప్రేమను పంచండి

మనుషుల్లా ఏ మొక్కలకు కూడా సరైన పోషణతో పాటు, కొద్దిగా ప్రేమ అవసరం. అప్పుడే అవి ఆరోగ్యంగా, చక్కగా ఎదుగుతాయి.

**వేర్లను విడదీసి:** మొక్క నాటేటప్పుడు దాని వేర్లను పరిశీలించండి. ఆ వేర్లు చిక్కుపడి ఉంటే వాటిని విడదీయండి. అలాగే ముదిరి పోయి లేదా కుళ్లిపోయిన భాగాలను కత్తిరించండి. వేర్లకు ఎలాంటి హాని చేయకుండా జాగ్రత్తగ మొక్కని నాటాలి.

**మట్టిలో పోషకాలు:** తోటపని చేస్తున్నప్పుడు... మొక్కను నాటే మట్టి ఎంత సారవంతంగా ఉందో గమనించుకోవాలి. మొక్క తత్వాన్ని బట్టి అందులో కోకోపీట్, ఎన్‌పికెలు ఉండే సమగ్ర ఎరువునీ, ఓ అరచెంచా వేపపిండినీ కలిపి సిద్ధం చేసుకుని నాటుకోవాలి. ఆ తర్వాత ఓ ప్రణాళిక ప్రకారం దానికి పోషకాలు అందిస్తే చక్కగా ఎదుగు తుంది.



పునరుత్తేజానికి.. మొక్క, కొత్త వాతావరణంలో ఇమడ లేకపోయినప్పుడు ఆకులు వాడిపోయి, రంగు తేలిపోతాయి. ఇలాంటి సందర్భంలో ఎప్సమ్ సాల్ట్‌ను వేస్తే దానికి కొంత ఉపశమనం. మొక్క ఆహారాన్ని తయారు చేసుకునే విధంగా క్లోరోఫిల్ ఉత్పత్తిని పెంచుతుంది. ఫలితంగా మొక్క కఠిన పరిస్థితుల నుండి వేగంగా కోలుకోవడంతోపాటు పోషకాలను సులువుగా గ్రహించగలుగుతుంది.

నీళ్ల పోసేటప్పుడు : మొక్కకు నీళ్ల పోసేప్పుడు దాని అవసరాల్ని అర్థం చేసుకోవాలి. ఎంత విరామంలో నీళ్లను అందిచాలో తెలుసుకోవలి. ఒకవేళ ఎప్పుడైనా వారం పదిరోజులు ఊరు వెళ్లిల్సివస్తే.. మట్టిలో కాసిని హైడ్రోజన్ క్రిస్టల్స్‌ని కలపండి. ఇవి మొక్కలకు అవసరమయ్యే తేమను భద్రపరిచి నెమ్మదిగా అందిస్తాయి. ❑

**చెలి చిట్కా**

చీమల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతంలో దాల్చిన చెక్క పెడితే అవి అక్కడి నుంచి వెళ్లిపోతాయి. ❑



# ఇన్‌ఫ్లుయెంజా-2

**ఆరోగ్య భాగ్యం**



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

**వ్యాధి లక్షణాలు:** ఇన్ఫెక్షన్ సోకిన 2-4 రోజులకి వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. జలుబు ముక్కు కారడం, ముక్కులు మూసుకొని పోవడం, తుమ్ములు, తలనొప్పి, కండరాలలో బాధ. గొంతునొప్పి కంటిన్యూగా పొడిదగ్గు. కళ్లు వెలుతుర్ని చూడలేకపోవడం, వికారం, వాంతులు, కీళ్ళనొప్పులు, వళ్ళు నొప్పులు, చెమటలు, కండ్లు లాగినటు ఒడడం, ఆకలి లేకపోవడం, కన్‌ఫ్యూజన్ వంటి లోణాలుంటాయి. ఉన్నట్టుండి జ్వరం 101-102 డిగ్రీ ఎఫ్ వరకు 2-3 రోజులు చలి, వణుకు, నడుంనొప్పితో ఉండి తగ్గిన వ్యాధి లక్షణాలు 7-10 రోజుల వరకుంటాయి.

**రిస్క్ ఫ్యాక్టర్స్ :** జనసమర్థమున్న పాఠశాలలు, హాస్పిటల్స్, హాస్టల్స్, 65 సంవత్సరాలు పైబడ్డా వృద్ధులు, 6 నెలలనుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు, దీర్ఘకాలిక శ్వాసరోగులు, గుండె, కిడ్నీ, లివర్ రోగులు, ఆస్మా, టిబి ఎంఫసీమా వంటి రోగులు, గర్భిణీ స్త్రీలు, డయాబెటిస్, స్థూలకాయులు, రక్తహీనత, ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారు, అమెరికన్స్‌లో రిస్క్ ఎక్కువగా ఉంటుంది.

**కాంప్లికేషన్స్ :** బాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్, బ్రాంకైటిస్, న్యూమోనియా, సైనసైటిస్, చెవిలో ఇన్ఫెక్షన్, లివర్ మెదడు వ్యాధులు, రే సిండ్రోమ్, లింఫ్ గ్రంథులు వాపు, క్రూప్, ఫిట్స్, ఛాతీనొప్పి, డీ హైడ్రేషన్, బ్రీతింగ్ ప్రాబ్లమ్స్, మెనింజైటిస్, ఎన్‌సెఫలైటిస్, ఆస్మా, హార్ట్ ప్రాబ్లమ్స్ వంటి కాంపికేషన్స్ ఏర్పడతాయి.



**చికిత్స :** ఫ్లూ జ్వరానికి క్రోసిన్ వంటి పారసిటమాల్ మందులు, ఆంటిబయాటిక్స్ పనిచేయవు. ఆంటి వైరల్, జలుబు మందుల్ని వాడాల్సి ఉంటుంది. విశ్రాంతి అవసరం. డీ హైడ్రేషన్ లేకుండా ద్రవ పదార్థాలు, బార్లీ గంజి, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలి. నొప్పులు ఎక్కువగా ఉండే పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా తీసుకోవచ్చు. దగ్గినప్పుడు, తమ్మినపుడు మోచేయి అడ్డం పెట్టుకోవాలి. ముఖానికి మాస్క్ పెట్టుకోవాలి. చేతులు, శారీరక పరిశుభ్రత చాలా అవసరం. ముఖం, కండ్లు, ముక్కు అపరిశుభ్రమైన చేతులతో రుద్దరాదు. జన సమర్థమున్న ప్రాంతానికి వెళ్లకుండా, గాలి, వెలుతురు ఉన్న ఇంటిలో సపరేట్‌గా ఉండి రెస్ట్ తీసుకోవాలి.

**హోమియో చికిత్స :** జెల్సీమియం, ఫైటోలక్కా, బాప్టీషియా, ఆర్స్ ఆల్బ్, రైస్టాక్స్, యుపటోరియం, మెగ్నీషియా ఫాస్, నేట్రం సల్ఫ్, ఫెర్రంఫాస్, కాలీమలార్ మందుల్ని వ్యాధి లక్షణాల్ని బట్టి వాడాల్సి ఉంటుంది. ❑

# ఇవి పోషకాల సిరి

ఈ కాలంలో కొన్ని పదార్థాలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. సంప్రదాయం పేరు చెప్పి తిన్నా.. వీటి నుంచి అందే పోషకాలు ఎంతో మేలు చేస్తాయి.

**బెల్లం...** శరీరం నుంచి ట్యాక్సిన్లనూ తొలగించి కాలేయాన్ని కాపాడుతుంది. బెల్లంలోని ఐరన్ రక్తహీనతకు చెక్ పెడుతుంది. ఇందులోని పొటాషియం శరీరంలో అధిక సోడియం నిల్వల్ని నిర్వీర్యం చేసి రక్తపోటుని అదుపులో ఉంచుతుంది. ఒంట్లోని నీటిని తగ్గిస్తుంది. ఓ చిన్న బెల్లం ముక్క నోట్లో వేసుకుంటే చాలు త్వరగా జీర్ణమవుతుంది. బెల్లం శరీరంలోని అనేక ఎంజైమ్‌లను ఎసిటిక్ ఆమ్లంగా మార్చి జీర్ణవ్యవస్థ పనితీరుని మెరుగు పరుస్తుంది.



**చెరకు..** ఇవాళ కట్టెల పొయ్యి మీద.. చేసే పొంగలిని కలియబెట్టడానికి చెరుకు గడలను వాడతారు. అది అదనపు రుచిని తెచ్చిపెడుతుంది మరి. అతి దాహం, అతి వేడితో బాధపడే వారికిది చక్కటి పరిష్కారం. ఇందులో ఎక్కువగా ఉండే పీచు కొవ్వుని త్వరగా కరిగిస్తుంది. పిండి పదార్థాలూ, మాంసకృత్తులు, పొటాషియం, జింక్, ఫాస్ఫరస్, క్యాల్షియం వంటి ఖనిజాలూ, ఎ,బి,సి విటమిన్లూ సమృద్ధిగా ఉండటం వల్ల పోషకలేమి సమస్య రాదు. ఖనిజాలు దంతాలకూ, ఎముకలకూ బలాన్నిస్తే.. పీచు కొలెస్ట్రాల్ స్థాయుల్ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇతర పోషకాలు మూత్రపిండాలూ, కాలేయ ఆరోగ్యాన్ని కాపాడతాయి.



**రేగు..** భోగి రోజున భోగిపళ్ల పేరుతో పిల్లల తలపై పోస్తారు. ఇలా చేస్తే దిష్టి పోతుందనీ, శక్తి అంది ఆయురారోగ్యా లూ పొందుతారని నమ్మకం. రథసప్తమి రోజున జిల్లేడు ఆకుపై ఈ పండ్లను ఉంచి పెద్దలూ స్నానం చేస్తారు. వీటిలో పోషకాలు పుష్కలం విటమిన్ ఎ, పొటాషియం, జింక్, మాంగనీస్ వంటివెన్నో వీటి నుంచి అందుతాయి. నేరుగా తొనొచ్చు. వడియాల్లానూ పెట్టుకోవచ్చు. పచ్చళ్లూ చేసుకోవచ్చు. ఎలా తిన్నా.. రక్తహీనత తగ్గుతుంది. ఎముకలు ఆరోగ్యంగానై ఉంటాయి.



**నువ్వులు...** అరిసెలూ, పాకుండలూ, కొబ్బరి బూరెలూ, నువ్వుండలు, జంతికలూ.. ఇలా ఏ పిండి వంటైనా కమ్మదనం రావాలంటే నువ్వులను చేర్చాల్సిందే వీటిలో శక్తినిచ్చే పోషకా లెన్నో. ముఖ్యంగా ఫైటోకెమికల్స్, సెసామిన్ అనే సమ్మేళనం. ఆస్టో ప్లోసిన్ వంటివి క్యాన్సర్ నిరోధకాలుగా పనిచేస్తాయి. వీటిల్లో ఉండే కాపర్, విటమిన్ బి6 వంటివి కణజాల నిర్మాణానికి అత్యవసరం. నువ్వుల్లో ఉండే మెగ్నీషియం నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కీళ్ల నొప్పుల బాధితులు రోజూ ఒక స్పూను నువ్వులు తింటే మచిది. హార్మోన్ల అసమతుల్యతా ఇది మంచి మందు. ❑



# పంజాబ్‌లో ఉచిత వైద్యం కోసం మరో 400 మొహల్లా క్లినిక్‌లు



**అమృత్‌సర్, జనవరి 27:** మోడల్ పాలన అందిస్తామంటూ పంజాబ్‌లో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ అదే దిశగా పనిచేస్తోంది. ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించేందుకు ఇప్పటికే 100 మొహల్లా క్లినిక్‌లు ప్రారంభించగా, తాజాగా మరో 400 క్లినిక్‌లను ఆప్ చీఫ్, ఢిల్లీ సిఎం అర్వింద్ కేజ్రీవాల్, పంజాబ్ సిఎం భగవంత్ మాన్ రాష్ట్ర ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ కేవలం 10 నెలల్లోనే 500 మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ ఆరోగ్యమంత్రి బల్బీర్‌సింగ్, ఆప్ ఎంపి రాఘవ్ చద్దా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం భగవంత్ మాన్ మాట్లాడుతూ ఢిల్లీలోని మొహల్లా క్లినిక్‌లను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ సిఎం అక్కడ బస్తీ దవాఖానాలు పెట్టారన్నారు. తమిళనాడు సిఎం ఢిల్లీ తరహాలో అక్కడ పాఠశాలలు నిర్మిస్తున్నారన్నారు. తాము విద్య, వైద్యం, పరిశ్రమల గురించే మాట్లాడుతున్నామని ద్వేషం గురించి కాదన్నారు. ఈ క్లినిక్‌లకు వచ్చే రోగుల సమస్యలకు సంబంధించిన రికార్డులను వారి మొబైల్ నంబర్‌తో అనుసంధానం చేసి రాష్ట్రంలోని ఏ క్లినిక్‌లోనైనా వచ్చే విధంగా చేస్తున్నట్లు చెప్పారు. రోగుల రికార్డులను కంప్యూటరీకరిస్తామన్నారు.

ఎన్నికల సమయంలో పంజాబీలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్లు చెప్పారు. పంజాబ్‌ను బ్రిటిష్ వారికన్నా రాజకీయ నేతలే దోపిడీ చేశారని మండిపడ్డారు. ఆ దోపిడీని తాము అడ్డుకుంటున్నామన్నారు. దేశ రాజధాని ఢిల్లీ తరహాలోనే పంజాబ్‌లోనూ విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు ఆప్ సర్కార్ చర్యలు ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాళ్లను విదేశాల్లో శిక్షణకు పంపించాలని పంజాబ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యనందిస్తామంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా ఫిబ్రవరి 4న సింగపూర్‌కు తొలి విడతలో 36 ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాళ్లను పంపించబోతున్నారన్నారు.

# పరస్పరం గౌరవం, రక్షణతోనే స్వేచ్ఛా స్వాతంత్ర్యం

## ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**న్యూఢిల్లీ, జనవరి 27:** ఈ దేశంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉంటాయనే విషయాన్ని పౌరులెవ్వరూ మరిచిపోకూడదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భాగవత్ అన్నారు. మనమంతా పరస్పరం గౌరవించుకోవడం, రక్షించుకోవడం ద్వారా భారతీయులు గొప్పవారుగా అవుతారని ఆయన అన్నారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. దేశవాసుల్లో నెలకొన్న అంతర్గత కలహాలు, కుమ్ములాల వల్లనే బ్రిటిషర్లకు బానిసలుగా మారారే తప్ప శత్రువుల శక్తి సామర్థ్యాల వల్ల కాదని బి.ఆర్.అంబేద్కర్ అంటుండే వారని భాగవత్ అన్నారు. ఎవరైనా భారతదేశం స్వేచ్ఛా సమానత్వాలతో వర్ధిల్లాలంటే ప్రజల మధ్య సోదర భావాన్ని మరింతగా బలోపేతం చేసుకోవడం తప్ప మరో మార్గం లేదన్నారు. ప్రస్తుతం దేశంలో బానిసత్వం లేదు. ఆంగ్లేయులు ఎప్పుడో వెళ్లిపోయారు. మనం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నాం. కాని జనంలో ఉన్న సామాజిక అసమానతల వల్లే బానిసత్వం ఏర్పడుతుందని, దాన్ని సోదరభావంతో తుదముట్టించ వచ్చు. ఆ దృష్టితోనే మన రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమా నత్వంతోపాటుగా సౌభ్రాతృత్వం అనే పదానికి చోటు కల్పించారని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ గుర్తు చేశారు. అంతేకాకుండా రాజ్యాంగ పరిషత్‌లో అంబేద్కర్ చేసిన ప్రసంగాన్ని చదవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశం ప్రజ్ఞాపాటవాలు ఉండే దేశంగా, ఈ దేశ ప్రజలు సర్వదా చురుకుగా ఉండేలా, అలాగే ప్రపంచం బాగోగులపై యోచిస్తూ ఉండేలా దేశవాసులంతా ఓ తీర్మానం చేసుకోవాలన్నారు. మనం ప్రతిఒక్కరితో సమా నత్వంగా నడుచుకోవాలని, ప్రతిఒక్కరి స్వేచ ్ఛను తప్పకుండా గౌరవించాలని, దీన్ని ఒక్కరు తమ మనస్సులో పదిలపర్చుకోవడం కూడా స్వేచ్ఛ అని ప్రతిఒక్కరూ ఆ విధంగా నడుచుకొన్నప్పుడే అందరికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభిస్తాయని మోహన్ భాగవత్ అన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు పార్లమెంటులో సహృద్భావంతో జరిపే వాద ప్రతివాదాలు, చర్చలు దేశ అభివృద్ధి కోసమైతే మంచిదే కానీ, ఆ చర్చలు ఒకరిని ద్వేషించడానికి ఓ కారణంగా మారకూడదని ఆయన హితవు పలికారు. అలా కాకుండా.. పార్లమెంట్‌లో అనేక రాష్ట్రాలకు చెందిన ప్రజా ప్రతినిధులు గ్రూపులుగా ఏర్పడి పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. ఇది కొంతవరకు మంచిదే. ప్రజాస్వామ్యంలో.. ఇటువంటి పద్ధతుల ద్వారానే చర్చలు జరగడం, సమస్యలకు పరిష్కారం సాధ్యమతుంది. చర్చల ద్వారా పార్లమెంట్‌లో ప్రజాప్రతినిధులు ఎంత విభిన్నంగా ఉన్నప్పటికీ భిన్నత్వంలోనే ఐకమత్యాన్ని, సమానత్వాన్ని కూడా మరిచిపోకూడదని భాగవత్ అన్నారు. అలాగే జమ్‌దోలిలోని కేశవ విద్యాపీఠ్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన మోహన్ భాగవత్.. జాతీయ పతాకంలోని మూడు రంగుల ప్రాముఖ్యతను కూడా వర్ణించారు. ఉదా రంగు దేశంలోని శాశ్వత జీవితానికి చిహ్నమని, ఆ రంగు మన దేశ స్వభావమని అన్నారు. ఉదా రంగు.. నిరంతం తూర్పు నుంచి పడమరకు భానుడు లేలేత కిరాణాలతో ఉదయిస్తూ మధ్యాహ్నం కల్లా ప్రచండంగా వెలుగులు, కాంతిని, వేడిని ఇస్తూ.. సాయంత్రానికల్లా మళ్లీ నెమ్మ దిస్తూ ఇలా నిరంతరం శ్రమిస్తున్నట్లుగా ప్రతి భారతీయుడు దేశం కోసం సర్వదా శ్రమిస్తాడని, వ్యక్తి పరిజ్ఞానానికి, త్యాగానికి గుర్తు అని అన్నారు. అలాగే త్రివర్ణ పతాకంలోని మిగిలిన రెండు రంగుల్లో శ్వేతవర్ణం స్వచ్ఛత, అనుబంధానికి, ఆకుపచ్చ దేశ శ్రేయస్సుకు చిహ్నమని, దేశ పతాకాన్ని చూడగానే ఇదంతా ప్రతి ఒక్కరి మనస్సులో మెదలాలన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 99, మృతి ఒకరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,437

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 99 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,437కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,802మంది కోలుకోగా 1896 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,739కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,37,100కి చేరగా,79,88,585 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,29,567కి చేరింది.అందులో 67,56,807మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,72,796 చేరింది.అందులో 40,32,312మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,636కి చేరింది.అందులో 35,56,540 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



# ప్రపంచంలోనే అందమైన వ్యక్తి ఎవరో తేల్చేసిన శాస్త్రవేత్తలు

**లండన్, జనవరి27:** బ్రిటిష్ నటుడు రెగె జీన్ పేజ్‌ను ప్రపంచంలోనే అత్యంత అందైన వ్యక్తిగా శాస్త్రవేత్తలు ప్రకటించారు. సంప్రదాయ ఫేస్ మ్యాపింగ్ పద్ధతి గ్రీన్ గోల్డెన్ రేషియో ఆఫ్ బ్యూటీ ఫైని ఉపయోగించి ఈ విషయాన్ని తేల్చారు. ఈ విధానంతో ఓ వ్యక్తి ముఖం ఎంత పరిపూర్ణంగా ఉందో లెక్కకట్టవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. బ్రిటన్‌కు చెందిన కాస్మొటిక్ సర్జన్ డాక్టర్ జూలియన్ డి సిల్వా కంప్యూటరైజ్డ్ బ్యూటీపై మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా రెగె జీన్‌ను ప్రపంచంలోనే అత్యంత అందమైన వ్యక్తిగా నిర్ధారించారు. బ్యూటి ఫై మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా జీన్ పేజ్ కళ్లు, ముక్కు, కనుబొమలు, పెదాలు, దవడ, ముఖం అమరికను అంచనావేశారు. అతడి ముఖం 93.65 శాతం ఖచ్చితత్వంతో ఉన్నట్లు గుర్తించారు. జీన్ తర్వాతి స్థానంలో థోర్ సినిమా నటుడు క్రిస్ హెమ్స్‌వర్త్ 93.53 శాతంతో రెండో స్థానంలో ఉండగా, బ్లాక్ పాంథర్ నటుడు మిఖాయెల్ బి జోర్డాన్ 93.46 శాతం, సింగర్ హ్యారీ స్టైల్ 92.30 శాతంతో వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా డాక్టర్ జూలియన్ డి సిల్వా మాట్లాడుతూ బ్యూటి ఫై మ్యాపింగ్ టెక్నిక్ ఓ వ్యక్తి శారీరకంగా అందంగా ఉన్నాడని చెప్పేందుకు అవసరమైన అంశాలను విశ్లేషించి ఖచ్చితమైన ఫలితాలను వెల్లడిస్తాయన్నారు. ఆపరేషన్లు చేసేటప్పుడు కూడా ఇవి తమకు ఉపయోగపడతాయని చెప్పారు. ఇవే ప్రమాణాలను ఉపయోగించి జీన్‌ను అందమైన వ్యక్తిగా గుర్తించినట్లు చెప్పారు. అతడి కళ్లు, పెదాలు ఖచ్చితమైన స్థానాల్లో ఉండడంతో అతడి ముఖం అత్యంత అందమైనదిగా పరీక్షల్లో నిర్ధారణ అయిందని వివరించారు.

# బీహార్‌లో 100 మందిని కరిచిన కుక్క స్థానికుల దాడిలో హతం!

**అరా, జనవరి 27:** బీహార్‌లో ఓ వీధి కుక్క ఏకంగా 100మందికిపైగా కరిచింది. అరా పట్టణంలో ఈ దుర్ఘటన జరిగింది. కాగా, ఆ కుక్కను స్థానికులు చంపేసినట్లు తెలుస్తోంది. అయితే, అధికారులు దీనిని ఇంకా ధ్రువీకరించలేదు.



శివగంజ్, షిట్లాతోలా, కెజి రోడ్డు, మహదేవరోడ్డు, సినిమా రోడ్డు, సదర్ హాస్పిటల్ ప్రాంతాల్లో 100మందికిపైగా వీధి కుక్క కాటుకు క్షతగాత్రులయ్యారు. 92మంది ఇప్పటికే చికిత్స తీసుకోగా. .మిగతావారు ప్రస్తుతం జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని భోజ్‌పూర్ ఎస్‌పి ప్రమోద్‌కుమార్ తెలిపారు. పోలీసులతోపాటు పౌరులు కుక్క కోసం గాలిస్తున్నారని ఎస్‌పి తెలిపారు. కుక్కను పట్టుకునేందుకు భద్రతా సిబ్బందిని మోహరించినట్లు ఎస్‌పి తెలిపారు. బాధితులకు యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ వేయిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ నీరోజ్ భగత్ తెలిపారు. అయితే, స్థానికుల దాడిలో పట్టణంలోని దూద్ కటోరా ప్రాంతంలో బుధవారం రాత్రే ఆ కుక్క చనిపోయినట్లు చెబుతున్నారు.

# సింధు జలాల ఒప్పందాన్ని సవరించుకుందాం

## పాకిస్థాన్‌కు భారత్ నోటీస్



**న్యూఢిల్లీ, జనవరి 27:** సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో భారత్, పాకిస్థాన్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ఆ ఒప్పందాన్ని సవరించుకుందామని పాక్‌కు భారత్ నోటీస్ పంపినట్లు ప్రభుత్వవర్గాలు తెలిపాయి. సింధు జలాల ఒప్పంద కమిషనర్ల ద్వారా జనవరి 25న ఈ నోటీస్ పంపినట్లు ఆ వర్గాలు తెలిపాయి. పాక్ మొండి వైఖరి కారణంగానే నోటీస్ ఇవ్వాల్సి వచ్చిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని అమలు చేసే విషయంలో భారత్ ఎల్లప్పుడూ బాధ్యతతో వ్యవహరించింది. కానీ, పాక్ చర్యలు ఒప్పందం అమలుకు ఆటంకం కలిగిస్తున్నాయి. ఫలితంగా భారత్ ఇప్పుడు బలవంతంగా నోటీస్ జారీ చేయాల్సి వచ్చింది' అని ఆ వర్గాలు తెలిపాయి. ఈ నోటీస్‌తో భారత్,పాక్ మధ్య 90 రోజుల్లోగా చర్చలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నోటీస్ ద్వారా 62 ఏళ్ల కాలంలో నేర్చుకున్న పాఠాలతో ఈ ఒప్పందాన్ని అప్‌డేట్ చేసుకునేందుకు వీలు కలుగుతుంది. కిషన్‌గంగా, రాటిల్ జలవిద్యుత్ ప్రాజెక్టుల విషయంలో నెలకొన్న విభేదాలను పరిష్కరించుకునే విషయంలో గత ఐదేళ్లుగా పాక్ చర్చలను నిరాకరిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ నోటీస్ పంపామని భారత ప్రభుత్వవర్గాలు తెలిపాయి. కిషన్‌గంగా, రాటిల్ జలవిద్యుత్ ప్రాజెక్టులపై అభ్యంతరాలు వ్యక్తం చేసిన పాకిస్థాన్..వాటిని పరిశీలించేందుకు తటస్థ నిపుణులు కావాలని 2015లో అభ్యర్థన చేసింది. అయితే, ఆ తర్వాత యేడాదే ఆ అభ్యర్థనను వెనక్కి తీసుకుంది. మధ్యవర్తిత్వ న్యాయస్థానం తమ అభ్యంతరాలను పరిష్కరించాలని ప్రతిపాదించింది. పాక్ ద్వంద్వ వైఖరిని దుయ్యబట్టిన భారత్..ఈ వ్యవహారాన్ని తటస్థ నిపుణులకు అప్పగించాలని ప్రపంచ బ్యాంక్‌కు అభ్యర్థన చేసింది. ఈ పరిణామాలపై స్పందించిన ప్రపంచ బ్యాంక్..ఇరు దేశాల అభ్యర్థనలను నిలిపివేసింది. ఈ సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని అన్వేషించాలని ఇరు దేశాలకు సూచించింది. ఆ తర్వాత పాక్ ఒత్తిడితో ఇటీవల ప్రపంచ బ్యాంక్ తటస్థ నిపుణుల అభ్యర్థన, మధ్యవర్తిత్వ కోర్టు ప్రక్రియ..రెండింటినీ ప్రారంభించింది. దీనిపై భారత ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఒకే అంశంపై రెండు సమాంతర చర్యలు ఎలా చేపడ్తారని ప్రపంచ బ్యాంక్‌ను ప్రశ్నించింది. అలా చేయడం సింధు జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది. ఇలాంటి ఉల్లంఘనల కారణంగానే ఒప్పందం సవరణకు నోటీస్ జారీ చేశామని భారత ప్రభుత్వవర్గాలు తెలిపాయి. సింధు నదీ జలాల వివాదాన్ని పరిష్కరించేందుకు భారత్, పాక్ మధ్య 1960 సెప్టెంబర్ 19న ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై భారత మాజీప్రధాని నెహ్రూ, పాక్ మాజీ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. తొమ్మిదేళ్ల సుదీర్ఘ చర్చల అనంతరం ప్రపంచ బ్యాంక్ సహకారంతో ఇరు దేశాల మధ్య నదీజలాల పంపకాలు జరిగాయి. సింధు జల ఒప్పందంలో భాగంగా సింధు, జీలం, చీనాబ్ నదులు పాక్‌కు తక్కగా..రావి, బియాస్, సట్లెజ్ నదులు భారత్‌కు దక్కాయి. రెండు దేశాల మధ్య సహకారం కోసం సింధు శాశ్వత కమిషన్ ఏర్పాటు చేశారు. దీనికి రెండు దేశాల కమిషనర్లు బాధ్యులుగా ఉన్నారు.

# ఇడి దర్యాప్తు పరిధి మనీలాండరింగ్ వరకే: ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, జనవరి 27:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి కేవలం నగదు అక్రమ ప్రవాహ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) సెక్షన్ 3లో పేర్కొన్న నిర్వచనం పరిధిలోకి వచ్చే మనీ లాండరింగ్ నేరాలపై విచారణ, దర్యాప్తు చేసే అధికారాలు మాత్రమే ఉన్నాయి. అంతే తప్ప సదరు నేరానికి సంబంధించిన ఇతర అభియోగాలు, అక్రమాలపై విచారణ జరిపే పరిధి ఈడీకి లేదు" అని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. అలాంటి వాటిపై విచారణ జరపడం ఇతర అధీకృత సంస్థల బాధ్యత అని స్పష్టం చేసింది. తన విచారణలో భాగంగా అలాంటి ఇతర నేరాలకు సంబంధించి సాక్ష్యాధారాలు లభిస్తే దర్యాప్తు నిమిత్తం వాటిని సంబంధిత సంస్థలకు అందచేయాలని న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన తీర్పులో పేర్కొన్నారు.

# బిజెపి నేత ఫ్యామిలీ ఆత్మహత్య!

**భోపాల్, జనవరి 27:** బిజెపికి చెందిన మాజీ కార్పొరేటర్ కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాద ఘటన మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. అయితే తమ కుమారుడికి అరుదైన వ్యాధి వచ్చిన కారణంగానే తాము ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తండ్రి, బిజెపి నేత సంజీవ్ మిశ్రా తెలిపారు. తమ మృతికి ఇదే కారణమని చెప్పుకొచ్చారు. వివరాల ప్రకారం మధ్యప్రదేశ్‌లోని విదిషా జిల్లాకు చెందిన బిజెపి మాజీ కార్పొరేటర్ సంజీవ్ మిశ్రా (45)కు భార్య నీలం (42), ఇద్దరు కుమారులు అన్మోల్ (13), సార్థక్ (7) ఉన్నారు.



అయితే గత కొద్ది రోజులుగా సంజీవ్ కొడుకు అరుదైన కండరాల వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో తన కుమారుడి ఆరోగ్యాన్ని మెరుగయ్యేందుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా ఎన్ని ఆసుపత్రులు తిరిగినా అతడికి నయం కాకపోవడంతో సంజీవ్ మిశ్రా మనస్థాపానికి లోనయ్యారు. ఈ క్రమంలో సంచలన నిర్ణయం తీసుకున్నారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి కారణంగా దంపతులు ఒత్తిడికి లోనయ్యారు. ఈక్రమంలో తమ కుమారులిద్దరికీ విషం తాగించారు. అనంతరం భార్యాభర్తలిద్దరూ కూడా పాయిజన్ సేవించి ఆత్మహత్య చేసుకున్నారు. కాగా పిల్లలిద్దరూ ఘటనా స్థలంలోనే మృతిచెందగా, సంజీవ్‌మిశ్రా, నీలం మాత్రం చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు. అయితే వీరి ఆత్మహత్యకు ముందు సంజీవ్ మిశ్రా ట్విట్టర్ వేదికగా శత్రువుల పిల్లలకు కూడా దేవుడు ఈ వ్యాధి నుంచి తప్పించాలి. నేను నా పిల్లలను రక్షించలేదు, అందుకే ఇకపై జీవించాలని అనుకోవడం లేదు అంటూ కామెంట్స్ చేశారు. ఇక వీరి ఆత్మహత్యలపై స్థానిక బిజెపి నేతలు సంతాపం తెలిపారు.

# అండమాన్ ఆదివాసులకు ఆధునిక వైద్యం

## గిరిజనుల మనసు గెలిచిన డాక్టర్



**పోర్టుబ్లెయిర్, జనవరి27:** నాగరిక ప్రపంచానికి సుదూరంగా ఉండటమే కాదు, ఆధునికుల పొడ ఏ మాత్రం గిట్టని ఆదిమ ఆటవిక తెగ అది. తమ ప్రాంతంలోకి కొత్త వాళ్లెవరైనా వస్తే విషపూరిత బాణాలతో దాడికి తెగబడతారు. అందువల్లే అటువైపు తొంగి చూడటానికి కూడా ఎవరూ సాహసించరు. అలాంటి ప్రమాదకరమైన జరావాలున్న అండమాన్ దీవుల్లోని ఓ భూభాగంలోకి డాక్టర్ రతన్ చంద్రకర్ సాహసోపేతంగా అడుగుపెట్టడ మే కాకుండా తన వైద్య సేవలతో అక్కడి గిరిజన తెగ ప్రజల మనసును గెలుచుకున్నారు. అంటువ్యాధులతో అంతరించి పోతున్న స్థానిక జాతిని రక్షించారు. ఆధునిక వైద్యంతో వారిని నాగరిక ప్రపంచంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. నిరుపమానమైన డా.రతన్ చంద్ర సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది. కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ నికోబార్ దీవుల పాలనాధికారుల ఆదేశాలతో పోర్టుబ్లెయిర్‌కు 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న జరావా తెగ ఆవాస ప్రాంతమైన కడమ్టల, లఖ్రులుంగ్టలోకి 1998లో డాక్టర్ రతన్‌చంద్రకర్ భయ భయంగానే అడుగుపెట్టారు. ఆయనను చూడ గానే అక్కడి ప్రజలు చుట్టుముట్టారు. తొలుత ఓ గుడిసె లోకి ప్రవేశించిన రతన్ చంద్ర ఎలుగుబంటి దాడిలో గాయపడిన వ్యక్తి కి తొలుత వైద్యం చేశారు. ఆ తర్వాత క్రమంగా స్థానికులకు దగ్గరై అక్కడ ప్రబలిన మశూచి, కళ్లకలక వంటి వ్యాధుల నుంచి రక్షించారు. వైద్య సేవలతో ఆదుకున్న రతన్ చంద్రను స్థానికులు స్నేహితునిగా భావించి చేరువయ్యారు. అంతరించే ముప్పు నుంచి జరావాలను ఆ వైద్యుడు కాపాడారు.

# ప్రపంచదేశాలను వీడని మహమ్మారి కరోనా

## 67.44 కోట్ల మందికి వైరస్ 67.55 లక్షలమంది మృతి

**న్యూఢిల్లీ, జనవరి 27:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో అయితే కొత్త వేరియంట్లపట్లమరింతగా ఆందోళన వ్యక్తం అవుతోంది. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.44కోట్లమందికికరోనాసోకి వారిలో 67.55 లక్షలమందిచనిపోయారు. మరో 43,623 మందికి విషమంగా ఉంది. రికవరీలు 64.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.12 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాలపరంగాచూస్తే 24.45 కోట్లమందికి వైరస్ సంక్రమించి 20.02 లక్షలమందిచనిపోయారు. మరో 6580 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 24.01కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 24.21 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.32 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.95 లక్షలమందిచనిపోయారు. మరో 8994 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 11.80 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.43 లక్షలమంది ఇప్పటికి మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాలపరంగాచూస్తే మొత్తం 21.23 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.27 లక్షలమందిచనిపోయారు. మరో 17,174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 19.67కోట్లకుపైగానమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.76కోట్లమందికికరోనాసోకి వారిలో 13.46 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.56కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 6,32,263 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,484 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,54,371 మందిపరిస్థితి విషమించినట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.38కోట్లమందికికరోనాసోకి 25,205 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,47,440 మందిపరిస్థితి విషమంగా ఉంది.



# ప్రజల బాధలు పట్టించుకోరా సిఎంపై ప్రశాంత్ కిషోర్ సెటైర్లు!

**పాట్నా, జనవరి 27:** బీహార్ రాజకీయాలపై రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్‌పై ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. భాయ్ సాహెబ్‌కు ప్రజల గోగడు వినే సమయం కూడా లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే ట్విట్టర్ వేదికగా ఓ విడియోను షేర్‌చేసి నితీశ్ కుమార్ సర్కార్‌ను టార్గెట్ చేశారు. వివరాల ప్రకారం, బీహార్‌లోని రాఘోపూర్ ప్రజలు తమ ప్రాంతానికి రోడ్డు నిర్మాణం చేయాలని నిరసనలకు దిగారు. తమ నివాస ప్రాంతాల నుంచి ప్రధాన రహదారి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చూస్తూ రోడ్డుపై బైఠాయించి ఆందోళనలు చేపట్టారు.కాగా తమ గ్రామం మీదుగా డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్ వెళ్తున్నారన్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు తమ గోడు తెలిపేందుకు రోడ్లపైకి వచ్చారు. ఈ నేపథ్యంలో తేజస్వీ కాన్వాయ్‌కి లైన్ క్లియర్ చేసే క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. రోడ్డుపై నిరసనలు తెలుపుతున్న గ్రామస్తులను బలవంతంగా అక్కడి నుంచి ఖాళీ చేయించారు. దీంతో తేజస్వీ యాదవ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు నినాదాలు చేశారు. ఈ క్రమంలో తన వాహనాన్ని ఆపిన తేజస్వీ, వారితో కొద్దిసేపు మాట్లాడారు. కానీ రోడ్డు నిర్మాణం గురించి ఎలాంటి హామీ ఇవ్వకుండానే వెళ్లిపోయారు అంటూ ప్రశాంత్ కిషోర్ కామెంట్స్ చేశారు. మరోవైపు గ్రామస్తుల నిరసనలపై ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రోడ్డు నిర్మాణం కోసం రాఘోపూర్ ప్రజలు గత 30యేళ్లుగా పోరాడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా వారికి రోడ్డు సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మీడియాతో మాట్లాడుతూ, మా ప్రాంతంలో మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో పిల్లలు స్కూల్స్‌కు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బురద, వరద నీరు నిండిన రోడ్డు మీదుగా బడికి వెళ్లాల్సి వస్తోందంటున్నారు. రోడ్డు విషయంపై మేమంతా స్థానిక నేతలకు ఎన్నోసార్లు దరఖాస్తులు పెట్టుకున్నామని, ఫలితం మాత్రం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# మహారాష్ట్ర గవర్నర్‌గా కెప్టెన్ అమరీందర్‌సింగ్?

**ముంబయి, జనవరి 27:** మహారాష్ట్ర నూతన గవర్నర్‌గా బిజెపి నేత, పంజాబ్ మాజీ సిఎం కెప్టెన్ అమరీందర్‌సింగ్ నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర ప్రస్తుత గవర్నర్ భగత్‌సింగ్ కోష్యారీ(81) తన పదవికి రాజీనామా చేయాలనుకుంటున్నట్లు ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో ఆయన స్థానాన్ని కెప్టెన్ అమరీందర్‌తో భర్తీ చేయనున్నట్లు బిజెపి వర్గాల సమాచారం. కోష్యారీ తన పదవీకాలంలో పలుమార్లు మహారాష్ట్రలోని ప్రతిపక్షాల నుంచి విమర్శలు ఎదుర్కొన్నారు.

# భూమిని ముద్దాడనున్న గ్రహశకలం!

**కేప్ కెనావెరల్, జనవరి 27:** బుల్లి గ్రహశకలమొకటి భూమికేసి అత్యంత వేగంగా దూసుకొస్తోంది. ఆ క్రమంలో మనకు అత్యంత సమీపానికి రానున్నట్లు తెలిసింది. ఎంత దగ్గరికంటే, దక్షిణ అమెరికా దక్షిణాగ్రానికి ఏకంగా 3,600 కిలోమీటర్ల సమీపానికి. అంటే అంతరిక్షంలో తిరుగుతున్న మన సమాచార ఉపగ్రహాల కంటే కూడా భూమికి పదింతలు సమీపానికి వచ్చి పడుతుందన్నమాట. ఇది జరిగేది శుక్రవారం ఉదయం 5 గంటల 57 నిమిషాలకు. అయితే ఈ గ్రహశకలం భూమిని ఢీకొట్టే ప్రమాదం దాదాపుగా లేనట్టేనని నాసా చెబుతోంది. 'ఎందకంటే భూమి గురుత్వాకర్షణ శక్తి వల్ల దాని మార్గం బాగా మారిపోతుంది. ఒకవేళ అది భూ వాతావరణంలోకి ప్రవేశించినా దాదాపుగా గాల్లోనే మండిపోతుంది' అంటోంది. మహా అయితే దాని ముక్కలు ప్రమాదరహితంగా భూమిపై పడితే పడొచ్చుట. ఓ గ్రహశకలం భూమికి ఇంత సమీపానికి రావడం మనకు తెలిసి ఇదే తొలిసారన్న నాసా.



# తెలుగు చలనచిత్ర రంగాన రారాణి ఎప్పటికి జమునే!

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:**చలనచిత్రరంగంలో సుదీర్ఘకాలం కథానాయకులుగా రాణించిన నటులున్నారు.విశ్వవిఖ్యాతలున్నారు.వారి దీటు సినిమా రంగంలో గత శతాబ్దంలో 50 దశకం నుంచి ఇంచుమించు 80 దశకం వరకు కథానాయకగా రాణించిన నటి జమున,ఇది అతిశయోక్తిగా ఉన్న చరిత్ర చెప్పిన సత్యం.జమున అనగానే తెలుగు ప్రేక్షకులకు గుర్తుకు వచ్చే పాత్ర సత్యభామ.ఈ పాత్రలో ఆమె జీవించారు.రాజసం,అందుకుతగ పోగరు.అందగత్తెననే మిడిసి పాటును ఆమె ఈ పాత్రలో చొప్పించి మెప్పించారు.రంగస్థలంపై ఏమీర జాలగలడా నా ఆనతి సత్యాపతి " ప్రఖ్యాత నటులు స్దానం నరసింహారావు ఆడ పాత్రలో సత్యభావ ఆహార్యంలో నటించి ప్రేక్షక జనాన్ని



ఉర్రుతలూగించారు.అటువంటి పాత్రను శ్రీకృష్ణ తులాభారం చలనచిత్రంలో జమున నటించారు.ఈ పాత్రకు జమున సరిపోతుందా? మరో నటిని తీసుకుందామా? అన్న ప్రశ్న తలెతినప్పుడు నటరత్న నందమూరి తారకరామారావు,నిర్మాత రామానాయుడు(?) జమున వైపు మొగ్గు చూపారు.అనుహ్య నట చతురుడు.ఏ పాత్రనైనా మెప్పించే నందమూరిని మైమరిపిస్తూ ఈ చిత్రంలో ఆమె నటించారు.సత్యభామ పాత్రలో ఇమె ఒదిగి నటిస్తున్నప్పుడు తాను అమాయక చక్రవర్తిగానే మారిపోయాయనని ఎన్టీఆర్ ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు.ఈ చిత్రంలో ఏమీరజాలగలడా నా ఆనతి ఆ సత్యాపతి" అంటూ నేపథ్యంలో సుశీల పాడిన పాటకు చూపిన హోయలు,వగలు,ఒంపులు,సొంపులు ఆ నాటి కుర్రకారుకు హుషారునిచ్చాయి.ఆశ్చర్యంగా ఈ సినిమా విడుదలైన తరువాత దాదాపు దశాబ్దన్నర కాలానంతరం దివి ఉప్పెన బాధితులను ఆదుకునేందుకు 1977 నవంబర్ అనంతరం నందమూరి,అక్కినేని నాగేశ్వరరరావు నేతృత్వంలో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఆశ్చర్యం ఈ సందర భంగా శ్రీకృష్ణ తులాభారంలో రంగస్దలంపై సత్యభామగా నటించారు.ఆమె పాత్రోచితంగా కృష్ణ పాత్రలోని ఎన్టీఆర్‌ను కాలితో తన్నితే,అన్నగారు అభిమానులు వీరావేశం చూపించపోతే కంటి చూపుతో వారిని జమున అదుపులో పెట్టారంటారు.

## ఈ నెల 28న జిల్లాకు వన్‌మ్యాన్ కమిషన్ రాక

**అనంతపురం, జనవరి 27 ప్రభాతవార్త బ్యూరో** ఈ నెల 28వ తేది శనివారం బెంట ఒరియా, బోయ, వాల్మీకులకు సమస్యల అధ్యయనం, వినతిపత్రాలను స్వీకరించేందుకు ఐ.శామ్యూల్ ఆనంద్‌కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ నేతృత్వంలోని వన్‌మ్యాన్ కమిషన్ అనంతపురంకు రానున్నారని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిషన్ శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని రెవిన్యూ భవన్‌లో సమావేశాన్ని నిర్వహించి ఉదయం 10 గటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు బెంట ఒరియా, బోయ, వాల్మీకులకు చెందిన ప్రజలు, నాయకులు, సంఘాలు, ప్రజాప్రతినిధులు తదితరుల నుంచి వినతిపత్రాలను స్వీకరిస్తున్నారు. కావు, సంబంధిత ప్రజలు, నాయకులు, సంఘాలు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని తమ సమస్యలపై పాల్గొని తమ సమస్యలపై వన్‌మ్యాన్ కమిషన్‌కు వినతిపత్రాలను సమరించవచ్చునని జిల్లా కలెక్టర్‌పై ప్రకటనలో పేర్కొన్నారు.

# 50 వేల మంది ఉపాధ్యాయుల బదలీ!

## 13 జిల్లాల్లో కొన్ని సబ్జెక్టులకు పదోన్నతులు లేవు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం ప్రారంభమైన బదలీల ప్రక్రియలో సుమారు 50వేల మంది ఉపాధ్యాయులు బదలీ కాబోతున్నారు. లాంగ్ స్టాడింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులు బదలీ అవుతారు. వారితోపాటు 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు కూడా బదలీ కోరుకుంటారు. ఇలా రెండు రకాలుగా బదలీ కాబోయే వారు సుమారు 50వేల మంది వరకు ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. లాంగ్ స్టాడింగ్‌లో కొనసాగుతున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులు తప్పనిసరిగా బదలీ కావల్సి ఉంటుంది. ఉపాధ్యా యుల్లో(స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ) ఒకే పాఠశాలలో 8 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు.. అలాగే ఒకే పాఠశాలలో 5 సంవత్సరాలపాటు ప్రధానోపాధ్యాయులుగా కొనసాగుతున్న వారు కూడా తప్పనిసరి బదలీల్లో ఉంటారు. వీరు బదలీల కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదు. వారిని ఖాళీ ప్రాంతాల్లోకి నేరుగా ప్రభుత్వమే బదలీ చేయనుంది. ఇలా తప్పనిసరి బదలీ అయ్యే వారు సుమారు 25వేల మంది వరకు ఉంటారు. వీరు కాకుండా 2 సంవత్సరాలు పూర్తి చేసుకుని బదలీ కోసం దరఖాస్తు చేసుకునే వారు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కలిపి సుమారు 25వేల మంది ఉంటారు. ఇలా మొత్తంగా 50వేల మంది వరకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఉంటారు. గత ఏడాది జనవరిలోనే జీవో 317 ద్వారా జిల్లాలకు కేడర్ స్ట్రెంత్ ప్రకారం బదలీలు చేశారు. ఇలా బదలీలు కాబడిన వారిలో సుమారు 24వేల వరకు ఉన్నారు. వారికి ఇప్పుడు జరిగే బదలీల్లో అవకాశం ఇవ్వలేదు. వారి సర్వీస్ కేవలం ఏడాది మాత్రమే పూర్తయిన నేపథ్యంలో వారికి బదలీలకు ప్రభుత్వం అవకాశమివ్వలేదు.

దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌జీటీలు స్కూల్ అసిస్టెంట్‌లు, ప్రధానోపాధ్యా యులు కలిపి 50వేల మంది వరకు బదలీ కాబోతున్నారు. ప్రస్తుతం జరిగే పదోన్నతుల్లో స్పౌజ్ కేసులు పెండింగ్‌లో ఉన్న 13 జిల్లాల్లో 3 సబ్జెక్టులకు పదోన్నతులు లభించే అవకాశం లేదు. రెండు రోజుల క్రితం స్పౌజ్ అప్పీల్స్‌లో భాగంగా సుమారు 418 మందికి బదలీలకు అవకాశమిచ్చారు.

వారికి బదలీలకు అవకాశమిచ్చిన నేపథ్యంలో 13 జిల్లాల్లో ఇంగ్లీష్, గణితం, ఫిజిక్స్‌వంటి సబ్జెక్టులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించే అవకాశం లేకుండా పోయింది. అలాగే మిగిలిన 19 జిల్లాల్లో కొందరు జూనియర్లకు కూడా స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించే అవకాశం ఏర్పడబోతోంది.

దీంతో ప్రస్తుతం ప్రారంభమైన ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల్లో కొన్ని చోట్ల ఒకరకమైన పరిస్థితులు ఉంటే.. మరికొన్ని చోట్ల పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉంటున్నాయి.

## 15 షరతులతో షర్మిల పాదయాత్రకు పోలీసుల అనుమతి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్రకు వరంగల్ పోలీసులు అనుమతి ఇచ్చారు. ఈనెల 28వ తేది నుంచి పాదయాత్ర కొనసాగించేందుకు అనుమతి కావాలని కోరగా ఫిబ్రవరి 2వ తేది నుంచి పాదయాత్ర కొనసాగేందుకు అనుమతి ఇచ్చారు. 15 షరతులతో అనుమతి ఇచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం ప్రారంభం కావాల్సిన యాత్ర ఫిబ్రవరి 2వ తేది నుంచి కొన సాగతనుంది. పాదయాత్ర ఆగిన చోట నర్సంపేట నియోజకవర్గం శంకరమ్మ తాండ నుంచి పాదయాత్ర ప్రారంభం కానుంది. ప్రజాప్రస్థానం పాదయాత్ర ఇప్పటికే 3512 కిలో మీటర్లు పూర్తికాగా నాలుగు వేల కిలోమీటర్లు పూర్తిచేసేందుకు 25 రోజులు పాటు పాదయాత్ర సాగనుంది. ముగింపు సభ పాలేరు నియోజక వర్గంలో భారీ ఎత్తున నిర్వహించేందుకు పార్టీ యాంత్రాంగం సిద్దం చేస్తు న్నారు. ఎక్కడా లేని విధంగా, ఎవరికి లేని విధంగా తన పాదయాత్రకు షరతులు పెట్టడంపై షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పాదయాత్ర కెసి ఆర్ పాలనకు అంతిమయాత్ర అన్నారు. ప్రజలు బ్రహ్మరథం పడుతుందే కెసిఆర్‌కు భయం పట్టుకుందన్నారు. ప్రశ్నించే గొంతును నొక్కాలని చూస్తు న్నారని, అందుకే 15 షరతులతో అనుమతి ఇచ్చారన్నారు.

# జగన్‌ను ఎదుర్కోలేకే పార్టీలన్నీ ఏకమవుతున్నాయి



లబ్దిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

- నారా లోకేష్‌ను ప్రజలే కాదు.. టిడిపి నేతలు విశ్వసించడం లేదు
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, జనవరి 27 ప్రభాతవార్త బ్యూరో**రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనేలమన్న ప్రతిపక్ష పార్టీలన్ని ఏకమవుతున్నాయని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రుద్రం పేట పంచాయితీలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోజడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతోకలిసి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రను ప్రజలే కాదు టీడీపీ నేతలు కూడా విశ్వసించే పరిస్థితి లేదన్నారు. పాదయాత్ర చేస్తే అధికారంలోకి వస్తారన్న భ్రమలో ఉన్నారని, ఆచరణలో అది వాస్తవం కాదన్నారు. 2014లో టీడీపీ అధికారంలోకి రావడానికి నాటి రాష్ట్ర విభజనతోపాటు కొన్ని ప్రత్యేక పరిస్థితి ఉందన్నారు. అయితే ఐదేళ్ల టీడీపీ పాలనలో టీడీపీ నేతల స్వార్థప్రయోజనాలు, అవినీతి పాలన, సంక్షేమాన్ని విస్మరించడం వంటి కారణాల వల్ల ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయారన్నారు. అంతేకాకుండా 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పని చేసినా ఏ ఒక్క నాడు సంక్షేమ పాలనను అందించలేక పోయారన్నారు. అంతేకాకుండా నాడు ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన 2 రూపాయల కిలో బియ్యం పథకాన్ని కూడా అధికారంలోకి రాగానే 5.50 రూపాయలు చేసి ఎన్టీఆర్ పాలనకు తిలోదకాలు ఇచ్చారన్నారు. అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలనను అందించి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అదే స్ఫూర్తితో నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హోహన్‌రెడ్డి తండ్రి ఒక్క అడుగు ముందుకు వేస్తే నేడు జగన్‌మోహన్‌రెడ్డి రెండు అడుగులు ముందుకు వేస్తూ సంక్షేమ పాలనను అందిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్నారన్నారు. ముఖ్యమంత్రిని ఎదుర్కొనే వంటరిటీ ఎదుర్కొనలేమన్న భయంతోనే నేడు ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమవుతున్నాయని విమర్శించారు. ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం కాకుండా స్వార్థం కోసం ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమవుతున్నాయని ప్రజలు కూడా ఈ విషయాన్ని గమనిస్తున్నారన్నారు. సంక్షేమ పాలన కావాలంటే వైఎస్ఆర్‌సిపినే కొనసాగాలన్న ఆకాంక్ష ప్రజల్లో అభిప్రాయం ఉందన్నారు. నేడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎక్కడకు వెళ్తున్న ప్రజా ఆకాంక్ష స్పష్టంగా వెల్లడవుతోందని, తమ సమస్యలను వైసీపీ ప్రభుత్వం ద్వారానే తీరుతాయన్న భావనతో వ్యక్తిగత సమస్యలను కూడా తమ దృష్టికి తీసుకొస్తుండటం ప్రజా విశ్వాసానికి నిదర్శనం అన్నారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకు నిబంధనలు పెడుతున్నారన్న టీడీపీ నేతల ప్రచారం వాస్తవం కాదన్నారు. ప్రతిపక్షమైన అధికార పక్షమైనా నిబంధనల మేరకే నడుచుకోవాలని అన్ని పార్టీలకు ఒకే నిబంధన ఉంటుందని గుర్తించుకోవాలన్నారు. కేవలం ప్రభుత్వంపై బురద జల్లేందుకే టిడిపి నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అదే విధంగా ముఖ్యమంత్రి మూడున్నరేళ్ల పాలనలో కోవిడ్ వంటి విపత్తు ఎదురైనా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా 1.20లక్షలు, వైద్య రంగంలో 65వేలు ఉద్యోగాలు భర్తీ చేశారని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకే పనిచేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, ఎంపిపి వరలక్ష్మి, వైస్‌ఎంపిపి బాలాజీ, జడ్పిటిసి చంద్ర, సర్పంచు సుగాలి పద్మావతి, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, నాయకులు ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆదినారాయణనాయక్, గౌస్‌బేగ్, చింతకుంట మధు, కృష్ణవేణి, గోవిందు, చంద్రశేఖర్‌రెడ్డి, కార్పోరేటర్లు సైఫుల్లాబేగ్, అనిల్‌కుమార్‌రెడ్డి, సంపంగి రామాంజినేయులు, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## అల్పపీడనంగా మారనున్న ఉపరితల ఆవర్తనం

**న్యూఢిల్లీ, జనవరి 27:** ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం మారనుంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో తూర్పు భూమధ్య రేఖా ప్రాంతానికి ఆనుకోని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అది అల్పపీడనంగా మారనుంది. అనంతరం పశ్చిమ వాయవ్య దిశగా ఈ అల్పపీడనం మూడు రోజులపాటు నెమ్మదిగా కదులుతుందని భారత వాతావరణ విభాగం (ఐఎండి) అంచనా వేసింది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 29, 30 తేదీల్లో ఎపిలో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడతాయని తెలిపింది. ప్రధానంగా దక్షిణ కోస్తాంధ్రలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. సాధారణంగా జనవరి మొదటి వారం తర్వాత బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడవు. అయితే ప్రస్తుతం సముద్రంపై తేమ అధికంగా ఉండడంతో ఉపరితల ఆవర్తనం, అల్పపీడనం ఏర్పడడానికి కారణం అవుతోందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కాగా ఎపిలో చలి తీవ్రత కొనసాగుతోంది. ఉత్తరకోస్తా, రాయలసీమలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాలతోపాటు రాయలసీమలో రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాలతోపాటు రాయలసీమలో రాత్రి ఉష్ణోగ్రతలు అత్యల్పంగా నమోదవుతున్నాయి.



## ఎన్‌టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో అగ్నిప్రమాదం

- నిముషాల్లో దగ్ధమైన బొమ్మల దుకాణాలు
- రూ.50 లక్షల ఆస్తినష్టం
- బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చిన ప్రభుత్వవిప్ ఉదయభాను

**జగ్గయ్యపేటపెనుగంచిప్రోలు, జనవరి 27, ప్రభాతవార్త :**ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మతల్లి దేవస్థానం సమీపంలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. గురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం తెల్లవారుఝాము వరకు మొత్తం 19 దుకాణాలు పూర్తిగా కాలిపోయి బుడిదగా మిగిలిపోయాయి. అయితే ఎలాంటి ప్రాణనష్టంగాని, ఎవరికి గాయాలు కాని కాకపోవటం ఒక ఓదార్పు. పేద వర్గాలకు చెందిన వారు ఆలయం వద్ద ఏర్పాటుచేసుకున్న ప్లాస్టిక్ బొమ్మలు అమ్మె ఈదుకాణాలు పూర్తిగా కాలిపోవటంతో వారి కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. విద్యుత్ షార్క్‌సర్క్యూట్ కారణంగా ఈప్రమాదం సంభవించి ఉంటుందని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. అయితే అగ్నిప్రమాద సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక కేంద్ర సిబ్బంది హుటాహుటిన తరలివచ్చి మంటలు చుట్టుపక్కలకు విస్తరించకుండా నిరోధించగలిగారు. లేకుంటే మరొపక్కగల 20 దుకాణాలు, దేవస్థాన పొంగళ్ల షెడ్డు కూడా అగ్నికి ఆహుతి అయ్యేవి. అంతే కాకుండా పొంగళ్ళ షెడ్డువద్ద దాదాపు 30కి పైబడిన గ్యాస్‌సిలెండర్లు ఎప్పుడూ ఉంటాయి. ప్రమాదం ఇటుపక్క జరిగివున్నా, లేక విస్తరించినా జరిగే ప్రమాదం మరింత ఘోరంగా ఉండేది. ప్రభుత్వ యంత్రాంగ నిర్లక్ష్యం, దేవస్థాన అధికారులు పాటింపజేయాల్సిన జాగ్రత్తలపై ఎలాంటి అజమాయిషి లేకపోవటం వలన తరచుగా ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. తిరుపతమ్మవారి తిరునాళ్ళ మహోత్సవాలు ఫిబ్రవరి 5వ తేదీ నుండి ప్రారంభం కానుండటంతో దుకాణాదారులు సరుకు స్టాక్ తెచ్చుకుని సర్దుకున్నారు. ఇవన్నీ కూడా బూడిద కుప్పలా మారిపోయాయి. అగ్నిప్రమాద సమాచారం తెలుసుకున్న ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి రవికుమార్, స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు వూట్ల నాగేశ్వరరావు, చేని కుమారి రాంబాబు, కాకాని హరి, టిడిపి మండలపార్టీ అధ్యక్షులు చింతల సీతరామయ్య సంఘటన స్థలానికి వచ్చి బాధితులకు అండగా నిలిచారు. కాగా బాధితులకు రూ.5 లక్షల నష్టపరిహారం అందివ్వాలని బిజెపి నాయకులు, అలాగే బిఎస్‌పి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అగ్నిప్రమాదంలో దుకాణాలు కోల్పోయిన వారందరికి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను హామీ ఇచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం పెనుగంచిప్రోలు విచ్చేసిన ఉదయభాను బాధితుల ద్వారా వారికి కలిగిన కష్టనష్టాలను ఆలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తక్షణ సాయంగా బాధితులందరికి రూ.10 వేలు అందజేస్తామని, దుకాణాలను ఏర్పాటుచేస్తామని, సంవత్సరం పాటు ఈ దుకాణాలకు అద్దెలేకుండా చూస్తామని, సిఎం సహాయనిధి నుండి బాధితులకు సహాయం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రమాదం గురించి దేవాదాయశాఖ మంత్రి, కమిషనర్‌కు విన్నవించటం జరిగిందని వారు కూడా ఆదుకునేందుకు సానుకూలంగా స్పందించారని వివరించారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా శ్రమించాలి

- మల్కాజ్‌గిరి ఎంపి, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**దౌల్తాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని దౌల్తాబాద్ మండలకేంద్రంలోని చెన్నకేశవ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన మండల నాయకులు కార్యకర్తల సమావేశంలో పిసిసి అధ్యక్షుడు, ఎంపి రెవంత్‌రెడ్డి అన్నారు.ఈ సంధర్భంగా ఎంపీ రెవంత్‌రెడ్డి మాట్లాడుతూ...దేశంలో బీజేపీ,బీఆర్‌ఎస్ పార్టీలు కులాల మధ్య,మతాల ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డి హితవుపలికారు.ఈ సంధర్భంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో భారత్‌లో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టిన సంధర్భంగా రాహుల్ సందేశాన్ని ప్రతీ గుండెకు,ప్రతీ ఇంటికి చేర్చేందుకు హాత్‌సే హాత్ జోడో కార్యక్రమానికి ఏఐసీసీ పిలుపునిచ్చిందని రేవంత్‌రెడ్డి అన్నారు.అనంతరం కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలసమావేశంలో ఆయన మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయ వంతం చేయాలని ఆయన అన్నారు.ప్రతి ఇంటికి హాత్ సే హాత్ జోడో స్టికర్లు అంటించాలని కోరారు.2009 కంటే ముందు కొడంగల్ పరిస్థితి ఎలా ఉండేదో ఒకసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీకి గుర్తింపు తేవాలన్నారు. రావులపల్లి, మద్దూర్, కోయిల్‌కొండకు డబుల్ రోడ్డు తీసుకొచ్చిన గనత తనదేనని అన్నారు.కృష్ణా జలాలు తెస్తా అని చెప్పిన వాళ్ళు కనీసం దౌల్తాబాద్ చెరువు తూము మూతపడితే తట్టెడు మట్టి తీయలేదని అన్నారు.ఏ ఊర్లో ఇందిరమ్మ ఇళ్లు లేదో ఆ ఊర్లో కాంగ్రెస్ పార్టీ ఓటు అడగదని అన్నారు.ఏ ఊర్లో బీఆర్‌ఎస్ పార్టీ డబుల్‌బెడ్రూం ఇవ్వలేదో ఆ ఊర్లో కూడా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఓట్లు అడగొద్దని అన్నారు.ఇందుకు డ్రామరావు సిద్దమా అని సవాల్ విసిరారు.నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొడంగల్‌లో జరిగిన అభివృద్ధి తప్ప,ఈ అమిదేళ్లలో కొడంగల్‌కు మీరు చేసిందేంటి,అని ప్రశ్నించారు.

# రుణం పెంపు కోసం అదనపు అనుమతికి యత్నాలు

- చివరి క్వార్టర్‌లోనే నిధుల ఒత్తిడి అధికం
- రిజర్వ్ బ్యాంక్‌తో రాష్ట్ర ఆర్థిక శాఖ సంప్రదింపులు
- 2022-23లో రుణ లక్ష్యం రూ.53,970 కోట్లు
- ఎఫ్ఆర్ఎంబి కింద రూ.37,650 కోట్లకు కుదింపు


**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరం మరో రెండు నెలల్లో ముగుస్తుండటంతో, రుణ పరిమితి పెంపుపై ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఆర్థిక నియంత్రణలో భాగంగా బడ్జెట్‌లో పేర్కొన్న అప్పుల్లో కేంద్రం కోత పెట్టిన కారణంగా నిధుల సమస్య తలెత్తింది. మరోవక్క ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చివరి కార్వర్టర్‌లోనే నిధులు అత్యవసరం కానున్నాయి. చివరి కార్వర్టర్ కావడంతో చెల్లింపులకు సంబంధించి వివిధ శాఖలకు నిధులే అత్యవసరం కావడంతో ఆర్థిక శాఖ మల్లగుల్లాలు పడుతోంది. ఈ నేపథ్యంలోనే రుణ పరిమితిని పెంచే విషయంలో రాష్ట్రం తీవ్ర యత్నాలు చేస్తోంది. ఇందుకుగాను ఆర్థిక శాఖ అధికారులు రిజర్వ్ బ్యాంక్‌తో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ విధంగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనపు రుణాలకై అనుమతి కూడా తెచ్చుకుంది. ఇదే విధంగా తమకు కూడా రుణ పరిమితి పెంచుతుందనే నమ్మకంతో అధికారులు ఉన్నారు. ఇదే సమయంలో కేంద్రంలోని వివిధ శాఖల్లో రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేయాలని ఆయా విభాగాల అధికారులు ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారు. కాగా 2022-23 వార్షిక బడ్జెట్‌లో 53,970 కోట్ల రూపాయల రుణాలు చే సేకరించనున్నట్లు పేర్కొంది. అయితే ఆర్థిక నియంత్రణలో భాగంగా ఎఫ్ఆర్ఎంబికి లోబడి కేంద్రం ఈ అప్పుల్లో 14,520 కోట్ల రూపాయలకు కోత పెట్టి 39,450 కోట్ల రూపాయలకే అనుమతించింది. అయితే తాజాగా ఇప్పుడు అందులో మళ్లీ 1,800 కోట్ల రూపాయలకు కోత పెట్టి 37,650 కోట్ల రూపాయల వరకే అప్పులు చేసేందుకు అవకాశం ఉన్నట్లు స్పష్టత ఇచ్చింది. ఈ లెక్కన బడ్జెట్ అంచనాల్లో మొత్తం 16,320 కోట్ల రూపాయల మేర కోత పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇటీవల వరకూ 31 వేల కోట్ల రూపాయలకు పైగా అప్పులు సేకరించింది. కేంద్రం పెట్టిన కోతలు పోను ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా ఇంచుమించు 6,650 కోట్ల రూపాయలకే వీలుంది. అయితే ప్రతీ నెలా రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఖర్చులకే సరిపోని పరిస్థితి నెలకొంది. కేవలం అప్పుల మీదే ఆధారపడి రైతు బంధు తదితర పథకాలతో పాటు, ఇప్పటికే చేసిన అప్పులకు కిస్తీలు, వాటికయ్యే వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీలకే దాదాపు రూ.19 వేల కోట్లు కట్టాల్సి వస్తోంది. ఇందుకు గాను ప్రతీ నెలా సగటున రూ.1,583 కోట్లను బడ్జెట్ నుండి చెల్లిస్తోంది. ఇవి కాకుండా పాత అప్పుల వాయిదాలకు కనీసం నెలకు రూ.2 నుండి 3 వేల కోట్ల వరకూ కడుతోంది. ఈ నేపథ్యంలో ప్రతీ నెలా దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు పైగా కిస్తీలు, వాటికి వడ్డీలకే పోతున్నాయి. దీనికి తగినట్లుగా ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో జనవరి నుండి మార్చి వరకూ చివరి క్వార్టర్‌కు సంబంధించి నిధుల వినియోగం పెద్దఎత్తున చేయాల్సి ఉంటుంది. ఈ చివరి క్వార్టర్‌లో కేవలం రూ.15,500 కోట్లకు మాత్రమే అప్పులు చేసేందుకు అవకాశం ఉండడంతో లావాదేవీలు పూర్తి చేయాల్సిన తరుణంలో ఈ నిధులు ఏ మూలకూ రావని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆర్థిక సంవత్సరం ముగిసే సమయం దగ్గర పడుతుండడంతో వివిధ విభాగాలకు చెల్లించాల్సిన నిధులు తప్పనిసరి కావడంతో రుణ పరిమితిని పెంచాలని రిజర్వ్ బ్యాంక్ అధికారులను రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు కోరుతున్నారు.

## నాబార్డుతో రూ.3000 కోట్ల రుణం

### తక్షణం రైతులకు చెల్లింపులు

### పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** వానాకాలం సీజన్‌లో పౌరసరఫరాల సంస్థ రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపు చేయడానికి నాబార్డు ద్వారా రూ.3000కోట్ల రూపాయల రుణం తీసుకోవడం జరిగిందని పౌరసరఫరా సంస్థ చైర్మన్ సర్ధార్ రవీందర్‌సింగ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా జరిగిన పౌరసరఫరాల సంస్థ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రుణ సేకరణ నిమిత్తం నిర్వహించిన టెండర్లో నాబార్డు సింగిల్ టెండర్ వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన రుణపరిమితి నిబంధనలకు అనుగుణంగా నాబార్డు నుంచి రుణ సేకరణ జరిపినట్లు తెలిపారు. ఈ యేడాది వానాకాలంలో పౌరసరఫరాల సంస్థ 9.65లక్షల మంది రైతుల నుంచి రూ.13,189 కోట్ల విలువ చేసే 64.12 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రూ.3000కోట్ల రూపాయల్లో రూ.500కోట్ల వరకురైతులకు చెల్లింపులు చేయగా, మిగిలిన మొత్తం గతంలో తీసుకున్న స్వల్పకాలిక రుణాలను తిరిగి చెల్లించ డానికి ఉపయోగపడుతుందని చైర్మన్ సర్ధార్ రవీందర్‌సింగ్ తెలిపారు.






# వెండి'తెర' సత్యభామ

టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. సీనియర్ నటి జమున (86) మృతితో తెలుగు చిత్రపరిశ్రమకు మరో అరుదైన కథానాయిక శాశ్వతంగా దూరమై అనంత లోకాలకు చేరింది. తెలుగు, తమిళం సహా ఇతర దక్షిణాది భారత భాషల్లో 200కు పైగా చిత్రాల్లో సమున నటించారు..అంతేకాదు, హిందీ సినిమాల్లోనూ నటించారు. 'మిలన్' (1967)లో ఉత్తమ సహాయ నటిగా ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు గెలుచుకున్నారు.. ఇది మూగ మనసులు (1964) కి హిందీ రీమేక్.. జమున వ్యక్తిగతం గురించి పరిశీలిస్తే ఆమె కర్ణాటకలోని హంపిలో జన్మించారు.. ఆమె అసలు పేరు జానాబాయి.. ఆమెతల్లిదండ్రులు నిప్పని శ్రీనివాసరావు, కౌసల్యా దేవి.. జమున తల్లిదండ్రులు కులాంతర వివాహం చేసుకున్నారు.. ఇది ఆ కాలంలో చాలా అరుదైన సంఘటన.. తండ్రి శ్రీనివాసరావు వ్యాపారవేత్త.కాగా జమున బాల్యం గుంటూరుజిల్లా దుగ్గిరాలలో గడిచింది.. అసలు పేరు జనాబాయి. జన్మనక్షత్రం రీత్యా నది పేరు ఉండాలని జోతిష్యులు చెప్పటంతో ఆమె పేరు ను జమునగా మార్చారు. అంతేకానీ సినిమా కోసం ప్రత్యేకంగా ఆమె పేరు మార్చుకోలేదు.. సీనియర్ నటుడు దివంగత జగయ్యది కూడ దుగ్గిరాల కావటంతో జమున కుటుంబానికి జగ్గయ్యతో కొంత పరిచయం ఏర్పడింది. సహజంగా బెరుకు అనేది లేని జమున పాఠశాల విద్యనుంచే నాటకాలపై ఆకర్షితురాలయ్యారు.



ఆంధ్రప్రదేశ్‌లోని, గుంటూరు జిల్లా, 'ఆంధ్రాప్యారిస్' తెనాలికి సమీపంలోని మండూరు గ్రామంలో 'ఖిల్జీ రాజ్యపతనం' అనే నాటిక ప్రదర్శన కోసం నటుడు జగ్గయ్య ప్రత్యేకంగా జమునను ఎంపికచేసి తీసుకెళ్లారు. ఇదే నాటికలో మరో ప్రముఖ నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు కూడ నటించారు.. ఆపై నాటక ప్రదర్శనల్లో జమున ప్రతిభ నలుమూలలా పాకటంతో సినిమా అవకాశాలు ఆమెను వెతుక్కుంటూ వచ్చాయి..

**స్వగతం:** 1936 ఆగస్టు 30న జమున జన్మించారు. పాఠశాలలోనే రంగస్థల నటిగా కెరీర్ ప్రారంభి ఆ తర్వాత జమున తల్లి ప్రోత్సాహంతో గాత్ర సంగీతం, హార్మోనియం నేర్చుకున్నారు. అప్పట్లో డాక్టర్ గరికిపాటి రాజారావు తను నటించిన 'మా భూమి' అనే స్టేజీ షో చూసి 1952లో ఆయన తీసిన 'పుట్టిల్లు' సినిమా లో నటించే అవకాశం కల్పించారు.. జమున భర్త జూలూరి రమణారావు శ్రీ వెంక టేశ్వర విశ్వ విద్యాలయంలో జువా లజీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. జమునతో ఆయన వివాహం 1965 లో జరిగింది.. కాగా జమున భర్త 2014లో గుండెపోటుతో మృతి చెందారు.వీరికి కుమారుడు వంశీ కృష్ణ, కుమార్తె స్రవంతి ఉన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వీరుంటున్నారు.



### సత్యభామగా ఎనలేని క్రేజ్

ఎన్ని పాత్రల్లో నటించినా బాగా పేరొచ్చింది సత్యభామ పాత్రే.. ఆ పాత్రలో ఇప్పటికీ ఆమె తప్ప మరొకరిని ఊహించలేం అన్నట్టుగా నటించారు. 'వినాయకచవితి' చిత్రంలో తొలిసారిగా సత్య భామగా ఆమె కన్పించారు. ఆ తర్వాత 'శ్రీకృష్ణతులాభారం' చిత్రంలో కూడ అదే పాత్రలో కన్పించారు. ఈసినిమాలో సత్యభామ ఆహార్యం గురించి ఆమె ఎన్నో జాగ్ర తలు తీసుకున్నారట..

**తొలి అడుగు:** బివి రామానందం తీసిన 'పుట్టిల్లు' ఆమె తొలి చిత్రమైంది.. ఆ తర్వాత అక్కినేని నాగేశ్వరరావు, జగ్గయ్య, నందమూరి తారక రామారావు వంటి నటుల సరసన నాయికగా నటించి ప్రేక్షకులను మెప్పించారు.

**సినీ'తెర' సత్యభామ:** దాదాపు 200 చిత్రాల్లో తిరుగులేని కథానాయికగా నిలిచిన జమున టాలీవుడ్ లెజండరీ హీరోల సరసన నటించారు. అక్కినేని, ఎన్టీఆర్, జగ్గయ్య, శోభన్‌బాబు తదితర నటుల సరసన హీరోయిన్‌గా తెరపై మెప్పించారు. ఎన్ని పాత్రల్లో నటించినా ఆమెకు బాగా పేరొచ్చింది సత్యభామ పాత్రే... ఆ పాత్రలో ఇప్పటికీ ఆమె తప్ప మరొకరిని ఊహించలేం అన్నట్టు గా నటించారు. 'వినాయకచవితి' చిత్రంలో తొలిసారిగా సత్యభామ గా ఆమె కన్పించారు. ఆ తర్వాత 'శ్రీకృష్ణ తులా భారం' చిత్రంలో కూడ అదే పాత్రలో కన్పించారు. ఈసినిమాలో సత్యభామ ఆహార్యం గురించి ఆమె ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారట.. దర్శకుడు కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలోని పాత్రే ఆమె పేరు తెచ్చి పెట్టింది. కళపై ఉన్న ఆసక్తితో నాటకాల్లో 'బుర్రకథ బ్రహ్మ' నాజర్ వద్ద శిక్షణ తీసుకోవటం తన నట జీవితానికి పట్టం కట్టిందన్నారు. ఆమె చేసిన 'మిస్సమ్మ', 'ఇల్లరికం', 'లేత మన సులు', 'గుం డమ్మ కథ' చిత్రంగా విజయవంతమై రజతోత్సవాలు జరుపుకున్నాయి. 'మహానటి' సావిత్రిని 'అక్కా..'. అని పిలిచే జమున అప్పట్లో మహా నటి సావిత్రికి జమున సమకా లికురాలు అయి నప్పటికీ సావిత్రిని అక్కయ్యా.. అని పిలిచేవారు.. అయితే జమున అంద చందాలకు ఆ రోజుల్లో వీరాభిమా నులు, యువ తరం లేనే లేరు.. అమె అందాల రూపాన్నే ఊహించుకునే అభిమానులు ఎందరో.. పలు క్లాసిక్ చిత్రాల మేటి హీరోయిన్‌గా ఆ స్పురద్రూపాన్ని మర్చి పోవటం అంత తేలికయ్యేది కాదు.



### సావిత్రిని మించిన అందగత్తెగా మంచి ఫాలోయింగ్

అప్పట్లో సావిత్రిని మించిన అందగత్తెగా జమునకు మంచి ఫాలోయింగ్ ఉండేదంటే అతిశయోక్తి కాదు. జమున తెలుగు సినిమా నటి గా ఖ్యాతి ఘడించారు. తెలుగు మాతృభాష కాకపోయినప్పటికీ తెలుగు నేలపై పెరిగి, తెలుగు చలన చిత్రసీమలో అరుదైన కథానాయికగా గుర్తింపు పొందారు.

**ఓసారి దుగ్గిరాలలో..** మహానటి సావిత్రి సైతం నాటక ప్రదర్శనలు ఇచ్చేవారు.. ఓసారి అనుకోకుండా దుగ్గిరాలలో సావిత్రి ప్రదర్శన ఇచ్చే తరుణంలో జమున ఇంటిలోనే వారు దిగారు. అలా చిత్ర సీమకు ముందే సావిత్రిని 'అక్కా' అని పిలుస్తూ సాగా రామె.. సావిత్రి స్ఫూర్తితో జమున నాటకాల్లో నటిం చటం మొదలు పెట్టారు. ఆ తరు ణంలోనే ప్రముఖ నటుడు జగ్గయ్య వీరిద్దరికీ నాటకాల్లో అవకాశాలు కల్పిస్తూ వాటికి ఆయనే దర్శ కత్వం వహించేవారు.

**తొలిచిత్రం 'పుట్టిల్లు':** జమున తొలిచిత్రం 'పుట్టిల్లు' ఆ తర్వాత 'దొంగరా ముడు', 'మిస్సమ్మ', 'చిరంజీ వులు', 'ముద్దుబిడ్డ', 'భాగ్యరేఖ', 'భూకైలాస్', 'ఇల్లరికం', 'గులేబకావళి కథ', 'గుం డమ్మ కథ', 'బొబ్బిలి యుద్ధం', 'మంచి మనిషి', 'మూగమనసులు', 'రాముడు–భీముడు', 'మంగ మ్మ శప థం', 'దొరికితే దొం గలు', 'తోడు–నీడ', 'పూల రంగడు', 'రాము', 'మట్టిలో మాణిక్యం', 'పడంటి కాపురం', 'తాసి ల్దార్ గారి అమ్మాయి', 'సంసారం', 'మనుషులంతా ఒక్కటే', 'ఉండమ్మా బొట్టుపెడతా' .. ఇవన్నీ జమున కెరీర్‌లో చరిత్రలో నిలిచిపోయే క్లాసిక్ మూవీస్..

**ఎన్టీఆర్, ఎఎన్నార్‌లకు సరిజోడు:** అగ్ర హీరోలు ఎన్టీఆర్, ఎఎన్నా ర్‌ల సరసన సరిజోడు హీరోయిన్ జమున తన నటనా విశ్వరూ పాన్ని చాటుకున్నారు. 'ఉండమ్మా బొట్టుపెడతా' చిత్రంలో కృష్ణ సరసన నటించారు. ఆసినిమాతో కృష్ణకు ఫ్యామిలీ ఆడియెన్స్‌లోనూ అప్పట్లో మంచి గుర్తింపు దక్కింది.. అంతేకాకుండా స్టార్‌డమ్ కోసం దాదాపు 12 ఏళ్లుగా పరితపిస్తున్న శోభన్‌బాబుకు జమునతో నటించిన 'తాసిల్దార్ గారి అమ్మాయి' ఆయ నకు పెద్ద బ్రేక్ ఇచ్చింది.. అంతేకా కుండా హరనాథ్‌తో జమున నటిం చిన చిత్రాలే ఆయనికి హీరోగా మంచి పేరుతెచ్చిపెట్టాయి.. కృష్ణంరాజును 'రెబల్‌స్టార్'గా నిలిపిన 'కటకటాల రుద్రయ్య'లో జమున కృష్ణంరాజుకు జోడీగా, అలాగే తల్లిపాత్రలో విలక్షణ పాత్రల్లో నటించారు. ఇలా అనేక మంది స్టార్‌హీరోలకు విజయనాయికగా ఆమె అలరించారు.

**అందుకున్న పురస్కారాలు:** 1968లో ఉత్తమ సహాయ నటిగా 'మిలన్' చిత్రానికి ఫిల్మ్‌ఫేర్ పుర స్కారం. 1964లో ఉత్తమ సహా య నటిగా 'మూగ మనసులు' చిత్రానికి ఫిల్మ్‌ఫేర్ అవార్డు, 2008 లో ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ జాతీయ పురస్కారం, 2021 సెప్టెంబర్ 17న సాక్షి మీడియా 2019, 2020 ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమంలో 'జీవిత సాఫల్య పురస్కారం' అందుకున్నారు.

**రాజకీయరంగ ప్రవేశం:** సినిమా తారలుగా రాణించి రాజకీయాల్లో ప్రవేశించిన కథానాయికల్లో జమున ముందువరుసగా ఉంటారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ అంటే ఆమెకు ఎనలేని అభిమానం, గౌరవం నన్ను రాజకీయాల్లోకి లాక్కొచ్చాయని అమె అనేవారు.అంటూ ఆమె తన రాజకీయ జీవితం గురించి చెప్పేవారు.. 1980ల్లో కాంగ్రెస్ పార్టీ చేరిన జమున రాజమండ్రి నియోజక వర్గం నుంచి 1989లో లోక్‌సభకు పోటీ చేసి ఎన్నికల్లో విజయం సాధించారు.. ఆ తర్వాత రాజకీయాల నుంచి తప్పుకున్నారు. 1990లో బిజెపీ తరపున పార్టీ ప్రచారం చేశారు.

**ఆమె చేసిన కొన్ని చిత్రాలు**

పుట్టిల్లు, నిరుపేదలు, బంగారు పాప, వదినగారి గాజుఉల, దొంగరాముడు, సంతోషం, చింతామణి, చిరంజీవులు, తెనాలి కామకృష్ణ, భాగ్యరేఖ, దొంగల్లో దొర, వినాయక చవితి, సతీ అనసూ య, భూకైలాస్, పెళ్లినాటి ప్రమా ణాలు, శ్రీకృష్ణ మాయ, పెళ్లినాటి ప్రమాణాలు, శ్రీకృష్ణమాయ, అప్పు చేసి పప్పు కూడు, ఇల్లరికం, వచ్చిన కోడలు నచ్చింది, సిపాయి కూతురు, కృష్ణప్రేమ, మోహినీ రుక్మాంగద, ఖడ్గవీరుడు, ఈడూ జోడూ, వీర సేనాపతి, రాముడు–భీముడు,



దొరికితే దొంగలు, పల్నాటి యుద్ధం, శ్రీకాకుళ ఆంధ్ర మహా విష్ణుకథ, పెళ్లిరోజు, అత్తా ఒ కోడలే, ఏకవీర, మేనకోడలువంటి చిత్రాలతోపాటు 2021లో అన్నపూర్ణమ్మగారి మనవడు చిత్రాల్లో నటించారు.




తన కంటే చిన్న వారితో సైతం హీరోయిన్‌గా నటించి అలరించారామె. సత్యభామగా తెరపై ఆమె అభినయం తీరు, అనితర సాధ్యం.. అమె ఎందరో నవ తరం హీరోలకు జీవితాన్నిచ్చారు కూడ.. తనకంటే చిన్న వయసు హీరోల సరసన నటించిన వారికి జీవితాన్నిచ్చిన అరుదైన నటి.

**200 చిత్రాల హీరోయిన్‌గా జమున చరిత్రలో నిలిచారు. భౌతికంగా దూరమైనా.. ఇప్పటికీ, ఎప్పటికీ తెలుగు లోగిళ్లలో జమున వెలుగులు ప్రసరిస్తూనే ఉంటాయి..**

✦ కె.సురేష్‌బాబు


















## 'రావణాసుర' ఫస్ట్ గ్లింప్స్

ధమాకా, వాల్తేరు వీరయ్య చిత్రాల్లో రెండు విభిన్నమైన పాత్రల్లో అలరించిన మాస్ మహా రాజ రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శ కత్వం వహిస్తున్న తన తాజా చిత్రం 'రావణా సుర'లో యాక్షన్ ప్యాక్డ్



పాత్రలో కన్పించ నున్నారు. ఈ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ రవితేజ ఆర్‌టి టీమ్‌వర్క్స్, అభిషేక్ నామా అభిషేక్ పిక్చర్స్ నిర్మాణంలో గ్రాండ్‌గా రూపొందుతోంది.. రవితేజకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మేకర్స్ ఈచిత్రంలో రవితేజ పాత్రను పరిచ యం చేస్తూ గ్లింప్స్‌ను విడుదల చేశారు. రవితేజ డ్యూయల్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో కన్పించారు. లాయర్‌గా పవర్‌ఫుల్‌గా కన్పిస్తూనే మరో గెటప్‌లో స్టైలిష్‌గా ఆకట్టుకున్నారు. రెండు గెటప్‌ల్లో సిగార్ తాగుతూ కన్పించారు. ఓ అజ్ఞాత వ్యక్త అమ్మాయిలను చంపటం కూడ వీడియోలో కన్పిస్తుంది. టీజర్ అవుట్ స్టాండింగ్‌గా ఉంది. రవితేజపాత్ర చాలా ప్రత్యేకంగా ఉంటుందని తెలుస్తోంది. సుధీర్‌వర్మ ఈచిత్రంలో రవితేజను లాయర్ పాత్రలో మును పెన్నడూ చూడని విధంగా హై యాక్షన్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. సుశాంత్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో అనూఇమ్మా న్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా,దీక్షా నగార్కర్, పూజిత పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తు న్నారు. ఏప్రిల్ 7న వేసవిలో రావణాసుర థియేటర్లలో విడుదల కానుంది.

## 'హంట్' డిఫరెంట్ మూవీ:

నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా భవ్య క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత వి.ఆనందప్రసాద్ నిర్మించిన చిత్రం హంట్.. సీనియర్ హీరో శ్రీకాంత్, భరత్‌నివాస్ ప్రధానపాత్రల్లో నటించారు.. మహేష్ దర్శకత్వం



వహించారు. గురువారం థియేటర్లలో విడుదలై హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది.. సుధీర్‌బాబు మాట్లాడుతూ, సినిమాకు మంచి స్పందన వస్తోందన్నారు. అందరికీ ధన్యవాదాలు అని అన్నారు. దర్శకుడు మహేష్, నటుడు భరత్, సినిమాటోగ్రాఫర్ అరుల్ విన్సెంట్ తదితరులు మాట్లాడారు.

## రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా



యువ హీరో రక్షిత్ అట్లూరి హీరోగా, కోమలి ప్రసాద్ హీరోయిన్‌గా రూపొందుతున్న చిత్రం శశివదనే.. గోదావరి నేపథ్యంలో సినిమా తెరకెక్కుతుంది.. గౌరి నాయుడు సమర్పణ లో ఎస్‌విఎస్ కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లి ఎజి ఫిల్మ్ కంపెనీ పతాకాలపై సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వంలో అహితేజ బెల్లంకొండ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. త్వరలోనే ఈసినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది.. శుక్రవారం నిర్మాత అహితేజ బెల్లంకొండ టైటిల్ ప్రోమోను విడుదల చేశారు.

## 'మైఖేల్' ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తుంది:

హీరో సందీప్‌కిషన్ గతంలో ఎన్నడూ లేనివిధంగా యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో కన్పించనున్న ప్రతిష్టాత్మక చిత్రం మైఖేల్... సందీప్ కిషన్ తొలి పాన్‌ఇండియా చిత్రమిది.. రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ సేతుపతి, వరలక్ష్మీశరత్‌కుమార్, దివ్యాంక కౌశిక్, వరుణ్ సందేశ్, గౌతమ్‌మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు..



కరణ్ సి ప్రొడక్షన్స్, ఎల్ఎల్‌పి , మోస్ట్ హ్యాపె నింగ్ ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్‌పి కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి.. భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహనరావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి నారా యణదాస్ నారంగ్ సమర్పకులు.. ఫిబ్రవరి 3న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో దర్శకుడు రంజిత్ జయకోడి మీడియాతో మాట్లాడారు. మాది చెన్నై, దర్శకుడిగా మూడు సినిమాలు చేశాను. నా తొలి చిత్రం విజయ్ సేతుపతిగారితో చేశాను. తర్వాత హరీష్ కళ్యాణ్‌తో మరో సినిమా చేశాను.. మూడో సినిమా కూడ విడుదలకు సిద్ధమవుతోంది.. మైఖేల్ నాకు నాలుగో సినిమా..మైఖేల్ మూవీ ఒక జోనర్ అని చెప్పలేం.. ఇందులో 70,80 90 అలా మూడు కాలాలు ఉంటాయి.. ఎక్కువ భాగం 90లో ఉంటుంది. కథ చాలా ఆసక్తికరంగా ఉంటుంది.. గ్యాంగ్‌స్టర్ డ్రామా ఉన్న బ్యూటిఫుల్ రొమాంటిక్ లవ్‌స్టోరీ ఇది.. మా నిర్మాతల ప్రోత్సాహాన్ని అభినందించాలి.. సినిమాను క్వాలిటీగా తీయటం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపారు... సినిమా అయిదు భాషల్లో విడుదల చేస్తున్నాం..

## ధోని ఎంటర్‌టైన్‌మెంట్స్ 'ఎల్‌జిఎం' ప్రారంభం



మహేంద్ర సింగ్ ధోనీ సాక్షి ప్రొడక్షన్ హౌస్, ధోనీ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తున్న ఎల్‌జీఎం షూటింగ్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది.. సాక్షితో పాటు పలువురు ప్రముఖులు పూజా కార్యక్రమానికి హాజరయ్యారు.. నూతన దర్శకుడు రమేష్ తమిళమణి దర్శకత్వం వహిస్తున్నారు. సాక్షి కాన్సెప్ట్‌తో స్వయంగా రూపొందిస్తున్నారు. నటులు హరీష్ కళ్యాణ్, నదియా, ఇవానా ప్రధానపాత్రలు పోషిస్తున్నారు.

# తొలి టి-20లో భారత్ ఓటమి

## 21 పరుగుల తేడాతో కివీస్ గెలుపు

## వాషింగ్టన్ సుందర్ ఒంటరిపోరాటం వృథా




**రాంచి:** న్యూజిలాండ్‌తో వన్డేసిరీస్ క్లీన్‌స్వీప్‌చేసిన ఉత్సాహంతో ఉన్న టీమిండియా తొలి టి-20లో బోల్తాపడింది. సూర్యకుమార్‌యాదవ్, వాషింగ్టన్ సుందర్ మినహా ఏ ఒక్కరూ చెప్పుకోదగిన విధంగా ఆడలేకపోయారు. అటు బౌలర్లుకూడా భారీగా పరుగులు సమర్పించుకున్నారు. దీనితో కివీస్‌జట్టు చేతిలోభారత్ 21 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. 30 బంతుల్లో 59 పరుగులు చేసి న్యూజిలాండ్ విజయంలో కీలకపాత్రపోషించిన డారెల్ మిచెల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా వచ్చాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 176 పరుగులు చేసింది. 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఆదిలోనే మూడు వికెట్లను కోల్పోయి కష్టాల్లోపడింది. ఇషాన్‌కిషన్ నాలుగు పరుగులుచేసి ఐదు బంతుల్లోనే ఔట్ అయ్యాడు. రాహుల్‌త్రిపాఠి ఆరు బంతుల్లో ఒక్కరన్ తీయలేకపోయాడు. శుభమన్‌గిల్ ఆరుబంతుల్లో ఏడుపరుగులేచేసి పేలవప్రదర్శన చూపించాడు. తక్కువస్కోరుకే వీరంతా పెవిలియన్‌చేరారు. దీనితో భారత్ 3 ఓవర్లలో 15పరుగులకే మూడువికెట్లను నష్టపోయింది. అనంతరం క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్‌యాదవ్ తాను ఎదుర్కొన్న తొలిబంతినే బౌండరీ దాటించి తన ఉద్దేశం చాటిచెప్పాడు. తనదైన శైలిలో మైదానం నలువైపులా షాట్లు ఆడి భారత శిబిరంలో ఉత్సాహం నింపాడు. కెప్టెన్ హార్దిక్‌పాండ్యానుంచి ఆతడికి మంచి సహకారం అందింది. ఇద్దరూ కలిసి భారత ఇన్నింగ్స్ నిర్మించేపనిచేసారు. ఈ క్రమంలో సూర్యకుమార్‌యాదవ్ 34 బంతుల్లో 47 పరుగులు, ఆరుఫోర్లు రెండుసిక్స్‌లు చేసాడు. ఇదే ఊపులో భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించి ఇష్‌సోదీ బౌలింగ్‌లో ఫిన్ అలెన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌చేరాడు. తర్వాత కాసేపటికే హార్దిక్ పాండ్యా కూడా ఔట్ అయ్యాడు. 20బంతుల్లో 21 పరుగులు చేసి బ్రాస్‌వెల్ బౌలింగ్‌లో రిటర్న్‌క్యాచ్ ఇచ్చి ఔట్‌అయ్యాడు. చివరిలో యువఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ భారత శిబిరంలో ఆశలు రేపాడు. కేవలం 25 బంతుల్లోనే టి20ల్లో తొలి అర్ధసెంచరీ నమోదుచేసాడు. అయితే అప్పటికే చేయాల్సిన పరుగులు ఎక్కువగా ఉండటం రన్‌రేట్‌పెరగడంతో ఆతడు పోరాడినా ఫలితం దక్కలేదు. చివరి ఓవర్లో భారత విజయానికి 33 పరుగులు కావాల్సి ఉండగా 11 పరుగులుమాత్రమే వచ్చాయి. అర్ధసెంచరీ తర్వాత మరో మూడు బంతులు ఎదుర్కొన్న వాషింగ్టన్ సుందర్ అదనంగా పరుగులేమీ చేయకుండానే పెవిలియన్ చేరాడు. అటు బంతితోనూ రాణించిన వాషింగ్టన్ సుందర్ కీలక సమయంలో ఒకేఓవర్‌లో రెండు వికెట్లను పడగొట్టి కివీస్ జోరుకు కళ్లెంవేసాడు. నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 155పరుగులు చేసిన భారత్ 21పరుగుల తేడాతో ఓడిపోయింది. భారత బౌలర్ అర్ష్‌దీప్‌సింగ్ చివరి ఓవర్‌లో 27 పరుగులు సమర్పించుకున్నాడు. కివీస్ విజయంలో ఈపరుగులే కీలకమయ్యాయి. న్యూజిలాండ్ బౌలర్లలో బ్రాస్‌వెల్ రెండు, మిచెల్‌శాంట్నర్ రెండు, ఫెర్గుసన్ రెండు వికెట్లు తీయగా జాకోబ్, ఇష్‌సోదీలు తలోవికెట్ తీసారు. భారతబౌలర్లలో వాషింగ్టన్‌సుందర్ రెండు వికెట్లు తీయగా కుల్దీప్ యాదవ్ అర్ష్‌దీప్‌సింగ్, శివమ్‌మావి తలోవికెట్ తీసారు.







## ఇక్కడే మొదలు.. ఇదే నాకు వీడ్కోలు!

### చివరి గ్రాండ్‌స్లామ్ ఓటమి తర్వాత సానియా మీర్జా

**మెల్‌బోర్న్:** భారత టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా తన చివరిగ్రాండ్‌స్లామ్ మ్యాచ్‌నోటమితో ముగించింది. ఆస్ట్రేలియా ఓపెన్ మిక్సెడ్ డబుల్స్‌లో ఫైనల్‌చేరిన సానియా తుదిమ్యాచ్‌లో మాత్రం ఓటమి పాలయింది. రోహన్ బోపన్నతో కలిసి మిక్సెడ్ డబుల్స్‌లో ఫైనల్స్‌చేరుకున్న సానియా బ్రెజిల్‌కు చెందిన లూసియా స్టెఫాని రఫెల్ మాటోస్ చేతిలో 6:7, 2:6 తేడాతో ఓటమి చవిచూసింది. తన కుమారుడు చూస్తుండగా చివరి గ్రాండ్‌స్లామ్ మ్యాచ్ ఆడిన సానియా భావోద్వేగానికి లోనయింది. మెల్‌బోర్న్‌లోనే తన కెరీర్ ప్రారంభం అయిందన్న సానియా గ్రాండ్‌స్లామ్ కెరీర్‌ను ఇక్కడే ముగించానని సంతృప్తిని వ్యక్తంచేసింది. తన కొడుకు చూస్తుండగా గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడతానని తానెప్పుడూ ఊహించలేదంటూ హైదరాబాదీ టెన్నిస్‌ప్లేయర్‌ఉద్వేగానికి గురైంది. సానియా మాట్లాడిన విడియోను ఆస్ట్రేలియా ఓపెన్ ట్వీట్‌చేసింది. 18 ఏళ్లక్రితం మెల్‌బోర్న్‌లో సానియా తొలిసారి గ్రాండ్‌స్లామ్ బరిలోకి దిగింది. 2005లో జరిగిన ఆస్ట్రేలియా ఓపనెన్ సింగిల్స్ థర్డ్‌రౌండ్‌లో తాను సెరీనా విలియమ్స్‌చేతిలో ఓడిన అంశాన్ని సానియా గుర్తుచేసుకుంది. సానియాతో కలిసి ఆడటం తనకెంతో ప్రత్యేకమని రోహన్ బోపన్న తెలిపాడు. దురదృష్టవశాత్తూ మేం టైటిల్ గెలవలేకపోయాం కానీ భారత టెన్నిస్‌కు నువుచేసిన సేవలకు ధన్యవాదాలు అంటూ తన సహచరప్లేయర్‌కు బోపన్న వీడ్కోలుపలికాడు. ఆరవ ఏటనే టెన్నిస్ ప్రారంభించిన సానియా 2003లో వింబుల్డన్ ఛాంపియన్‌షిప్స్ బాలికల డబుల్స్ టైటిల్‌ను గెలిచింది. 2004లో హైదరాబాద్ ఓపెన్ డబుల్స్ టైటిల్‌నునెగ్గింది. 2013లో ఆమె సింగిల్స్‌నుంచి రిటైర్ అయింది. 20 ఏళ్లపాటు టెన్నిస్ ఆడిన సినాయా ఇటీవలే టెన్నిస్‌కు పూర్తిగా రిటైర్మెంట్‌ప్రకటించింది. ఆస్ట్రేలియా ఓపెన్, దుబాయిఓపెన్ తర్వాత ఆటనుంచి తప్పుకుంటానని చెప్పింది. వచ్చేనెలలో దుబాయ్ ఓపెన్‌తర్వాత సానియా ఆటకుపూర్తిగా విరామం ప్రకటిస్తున్నది. సానియా కెరీర్‌లో ఆరు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు, 43 డబుల్స్‌టైటిళ్లు గెలిచింది. తొలిమిక్స్‌డ్ డబుల్స్ భాగస్వామి కూడా రోహన్ బోపన్న కావడం గమనార్హం. పాకిస్థాన్ క్రికెటర్ షోయబ్‌మాలిక్‌ను సానియా వివాహమాడింది.

## ఇంటివాడయిన అక్షర్‌పటేల్



**ముంబయి:** భారత క్రికెటర్ అక్షర్‌పటేల్ ఇంటివాడయ్యాడు. వడోదరలో మేహ పటేల్‌ను పెళ్లాడాడు. వివాహానికిముందే అక్షర్ న్యూజిలాండ్ వన్డేసిరీస్‌కు దూరంగా ఉన్నాడు. తన పెళ్లికి సంబంధించిన ఫోటోలు విడియోలను పటేల్‌షేర్‌చేయలేదు. అతడి ఫ్యాన్స్‌మాత్రం ట్విట్టర్‌లో ఫోటోలు, విడియోలను షేర్‌చేసారు. మేహ డైటీషియన్ న్యూట్రీషియన్‌నిస్టుగా పనిచేస్తున్నారు. డిటీ మేహాపేరిట ఓ సొంతకెండర్‌కూడా ప్రారంభించింది. అక్షర్‌మేహా వాలాకాలంగాస్నేహితులు ఇద్దరూ తర్వాతప్రేమలోపడ్డారు. 2022 జనవరి 20న అక్షర్ తన పుట్టినరోజున ఇద్దరి నిశ్చితార్థం జరిగింది. మేహ పటేల్‌పరంగామాస్తే సోషల్ మీడియాలో చురుకుగా ఉంటుంది. ఇన్‌స్టాలో రీల్స్ పోస్టుచేయడమంటే ఇష్టం. ఆమె తన చేతిపై అక్షర్ అనే అక్షరాలు టాటూ వేయించుకున్నారు. శ్రీలంకతో ముగిసిన టి20 వన్డే సిరీస్‌లలో అక్షర్ అద్భుతంగా రాణించాడు. శ్రీలంకతో జరిగిన రెండో టి20లో సూర్యకుమార్ బాగా ఆడిన అక్షర్ 31 బంతుల్లో 65 పరుగులుచేసి జట్టును గెలిపించే యత్నంచేసాడు. సంగీత్‌ఫంక్షన్‌లో కూడా అక్షర్‌మేహా దంపతులు డ్యాన్స్‌చేయగా బంతిని బ్యాట్‌తోకొట్టినట్లు తర్వాత క్యాచ్ అందుకున్నట్లు అక్షర్ స్టెప్పులేసాడు. క్రికెటర్లు జయదేవ్ ఉనద్కత్, మహ్మద్‌కైఫ్ తదితరులు వీరి పెళ్లికి హాజరయ్యారు.

## పెళ్లయిన వెంటనే క్రికెట్‌పై రాహుల్ ఫోకస్!

**ముంబయి:** బాలివుడ్ తార అతియాశెట్టిని పెళ్లిచేసుకున్న క్రికెటర్ ఓపెనర్ కెఎల్‌రాహుల్ వెనువెంటనేక్రికెట్‌పై ఫోకస్ పెట్టేసాడు. ఫిబ్రవరిలో జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుండటంతో ఇప్పటినుంచే జిమ్‌లో కసరత్తులు ప్రారంభించాడు. జిమ్‌లో చెమటచిందిస్తున్న విడియోను క్రికెటర్‌ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. పెళ్లికారణంగా న్యూజిలాండ్‌తోసిరీస్‌కు దూరం అయిన రాహుల్ ఫిబ్రవరి రెండున జట్టుతో కలుస్తున్నాడు. నాగ్‌పూర్‌వేదికగా భారత్‌ఆస్ట్రేలియామధ్య తొలిటెస్టుజరుగుతుంది. అంతకుముందు ముంబయిలో భారత క్రికెటర్లు సన్నాహక శిబిరం నిర్వహిస్తారు. ఈక్యాంప్‌లో రాహుల్ ఇతర క్రికెటర్లతోకలిసి రెడ్‌బాల్ క్రికెట్ ప్రాక్టీస్‌చేస్తాడు. సొంతగడ్డమీద వచ్చినెలనుంచే టెస్టు మ్యాచ్ ఆడటంతో ఈ క్యాంప్ అత్యంత కీలకంగా మారింది. ప్రమాదానికిలోనయిన రిషబ్‌పంత్ బోర్డర్‌గావస్కర్ ట్రోఫీకి దూరం కావడంతో టెస్టుల్లోనూ రాహుల్ వికెట్‌కీపర్‌గా వ్యవహరించాల్సి రావచ్చు. బంగ్లాదేశ్ సిరీస్‌లో రాహుల్ బ్యాట్‌తోపెద్దగా రాణించ లేదు. కానీ ఆసీస్‌తో టెస్టుసిరీస్‌లో రాహుల్ రాణించగలడని అభిమానులు ధీమాగా ఉన్నారు.



## కీలకపదవిలో బ్రియాన్‌లారా

**పోర్ట్‌ఆఫ్‌స్పెయిన్:** వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ బ్రియాన్ లారాకు కీలకపదవి లభించింది. దశ దిశలేకుండా ఉన్న జట్టును గాడినపెట్టేందుకు లారాను పర్ఫార్మెన్స్ మెంటార్‌గా బాధ్యతలఅప్పగించింది. కొన్నాళ్లుగా విండీస్ జట్టు ప్రదర్శన నాసిరకంగా తయారైంది. చిన్నజట్లచేతిలోనూ అనూహ్యంగా పరాజయాలు చవిచూస్తున్నది. విండీస్‌ను గాడినపెట్టేందుకే లారాను ఈ పదవికి ఎంపికచేసినట్లు క్రికెట్ వెస్టిండీస్‌ప్రకటించింది. మూడు ఫార్మాట్లకులో జాతీయ జట్టు బోర్డు అకాడమీ కోసం పనిచేస్తాడు. వ్యూహాత్మక సలహాలతోపాటు గేమ్‌సెన్స్‌ను మెరుపరిచేందుకు ప్రధాన కోచ్‌కు ఆతడు సాయం చేస్తాడు. ఆటగాళ్లు, కోచ్‌లతో గడిపానని, క్రికెట్ వెస్టిండీస్‌తో చర్చించానని, గేమ్‌పరంగా ఆటగాళ్లకు సహకరించగలని విశ్వసిస్తున్నట్లు తెలిపాడు.

## ఫైనల్స్‌కు చేరిన అండర్19 ఉమన్ ఇండియా!

### కివీస్ జట్టుపై 8 వికెట్లతేడాతో ఘనవిజయం



**న్యూఢిల్లీ:** భారత్ అమ్మాయిలు రికార్డు కొట్టేసారు. అండర్ 19 మహిళల టి20ప్రపంచకప్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లారు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలిసెమీఫైనల్‌లో భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అంతకుముందు డైనమిక్ సిరీస్‌లో కివీస్‌ను 5:0తో చిత్తుచేసిన భారత మహిళలు మెగా టోర్నీ నాకౌట్ మ్యాచ్‌లోనూ అదేజోరు చూపించారు. ఎనిమిది వికెట్ల తేడాతో 34 బంతులు మిగిలి ఉండగానే విజయాన్నందించారు. ముందు బ్యాటింగ్ ప్రారంభించిన న్యూజిలాండ్ తొమ్మిది వికెట్లనష్టానికి 107 పరుగులు చేయగా భారత జట్టు లక్ష్యచేదనలో రెండు వికెట్లనష్టానికి 110 పరుగులుచేసి ఫైనల్‌కు దూసుకువెళ్లింది. ముందుగా బౌలర్లు ప్రత్యర్థిని తక్కువస్కోరుకే పరిమితం చేయగా అద్భుత ఫామ్‌లో ఉన్న ఓపెనర్ శ్వేత అజేయ అర్ధసెంచరీతో జట్టును విజయతీరాలకు చేర్చింది. సెమీస్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ షఫాలీ వర్మ 10 పరుగులవద్దనేఔట్ అయింది. కానీ టోర్నీ ప్రారంభంనుంచి నిలకడగా రాణించిన శ్వేతా సంజయ్‌సెహ్రావత్ 45 బంతుల్లో 61 పరుగులుచేసి నాటౌట్‌గానిలిచింది.విజయానికి 15 పరుగుల దూరంలో సౌమ్య ఔటయినా తెలుగు అమ్మాయి గొంగడి త్రిష ఐదుపరుగులతో కలిసి శ్వేత లాంఛనంగా మ్యాచ్‌ముగించింది. ఇక అమ్మాయిల అండర్19 టి20 ప్రపంచకప్ నిర్వహిస్తుండటం ఇదేతొలిసారి. కాగా ఈటోర్నీలో ఫైనల్‌చేరిన తొలిజట్టుగా టీమిండియా రికార్డుసాధించింది.

---

# 11 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

## సెన్సెక్స్, నిఫ్టీల భారీ పతనం



**ముంబై, జనవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. కీలక సూచీలు రెండు శాతానికిపైగా కుంగి ఇన్వెస్టర్లను కోలుకోలేని దెబ్బకొట్టాయి. క్రితం సెషన్‌లోనూ సూచీలు భారీ నష్టాలను చవిచూసిన విషయం విదితమే. రెండు రోజుల వరుస నష్టాలతో ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.10లక్షల కోట్లు ఆవిరయ్యాయి. అదానీ గ్రూప్ షేర్ల పతనం కూడా మార్కెట్లపై ప్రభావం చూపాయి. హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక నేపథ్యంలో అదానీ టోటల్ గ్యాస్ షేర్ 20శాతం వరకు క్షీణించింది. తర్వాత అదాని ఎంటర్‌ప్రైజెస్ 18శాతం, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 16శాతం వరకు నష్టపోయాయి. దీనికి బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు కూడా తోడయ్యాయి. చివరికి సెన్సెక్స్ 874.16 పాయింట్లు క్షీణించి 59,330.90 పాయింట్లు వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 287.60 పాయింట్లు నష్టపోయి 17,604.35 పాయింట్లు వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.49 వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు మాత్రమే లాభపడ్డాయి. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్‌బ్యాంకు, కోటక్‌మహీంద్రా బ్యాంకు, టెక్‌మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## విమాన ప్రయాణికులకు ఊరట..

**న్యూఢిల్లీ, జనవరి 27:** విమాన ప్రయాణికులకు తరచూ ఎదుర్కొనే సమస్య విమానాల రద్దు, టిక్కెట్ల రద్దు లాంటివి.అయితే ఇలాంటి వారి వీటి ప్రకారం బోర్డింగ్ తిరస్కరించబడినా లేక రద్దు, విమానాలు ఆలస్యం అయినప్పుడు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన నిబంధనలను సవరించబడ్డాయి. వీటి ప్రకారం ఇప్పుడు దేశీయ విమాన టిక్కెట్ల ధరలో గరిష్టంగా 75శాతం మొత్తాన్ని ప్రయాణికులకు రీయింబర్స్ చేయాలని విమానయాన సంస్థలను ఆదేశించింది. విదేశీ ప్రయాణాలు చేసేటపుడు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని డైరెక్టరేట్ వుడు ఇదే సమస్య ఎదురైతే డౌన్‌గ్రేడ్ చేయబడిన అంతర్జాతీయ ఫ్లైయర్‌లకోసం దూరాన్ని బట్టి రీయింబర్స్‌మెంట్ మొత్తం మారుతుందని డిజిసిఎ వెల్లడించింది. 1500 కిలోమీటర్లలోపు ప్రయాణించే విమానాలకు 30శాతం, 1500-3000 కి.మీ మధ్య ప్రయాణించే విమానానికి 50 శాతం, 3500 కి.మీ కంటే ఎక్కువ ప్రయాణించే విమానాల విషయంలో 75 శాతం తిరిగి చెల్లించబడుతుందని డిజిసిఎ




జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) తాజా మార్గదర్శకాలను అందుబాటులోకి తెచ్చింది. విమాన ప్రయాణీకుల కోసం డిజిసిఎ కొత్త నియమాలను తెస్తోంది. ప్రకటించింది. తాజాగా సవరించిన రూల్స్ ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి వస్తాయని తెలుస్తోంది. రిఫండ్ అమౌంట్ పన్నులతో సహా టిక్కెట్ ధర ఆధారంగా ఉంటుంది. ఇటీవల బెంగళూరు నుంచి 55 ఫస్ట్ విమానం బోర్డింగ్ కోసం వేచి ఉన్న 50 మంది ప్రయాణికులను విడిచి వెళ్లిపోయింది. ఇలాంటి సందర్భాలలో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతారు. అందుకే భారత పౌర విమానయాన రంగం సేవలమైన సేవలపై పరిశీలనలో ఉంది.

## ఆతిథ్య రంగానికి ఇన్‌ఫ్రా హోదా

**ముంబై, జనవరి 27:** ఆతిథ్య రంగం తమకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హోదా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దీనివల్ల ఆర్‌బిఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లెండింగ్ నిబంధనల కింద దీర్ఘకాలానికి నిధులను పొందే వెసులుబాటు లభిస్తుందని పేర్కొంది. పర్యాటకం, హాస్పిటాలిటీకి పరిశ్రమ హోదాను పలు రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించినప్పటికీ, కావాల్సిన ప్రోత్సాహకాలు, అధికారాలు ఈ రంగానికి రావడం లేదని ఫెడరేషన్ ఆఫ్ హోటల్‌అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌హెచ్‌ఆర్‌ఎఐ) ఆవేదన వ్యక్తంచేసింది. ఆర్‌బిఐ నిబంధనల కింద దీర్ఘకాలిక రుణాలు పొందేందుకు వీలవుతుందని ప్రభుత్వం ద్వారా కేంద్ర భారత ప్రభుత్వం ద్వారా మౌలిక రంగం హోదా కావాలని ఎఫ్‌హెచ్‌ఆర్‌ఎఐ సెక్రటరీ జనరల్ జైసన్ చాకో పేర్కొన్నారు. దీనివల్ల నాణ్యమైన వసతి సదుపాయాల సరఫరా పెరుగుతుందని, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల డిమాండ్‌ను పెంచుతుందని చాకో అభిప్రాయపడ్డారు. పర్యాటకాన్ని జాతీయ ఎజెండాగా మార్చేందుకు రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో ఆతిథ్యాన్ని చేర్చాలని పరిశ్రమ కోరింది. దేశంలో ఆతిథ్య పరిశ్రమ సమగ్రాభివృద్ధికి వీలుగా ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు అనుకూలంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మెరుగైన సమన్వయం అవసరమని అభిప్రాయపడింది. వచ్చే బడ్జెట్‌లో కనీస ప్రత్యామ్నాయ పన్ను విషయంలో 2023 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు వెసులుబాటు కల్పించాలని పశ్చిమ భారత హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రదీప్ షెట్టి డిమాండ్ చేశారు.



## భారీ ఎత్తున ఎగిసి 'పడిన' అదానీ

**ముంబై, జనవరి 27:** అమెరికా సంస్థ నివేదికతో గౌతమ్ అదానీ సంపద వేగంగా ఆవిరవుతోంది. గతంలో ప్రపంచ కుబేరుల్లో మూడోస్థానాన్ని అధిరోహించిన అదానీ తాజా పరిణామాలతో ఢమాలమని కింది స్థానానికి దిగజారారు. 2023 భారత పారిశ్రామికవేత్తలకు అస్సలు కలిసిరావడం లేదని చెప్పుకోవచ్చు. హిండెన్‌బర్గ్ రిపోర్టు ప్రభావం అదానీ సంపదపై భారీగా పడిందని చెప్పుకోవాలి. ఈ క్రమంలో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ కేవలం రెండు రోజుల్లో ఏకంగా రూ.2.37 లక్షల కోట్లు తగ్గింది. దీంతో ఆయన నికర విలువ డాలర్లలో 100.4 బిలియన్లకు చేరుకుంది. బిలియనీర్ బిజినెస్ మెన్ అదానీ సంపద తగ్గటంతో ఆయన ఫోర్బ్స్ రియల్ టైమ్ జాబితా ప్రకారం ఏడో స్థానానికి దిగజారారు. దీనికి ముందు ఐదవ స్థానంలో అమెరికా ఇన్వెస్టర్ వారెన్ బఫెట్, ఆరవ స్థానంలో బిల్ గేట్స్ ఉన్నారు. ఇక ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ 83.1 బిలియన్ డాలర్ల సంపదతో 11వ స్థానానికి పరిమితమయ్యారు. టాప్ బిలియనీర్ల జాబితాలో మార్పుల తర్వాత ఫ్రెంచ్ బిలియనీర్ బెర్నార్డ్ ఆర్నాల్ట్ 215 బిలియన్ డాలర్ల సంపదతో అగ్రస్థానంలో నిలిచారు. ఇక టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ ఈ జాబితాలో రెండో స్థానంలో నిలుస్తూ 170.1 బిలియన్ డాలర్ల సంపదను కలిగి ఉన్నారు. ఇక మూడోస్థానంలో అమెజాన్ సహవ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 122.4 బిలియన్ డాలర్ల




సంపదతో మూడో స్థానంలో నిలిచారు. రెండు రోజులు గడిచినప్పటికీ అదానీ షేర్ల విక్రయాలు వెల్లువ అసలు తగ్గలేదు. ఈ రోజు కూడా రెండకెట్లలో అదానీ స్టాక్స్ నష్టాన్ని నమోదు చేశాయి. గ్రూప్ కంపెనీలైన ఏసీసీ సిమెంట్స్,

## వాణిజ్యం

అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ పవర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ట్రాన్స్ మిషన్, అదానీ విల్మర్, అంబుజా సిమెంట్స్ కంపెనీల షేర్లు అత్యధికంగా 20 శాతం వరకు నష్టపోయాయి. కొన్ని కంపెనీలు సర్క్యూట్ బ్రేకర్లను తాకాయి. అదానీ కంపెనీలపై రీసెర్చ్ సంస్థ హిండెన్ బెర్గ్ ఇచ్చిన రిపోర్టును సెబీ స్టడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. రిపోర్టులో ఇచ్చిన వివరాలు అదానీ గ్రూప్ ఆఫ్ షోర్ ఫండ్స్ బదలాయింపు వ్యవహారాల దర్యాప్తులో వినియోగించుకోవచ్చని తెలుస్తోంది. ఇటీవల అదానీ గ్రూప్ చేస్తున్న డీల్స్ వ్యవహారాలను మార్కెట్ రెగ్యులేటర్ చాలా నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఎఫ్అండ్ఓలో రిటైలర్లకు నష్టాలే

**న్యూఢిల్లీ, జనవరి 27:** గత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ఇన్వెస్టర్లు చేపట్టిన ఈక్విటీ డెరివేటివ్ (ఎఫ్అండ్ఓ) లావాదేవీలలో 89శాతం మందికి నష్టాలే మిగిలినట్లు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి నివేదిక తాజాగా వెల్లడించింది. ప్రతీ 10 మంది రిటైల్ ఇన్వెస్టర్లలో 9మంది ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ లావాదేవీలలో నష్టపోయినట్లు పేర్కొంది. దీంతో అటు స్టాక్ ఎక్స్ఛేంజీలు, ఇటు బ్రోకర్లు అదనపు రిస్కులపై సమాచారాన్ని అందించేలా త్వరలో మార్గదర్శకాలు జారీచేయనున్నట్లు తెలియచేసింది. 2019-22 మధ్యకాలంలో టాప్-10 స్టాక్ బ్రోకర్ల వద్ద నమోదైన రిటైల్ ఇన్వెస్టర్ల గణాంకాలు ఎఫ్అండ్ఓ టర్నోవర్ ఆధారంగా అధ్యయనం చేపట్టింది. మొత్తం రిటైల్ క్లయింట్ల టర్నోవర్‌లో ఇది 67శాతం వాటా కాగా, 89 శాతం మందికి నష్టాలే మిగిలినట్లు వెల్లడించింది. అంటే ప్రతీ 10 మందిలో 9 మంది ఎఫ్అండ్ఓ లావాదేవీల ద్వారా సగటున రూ.1.1 లక్షలు నష్టపోయినట్లు తెలియచేసింది. 90శాతం యాక్టివ్ ట్రేడర్లను పరిగణిస్తే ఈ నష్టం రూ.1.25 లక్షలుగా నమోదైనట్లు వెల్లడించింది. వెరసి డెరివేటివ్ విభాగం లో 11శాతం మంది రిటైలర్లకు మాత్రమే లాభాలు ఆర్జించారు. సగటున రూ.1.5 లక్షల లాభం నమోదైంది.




## ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌దే మార్కెట్!

**న్యూఢిల్లీ, జనవరి 27:** గతేడాది దేశీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో అమ్మకాలు 9శాతం క్షీణించాయని పరిశోధనా సంస్థ కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ వెల్లడించింది. ముఖ్యంగా ప్రీమియం స్మార్ట్‌ఫోన్ విభాగం విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎంట్రీ-లెవెల్ విభాగంలో గిరాకీ దెబ్బతిన్నది. సగటు వినియోగదారుల ధర పెరుగుతుండటంతో పాటు ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల విభాగం రెండంకెల వాటాను కైవసం చేసుకోవడంతో 2022లో మొత్తం 15.2 కోట్ల యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయని నివేదిక తెలిపింది. 2020లో కరోనా మహమ్మారి కారణంగా ఈ ఏడాది క్షీణతను చూసిన స్మార్ట్‌ఫోన్ పరిశ్రమ గతేడాది రెండవసారి అమ్మకాలు పడిపోయాయి. ఇక గతేడాది మొత్తానికి 20శాతం వాటాతో షావోమీ 20శాతం వాటాతోమొదటిస్థానంలో ఉండగా, శాంసంగ్ 19 శాతంతో రెండోస్థానం, వివో 16శాతంతో మూడోస్థానంలో ఉన్నాయి.



అయితే అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో మాత్రం శాంసంగ్ 20శాతం వాటాతో అగ్రస్థానంలో నిలవగా, వివో 18శాతంతో రెండవ స్థానం, షావోమీ 18శాతం వాటాతో మూడో స్థానంలో ఉన్నాయి. అమ్మకాలు తగ్గినప్పటికీ, ప్రీమియం విభాగంలో ఆపిల్ సంస్థ 2021లో 4వ స్థానం నుంచి గతేడాది రెండోస్థానానికి చేరుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A, NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14